తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం




సంపుటి :02, సంచిక : 317 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, సోమవారం ఫిబ్రవరి 24, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur





# యాదగిరిగుట్టలో బంగారు గోపురం
# ఆవిష్కరించిన సీఎం రేవంత్

**యాదాద్రి,ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు):** యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నేడు 11.54కి మూలా నక్షత్రం, వృషభ లగ్నం, పుష్కర అంశంలో లక్ష్మీనరసింహ స్వామివారికి స్వర్ణ గోపురాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భక్తులకు అంకితం చేశారు ఆలయంలో నేటి నుంచి మహా కుంభాభిషేకం, మహా సంప్రోక్షణ కార్యక్రమాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా నిర్మించిన స్వర్ణ గోపురాన్ని రేవంత్ ప్రారంభించారు.ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం దంపతులు పంచకుండాత్మక మహా పూర్ణాహుతిలో పాల్గొన్నారు. అనంతరం వారు అంతరాలయం మాడ వీధుల్లోకి ప్రవేశించి ప్రత్యేక పూజలు వివరాలు 2లో

## 10 కోట్ల మంది రైతులకు నేడు పిఎం కిసాన్ నిధులు

- సుమారు రూ. 22 వేల కోట్లు

విడుదల చేయనున్న ప్రధాని




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు):**బీహార్‌లోని భాగల్పూర్‌లో పిఎం కిసాన్ పథకం కింద దేశవ్యాప్తంగా సుమారు పది కోట్ల మంది భూమి ఉన్న రైతులకు 19వ విడతగా రూ. 2000 వంతున సుమారు రూ. 22 వేల కోట్ల నిధులను ప్రధాని సోమవారం విడుదల చేయనున్నారు. 'ఈ నిధుల విడుదల పిఎం కిసాన్ పథకాన్ని ఆరు సంవత్సరాలుగా విజయవంతంగా అమలు చేస్తుండడానికి ప్రతీక అవుతుంది. దేశవ్యాప్తంగా రైతుల ఆర్థిక సంక్షేమాన్ని పటిష్ఠం చేస్తుంది' అని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తెలిపారు. 2019 ఫిబ్రవరిలో ప్రారంభించినప్పటి నుంచి 18 విడతలుగా దేశంలోని 11 కోట్ల మందికి పైగా భూమి ఉన్న రైతుల కుటుంబాలకు ఇంత వరకు రూ. 3.46 లక్షల కోట్లకు పైగా నిధులు పంపిణీ చేశారు. పిఎం కిసాన్ పథకం ప్రపంచంలోని అతిపెద్ద డిబిటి పథకాల్లో ఒకటి.



## ఎస్‌ఎల్‌బిసిలో కొనసాగుతున్న
## సహాయక చర్యలు

**నాగర్ కర్నూల్,ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు):**జాతీయ ప్రకృతి విపత్తుల నివారణ సంస్థ (ఎన్‌డిఆర్‌ఎఫ్) బృందాలతో సొరంగ మార్గంలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు చర్యలు కొనసాగుతున్నాయి. రెండు బృందాలతో రెస్క్యూ టీం సభ్యులు వివరాలు 2లో

## విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా
# జాబ్ క్యాలెండర్

- ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్‌లకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క భరోసా

**హైదరాబాద్,ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు):** రోజురోజుకు పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్‌కు అనుగుణంగా జాబ్ రిక్రూట్మెంట్ క్యాలెండర్‌ను అమలు చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క భరోసా ఇచ్చారు. ఆదివారం ప్రజా భవన్ లో తెలంగాణ ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్ నేతలు డిప్యూటీ సీఎం కలిసిన సందర్భంగా వారికి భరోసా ఇచ్చారు. రామగుండంలో 800 మెగావాట్ల నూతన విద్యుత్ కేంద్రాన్ని 100 శాతం జెన్‌కో ఆధ్వర్యంలో నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల డిప్యూటీ సీఎంకు అసిస్టెంట్



ఇంజనీర్లు కృతజ్ఞతలు తెలిపారు.జెన్‌కోలో అక్టోబర్ 2024 లో ఇచ్చిన ఎఇ నుంచి ఎడిఇ పదోన్నతులకు పోస్టింగ్ ఉత్తర్వులు ఇవ్వాలని, టీజీ ట్రాన్స్‌కో, డిస్కం కంపెనీల్లో నియామకాలు పదోన్నతుల అంశాలను వారు వివరాలు 2లో



## రాష్ట్రంలో కొత్త లిక్కర్ బ్రాండ్లకు
# గ్రీన్ సిగ్నల్

- మార్చి 15 వరకు దరఖాస్తుల స్వీకరణ
- విధివిధానాలు ప్రకటించిన టీజీబీసీఎల్

**హైదరాబాద్,ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు):** మద్యం బ్రాండ్ల కొత్త విధానానికి రాష్ట్ర ప్రభుత్వం వివరాలు 2లో

## త్వరలో బాధ్యతలు చేపట్టనున్న రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ, మీనాక్షి నటరాజన్

- ఇప్పటికే పార్టీ పరిస్థితిపై ఆరా..!
- కేడర్‌లో భరోసా నింపడానికి కసరత్తు
- మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా ఇన్‌చార్జీల
- పనితీరుపై సమాచారాన్ని సేకరించిన మీనాక్షి
- త్వరలోనే జిల్లాల వారీగా సమీక్షలు



**హైదరాబాద్,ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు):** రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ, మాజీ ఎంపి మీనాక్షి నటరాజన్ త్వరలో బాధ్యతలను చేపట్టనున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన పదిహేను నెలల్లోపే మూడో ఇన్‌చార్జీగా మీనాక్షి నటరాజన్ తన మార్క్‌ను చూపించబోతున్నారు. ఈ నేపథ్యంలోనే ఆమె ముందున్న వివరాలు 2లో

## భారత్ ఘన విజయం



దుబాయ్ వేదికగా జరిగిన దాయాదుల పోరులో టీమిండియా ఘన విజయం సాధించింది. చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఆదివారం జరిగిన హై వోల్టేజ్ మ్యాచ్‌లో ఆరు వికెట్ల తేడాతో పాకిస్తాన్‌ను చిత్తుగా ఓడించింది. 2017 నాటి ఫైనల్లో పాక్ చేతిలో ఎదురైన పరాభావానికి ప్రతీకారం తీర్చుకుంది. చాన్నాళ్ల తరావత కింగ్ కోహ్లీ సెంచరీతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. తన కెరీర్‌లో 51వ సెంచరీ సాధించాడు. కోహ్లీకి శ్రేయస్ అయ్యర్ (56), శుభ్‌మన్ గిల్ (46) సహకరించారు. కోహ్లీ, శ్రేయస్ పాక్ బౌలర్లకు ఎలాంటి అవకాశమూ ఇవ్వకుండా సమన్వయంతో ఆడారు. ముఖ్యంగా కోహ్లీ ట్రేడ్ మార్క్ షాట్లతో అలరించాడు. పాక్ ఫీల్డర్లు క్యాచ్ వదిలేయడం కూడా కోహ్లీకి కలిసి వచ్చింది. మరోవైపు శ్రేయస్ కూడా సాధికారికంగా ఆడాడు. అనవసర షాట్లు కొట్టకుండా సమయోచితంగా రాణించాడు. తాజా గెలుపుతో భారత్ సెమీస్ అవకాశాలు ఖరారయ్యాయి. వరుస ఓటములతో పాక్ నాకౌట్ ఆశలు గల్లంతయ్యాయి.

## భారత్‌లో 7 ప్రాజెక్టులకు
# యుఎస్ ఎయిడ్ నిధులు

- అవి 'వోటర్ల సంఖ్య పెంపుదల'తో సంబంధం లేనివి
- ఆర్థిక మంత్రిత్వశాఖ నివేదిక




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు):** భారతీయ ఎన్నికలపై ప్రభావంలో యుఎస్ ఎయిడ్ పాత్ర ఉందనే ఆరోపణలతో రాజకీయ వివాదం రేగుతున్న నేపథ్యంలో ఆ సంస్థ 202324లో 750 మిలియన్ డాలర్ల విలువ మేరకు ఏడు ప్రాజెక్టులకు నిధులు సమకూర్చిందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ తాజా వార్షిక నివేదిక వెల్లడించింది. 202324కు సంబంధించిన ఆర్థిక మంత్రిత్వశాఖ నివేదిక ప్రకారం, 'ప్రస్తుతం భారత ప్రభుత్వంతో భాగస్వామ్యంలో యుఎస్ ఎయిడ్ మొత్తం 750 మిలియన్ డాలర్ల బడ్జెట్‌తో ఏడు ప్రాజెక్టులను అమలు చేస్తోంది'. 202324 ఆర్థిక సంవత్సరం కోసం ఏడు ప్రాజెక్టుల కింద యుఎస్ అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ (యుఎస్ ఎయిడ్) మొత్తం రూ. 97 మిలియన్ డాలర్లు (దాదాపు రూ. 825 కోట్లు) మేరకు బాధ్యత తీసుకుందని ఆ నివేదిక తెలియజేసింది.ద్వైపాక్షిక ఆర్థిక సహాయ పథకాలకు సంబంధించిన నోడల్ విభాగమైన ఆర్థిక మంత్రిత్వశాఖలోని ఆర్థిక వ్యవహారాల విభాగం ఆ నివేదికలో 202324లో నిధులు సమకూర్చిన ప్రాజెక్టుల వివరాలు కూడా పంచుకున్నది. ఆ సంవత్సరం వోటర్ల సంఖ్య పెంపుదల కోసం ఏవిధమైన నిధులూ సమకూర్చలేదు. కానీ వ్యవసాయ, ఆహార భద్రత కార్యక్రమం, నీరు, పారిశుద్ధం, హైజీన్ (వాష్), పునర్వినియోగ ఇంధన శక్తి, విపత్తు నిర్వహణ, ఆరోగ్య రంగాలకు సంబంధించిన ప్రాజెక్టులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఎలాన్ మస్క్ సారథ్యంలోని డోజ్ (ప్రభుత్వ సామర్థ విభాగం) తాము 'వోటర్ల సంఖ్య' పెంపుదల కోసం భారత్‌కు 21 మిలియన్ డాలర్ల గ్రాంట్‌ను రద్దు చేశామని ప్రకటించిన తరువాత ఈ నెల ప్రథమార్ధంలో రాజకీయ వివాదం రేగింది.



## తెలంగాణ ఎండోమెంట్
## భూములు వేరే రాష్ట్రాల్లో...?

- 4 రాష్ట్రాల్లో సుమారుగా 6 వేల ఎకరాల భూములు
- దేవాదాయ శాఖ రికార్డుల్లో నమోదు
- త్వరలో ఆయా భూముల్లో సోలార్ ఫలకలు
- ఆలయాల భూముల రక్షణ కోసం దేవాదాయ శాఖ పకడ్బందీ చర్యలు
- భూములకు జియోట్యాగింగ్, టాస్క్‌ఫోర్స్ టీంల ఏర్పాటు

**హైదరాబాద్,ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు):** రాష్ట్రంలో ఆలయాల అభివృద్ధితో పాటు వాటి పరిధిలోని భూముల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపడుతోంది. ఆలయ భూముల పరిరక్షణకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తోంది. ఇందులో భాగంగా ఇప్పటికే ప్రొటెక్షన్ సెల్ ఏర్పాటు చేయడంతోపాటు జియోట్యా గింగ్ చేపడుతోంది. వివరాలు 2లో

## ఎస్ఎల్‌బిసిలో కొనసాగుతున్న సహాయక చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

11 కిలో మీటర్ల వరకు ట్రైన్ లో వెళ్లారు. అక్కడి నుంచి 14 కిలో మీటరు మైలు రాయి వరకు నడుచుకుంటూ వెళ్లారు. ఎక్కువగా బురద ఉండడంతో ముందుకు వెళ్లడానికి వీలు లేకుం డా ఉంది. టన్నెల్ బోరింగ్ మిషన్ లో ఇరువైపుల బురద ఉండ డంతో నీళ్లు తొడడం కష్టంగా ఉందన్నారు. ప్రమాదం జరిగిన ప్పుడు టన్నెల్ బోరింగ్ మిషన్ 80 మీటర్లు వెనకకు జరిగిందని అధికారులు వెల్లడించారు. నీటి, బురద తోడే వరకు చిక్కుకు న్నారని బయటకు తీసే పరిస్థితి లేదన్నారు. సహాయక చర్యలో 150 మంది రెస్క్యూ సిబ్బంది పాల్గొన్నారని అధికారులు వెల్లడించారు.

## విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా జాబ్ క్యాలెండర్

(మొదటి పేజీ తరువాయి)

డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకువచ్చారు. అసిస్టెంట్ ఇంజనీర్ల విజ్ఞప్తికి డిప్యూటీ సీఎం స్పందిస్తూ ఇటీవల ఇచ్చిన పదోన్నతుల గురించి త్వరలో ఉత్తర్వులు వచ్చేలా నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. విద్యుత్ ఉద్యోగులంతా తెలంగాణలో ప్రజలకు ఎటువంటి విద్యుత్ అంతరాయం కలగకుండా తీవ్రంగా శ్రమించాలని, విద్యుత్ సంస్థలో ఉద్యోగం సేవా భావనతో కూడినదని దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎలక్ట్రిసిటీ అసిస్టెంట్ ఇంజనీర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి బట్టు హరీష్, కార్యనిర్వాహక అధ్యక్షుడు షేక్ ఇమ్రాన్, ఏఈలు యాదగిరి, సమీర్, పిల్లి రాజు, అనిల్ రెడ్డి, నాగరాజు, అశోక్, మధు తదితరులు పాల్గొన్నారు.


## ఎనిమిది మంది ఐపీఎస్ అధికారుల బదిలీ !




**హైదరాబాద్,ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు):** తెలంగాణలో ఎనిమిది మంది ఐపీఎస్ అధికారులను బదిలీ అయ్యారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి.హైదరాబాద్ క్రైమ్స్ అదనపు కమిషనర్‌గా విశ్వప్రసాద్,హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్‌గా జోయల్ డేవిస్,సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్‌గా గజారావు భూపాల్,సీఐడీ ఎస్పీగా నవీన్ కుమార్,గవర్నర్ ఏడీసీగా శ్రీకాంత్,సీఐడీ ఏడీసీగా రామ్‌రెడ్డి, ఇంటలిజెన్స్ ఎస్పీగా శ్రీధర్,హైదరాబాద్ ఎస్పీ డీసీపీగా చైతన్య కుమార్ నియమితులయ్యారు.ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు విడుదల చేశారు.

## అతిశీ అరుదైన ఘనత.. తొలి మహిళగా కీలక పదవి

**న్యూఢిల్లీ:** ఢిల్లీ సార్వత్రిక ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీని చిత్తు చేసి భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. దాదాపు 26 ఏళ్ల తర్వాత దేశ రాజధానిలో కాషాయ పార్టీ విజయం సాధించగా.. రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేఖా గుప్తా ప్రమాణస్వీకారం చేశారు. కాగా, ఆమెను ధీటుగా ఎదురుకునేందుకు ప్రతిపక్ష నాయకురాలి బాధ్యతలను ఆమ్ ఆద్మీ పార్టీ మాజీ సిఎం అతిశీ సింగ్‌కు అప్పగించింది.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా తదితర సీనియర్ నేతలు అంతా ఓటమిపాలైనప్పటికీ.. అతిశీ మాత్రం కల్కాజీ నియోజకవర్గంలో విజయం సాధించారు. ఆదివారం జరిగిన పార్టీ శాసనపక్ష సమావేశంలో ఆప్ ఎమ్మెల్యేలు అతిశీని ప్రతిపక్ష నాయకురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా బాధ్యతలు చేపట్టిన తొలి మహిళగా అతిశీ నిలిచారు.ఈ సందర్భంగా అతిశీ మీడియాతో మాట్లాడతూ.. ప్రజలు తమకు ప్రతిపక్ష పాత్ర ఇచ్చారని.. ప్రజా తీర్పును గౌరవిస్తామని అన్నారు. ప్రతిపక్ష పార్టీగా అధికార బీజేపీ వైఫల్యాలను ఎండగడతామని ఆమె పేర్కొన్నారు. కాగా, సోమవారం నుంచి ఢిల్లీ అసెంబ్లీ తొలి సమావేశం జరుగనుంది. ఈ సమావేశంలో గెలిచిన ఎమ్మెల్యేలతో స్పీకర్ ప్రమాణ స్వీకారం చేయిస్తారు.



## యాదగిరిగుట్టలో బంగారు గోపురం ఆవిష్కరించిన సీఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు, వామనామలై పీఠాధిపతి సూచనల మేరకు సీఎం రేవంత్ రెడ్డి దంపతులు స్వర్ణమయ పంచతల విమాన గోపురం వద్ద ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు.**మామూలు గోపురం కాదు:** స్వర్ణ విమాన గోపురం ఎత్తు 50.5 అడుగులు. దీనికి పూర్తిగా బంగారంతో తాపడం చేశారు. ఇందుకు 68 కేజీల బంగారాన్ని వాడారు. ఇందుకు రూ.3.90 కోట్లు ఖర్చు అయ్యింది. అలాగే.. గోల్డ్ ప్లేట్ తయారీ, ఏర్పాటు కోసం మరో రూ.8 కోట్లు అయిపోయాయి. చెన్నైకి చెందిన మెసర్స్ స్మార్ట్ క్రియేషన్స్ కంపెనీ ఈ పని చేసింది.యాదగిరిగుట్ట ఆలయాన్ని నిర్మించింది గత బీఆర్ఎస్ ప్రభుత్వమే. కానీ.. బంగారు విమాన గోపురాన్ని అప్పటికి ఏర్పాటు చెయ్యలేదు. 2021 నాటికి గోపురానికి తాపడం చెయ్యడానికి 125 కేజీల బంగారం అవసరం అని అప్పటి ప్రభుత్వం అనుకుంది. కానీ ఈ అంచనాలు దాదాపు డబుల్ ఉన్నట్లైంది. ఇప్పుడు 68 కేజీలతోనే తాపడం పూర్తైంది. ఏది ఏమైనా ఈ బంగారు గోపురం అయ్యే వరకూ.. భక్తుల్లో కొంత అసంతృప్తి అలాగే ఉండిపోయింది. ఇప్పుడు స్వర్ణ గోపురం కారణంగా.. యాదగిరి గుట్టను చూస్తే.. తిరుమల శ్రీవారి ఆలయాన్ని చూసినట్లే ఉంది అంటున్నారు.గత ప్రభుత్వం మొదలుపెట్టిన పనులను చకచకా పూర్తి చెయ్యడంలో కాంగ్రెస్ ప్రభుత్వం జోరుగానే ఉంటోంది. మార్చి 1 నుంచి వార్షిక బ్రహ్మోత్సవాలు యాదగిరి గుట్టలో జరుగుతాయి. ఆలోపే ఈ స్వర్ణ గోపురం పనులు పూర్తవ్వడం మంచి పరిణామం. అందువల్ల ఇకపై ఈ ఆలయానికి వెళ్లేవారికి.. సరికొత్త ఆధ్యాత్మిక అనుభూతి కలగడం ఖాయం

## రాష్ట్రంలో కొత్త లిక్కర్ బ్రాండ్లకు గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (టీజీబీసీఎల్) కొత్త కంపెనీల నుంచి దరఖాస్తులు ఆహ్వానించింది. రాష్ట్రంలో రిజిస్టర్ కాని కొత్త సరఫరా దారుల నుంచి దరఖా స్తులను మార్చి 15 వరకు స్వీకరిస్తున్నట్టు వెల్లడించింది. ఇందుకు సంబంధించి విధివిధానాలను ప్రకటించింది. ఇప్పటి వరకు రాష్ట్రంలో లేని విదేశీ, దేశీయ లిక్కర్, బీర్ కంపెనీలకు అవకాశం ఇవ్వనున్నారు నాణ్యత, ప్రమాణాలపై సెల్ సర్టిఫికేషన్ సమర్పించాల్సి ఉంటుంది. ఇతర రాష్ట్రాల్లో ఎలాంటి ఆరోపణలు లేవని తెలుపుతూ దరఖాస్తుతో పాటు సేల్ సర్టిఫికేషన్ జతపరచాలని టీజీబీసీఎల్ తెలిపింది. కొత్త కంపెనీల నుంచి వచ్చిన దరఖాస్తులను పది రోజులపాటు ఆన్‌లైన్‌లో పెట్టనున్నారు. వాటిపై వచ్చిన అభ్యంతరాలపై విచారణ జరిపి అనుమతులపై నిర్ణయం తీసుకోనున్నారు. ఇప్పటికే రిజిస్టర్ కాబడి సరఫరా చేస్తున్న కంపెనీలు మాత్రం ప్రస్తుతం ఉన్న పద్ధతిలోనే కొత్త బ్రాండ్లకు దరఖాస్తు చేసుకోవచ్చు. తెలంగాణలో పలు కొత్త కంపెనీలు తమ ఉత్పత్తుల ను అమ్ముకోవడానికి గతంలోనే టీజీబీసీఎల్ కొందరికి అనుమతులు ఇవ్వడం జరిగింది. కానీ వాటిపై పలు ఆరోపణలు రావడంతో ప్రభుత్వం నుంచి అనుమతులు పొందిన కొత్త బ్రాండ్లను నిలిపివేసిన విషయం విధితమే.

## తెలంగాణ ఎండోమెంట్ భూములు వేరే రాష్ట్రాల్లో..?

(మొదటి పేజీ తరువాయి)

అయితే, భూములు తిరిగి స్వాధీనం చేసుకునే క్రమంలో క్షేత్రస్థాయిలో ఇబ్బందులు ఎదురవుతుండటంతో దేవాదాయ శాఖ టాస్క్‌ఫోర్స్ టీమ్‌లను ఏర్పాటుకు కసరత్తు చేస్తోంది. ఇప్పటికే దీనిపై ఆ శాఖ అధికారులు పలు దఫాలుగా చర్చలు జరిపారు.అందులో 25 వేల ఎకరాలు కబ్జాకు గురయ్యాయి. మరో 6 వేల ఎకరాలు ఇతర రాష్ట్రాల పరిధిలోఉన్నాయి. గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో భూములు యథేచ్ఛగా ఆక్రమణకు గురయ్యాయి. ఇందులో భాగంగానే భూములను జియో ట్యాగింగ్ చేస్తూనే మరోవైపు టాస్క్ ఫోర్స్ టీమ్‌లను ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలోనే ప్రతి జిల్లాకు టాస్క్ ఫోర్స్ టీమ్‌లను ఏర్పాటు చేస్తోంది. రాష్ట్రస్థాయిలో భూములపై అవగాహన ఉన్నవారితో టాస్క్‌ఫోర్స్ టీమ్‌లను ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం యోచిస్తోంది. రాష్ట్రంలో, జిల్లాలో రెండు వేర్వేరుగా ఈ టీమ్‌లను ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం.**ఎపి, మహారాష్ట్ర, కర్ణాటక, రాజస్థాన్ రాష్ట్రాల పరిధిలో తెలంగాణ ఎండోమెంట్ భూములు...** ఇప్పటికే మనరాష్ట్రంతో పాటు వేరే రాష్ట్రాల్లోనూ తెలంగాణ దేవాదాయ శాఖకు చెందిన భూములు భారీగా ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. అయితే రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఆలయాల పరిధిలో మొత్తం 91,827 ఎకరాల భూమి ఉండగా, అందులో 25 వేల ఎకరాల భూమి కబ్జాకు గురైనట్లు దేవాదాయ శాఖ గుర్తించింది. మరో 6 వేల ఎకరాలు ఇతర రాష్ట్రాల పరిధిలో ఉన్నట్లుగా ఆ శాఖ అధికారులు నివేదిక రూపొందించారు. ఎపి, మహారాష్ట్ర, కర్ణాటక, రాజస్థాన్ రాష్ట్రాల పరిధిలో తెలంగాణ దేవాదాయ శాఖకు సంబంధించిన 6 వేల ఎకరాల భూములు ఉన్నట్లు ఎండోమెంట్ రికార్డుల్లో నమోదయ్యింది. ఈ 6 వేల ఎకరాల్లోనూ 3 వేల ఎకరాలకు పైగా భూములు మఠాలకు సంబంధించినవని. భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయానికి 1,052.07 ఎకరాల భూమి ఉంది.ఈ భూములు ఎపిలోని గుంటూరు, ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, కృష్ణా, ప్రకాశం, కర్నూలు జిల్లాల్లో ఉన్నాయని దేవాదాయ శాఖ అధికారులు గుర్తించారు. జనగామ జిల్లా లింగాల ఘన్‌పూర్‌లోని రామచంద్రస్వామి ఆలయానికి 12.19 ఎకరాల భూమి ఉండగా అది ఎపిలోని గుంటూరు జిల్లా వట్టి చెరుకు మండలం కొర్నెపాడు గ్రామంలో ఉన్నట్లు ఎండోమెంట్ రికార్డుల్లో ఉంది. వరంగల్ పరిధిలోని రంగశాయిపేట సీతారామచంద్రస్వామి ఆలయానికి 8 ఎకరాల భూమి ఉండగా ఆ భూమి ఎపిలోని కృష్ణా జిల్లా పెనుగంచిప్రోలులో ఉన్నట్లు తేలింది. మహబూబ్ నగర్ జిల్లా అలంపూర్ బాల బ్రహ్మేశ్వరస్వామి అన్నదాన సత్రానికి 20.17 ఎకరాలు ఉండగా ఆ భూములు ఎపిలోని కర్నూల్ జిల్లా జి.సింగవరం పరిధి కల్లూరు గ్రామంలో ఉన్నట్లుగా దేవాదాయ శాఖ రికార్డుల్లో నమోదయ్యింది.**సీతారాంభాగ్ సీతారామచంద్రస్వామి భూములు మహారాష్ట్ర, రాజస్థాన్‌లలో..** నారాయణపేట జిల్లా నేరేడ్గం మండలం మగనూరులోని సిద్ధిలింగేశ్వరస్వామి ఆలయానికి 1,137 ఎకరాల దేవాదాయ భూమి ఉండగా ఆ భూమి కర్ణాటక రాష్ట్రంలో ఉంది. ఆదిలాబాద్ శ్రీరామచంద్ర గోపాల కృష్ణమఠానికి మొత్తం 1,280.38 ఎకరాల భూమి ఉండగా ఆ భూమి మహారాష్ట్రలోని యావత్మల్ జిల్లా ఖేలాపూర్ తాలుకా గోష్మి గ్రామంలో ఉన్నట్లు రికార్డుల్లో నమోదయ్యింది. హైదరాబాద్ ఆసిఫ్‌నగర్ మల్లేపల్లిలోని సీతారాంభాగ్ సీతారామచంద్రస్వామి ఆలయానికి 2,492.17 ఎకరాల దేవాదాయ భూమి ఉండగా అది కూడా మహారాష్ట్రలోని అమరావతి, రాజస్థాన్ రాష్ట్రం పుష్కర్లో ఉన్నట్టు రికార్డుల్లో గుర్తించారు. నాలుగు రాష్ట్రాల్లో తెలంగాణ ఎండోమెంట్‌కు 6,018 వేల ఎకరాల భూమి ఉండగా, ఒక్క మహారాష్ట్రలోనే 3,709.55 ఎకరాల భూమి ఉన్నట్లు గుర్తించారు. ఆ తర్వాత కర్ణాటకలో 1,137 ఎకరాలు, ఎపిలో 1,092.43 ఎకరాల భూమి ఉన్నట్లు తేలింది.**సరిహద్దులు, నక్షలు లేవు..** అయితే ఈ భూములకు సరైన సరిహద్దులు, నక్ష వంటివి లేవు. దీంతో చాలా వరకు అన్యాక్రాంతం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ భూములను ఎలా స్వాధీనం చేసుకోవాలన్న దానిపై ప్రభుత్వం సందిగ్ధంలో పడింది. ఆ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవటమా..? లేక అమ్మకానికి పెట్టి వచ్చిన ఆదాయంతో తెలంగాణలోని ఆలయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్న దానిపై చర్చలు జరగుతున్నాయి.ఒకవేళ అమ్మకానికి ఇబ్బందులు ఏర్పడితే వాటికి రక్షణ గోడలు ఏర్పాటు చేసి, ఫెన్సింగ్ వేయాలని దేవాదాయ శాఖ అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఆయా భూములకు సంబంధించి ప్రొటెక్షన్ సెల్ ఏర్పాటు చేయడంతో పాటు జియోట్యా గింగ్ చేయాలని దేవాదాయ శాఖ నిర్ణయించినట్టుగా సమాచారం. దీంతోపాటు ఆయా భూముల్లో సోలార్ ఫలకలను ఏర్పాటు చేసి వాటి ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను విక్రయించి వచ్చిన సొమ్ముతో ఆలయాలను అభివృద్ధి చేయాలని దేవాదాయ శాఖ భావిస్తున్నట్టుగా తెలిసింది.



## త్వరలో బాధ్యతలు చేపట్టనున్న రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్, మీనాక్షి నటరాజన్

(మొదటి పేజీ తరువాయి)

పలు సవాళ్లను ఎదుర్కొవడానికి వ్యూహాలను రూపొందిస్తున్న ట్టుగా తెలిసింది. అందులో భాగంగా రాష్ట్రంలోని కాంగ్రెస్‌లో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులపై ఆమె ఆరా తీసినట్టుగా తెలిసింది. ఎమ్మెల్యేలు, మంత్రులు, కేడర్‌ల మధ్య మనస్పర్ధల గురించి పలువురు సీనియర్‌లను ఆమె అడిగి తెలుసుకున్నట్టుగా సమాచారం. నియోజకవర్గాల వారీగా ఎలాంటి సమస్యలు ఉన్నాయి, రానున్న ఎన్నికల్లో గెలుపు కోసం చేపట్టాల్సిన వ్యూహాల గురించి ఆమె కసరత్తు చేస్తున్నట్టుగా తెలిసింది. ప్రస్తుతం ఆమె రాహుల్‌గాంధీ టీంలో ముఖ్యమైన నేతగా వ్యవహారిస్తున్నారు.ఇప్పటికే పలువురి పనితీరుపైఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో ప్రస్తుతం పలు నియోజకవర్గాల్లో నెలకొన్న విభేదాలను పరిష్కరించడంతో పాటు అందరినీ సమన్వయం చేసుకొని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను విజయతీరాలవైపు తీసుకెళ్లేలా చూడాలని రాహుల్‌గాంధీ ఆమెకు సూచించినట్టుగా తెలిసింది. ఏఐసిసి స్థాయిలో పనిచేసిన, రాహుల్ కోటరీలో కీలక వ్యక్తిగా పేరొందిన మీనాక్షి పార్టీ బలోపేతానికి ఎలాంటి చర్యలు చేపడుతారన్నది ఆసక్తిగా మారింది. కిందిస్థాయి కేడర్‌లో కార్యకర్తలకు భరోసా ఇవ్వడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటారన్న దానిపై కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశం అయ్యింది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో తెలంగాణ ఎలక్షన్ అబ్జర్వర్‌గా మీనాక్షి నటరాజన్ పనిచేశారు. ఆ సమయంలో పలువురి నేతలను ఆమె దగ్గరి నుంచి పరిశీలించారు. ప్రస్తుతం ఆమెకు రాష్ట్రంలోని పార్టీ కేడర్, సీనియర్ నాయకులు, మంత్రులు, ఎమ్మెల్యేల గురించి కొంతమేర సమాచారాన్ని ఇప్పటికే సేకరించడంతో పాటు వారి పనితీరును కూడా పరిశీలించారు. ఈ నేపథ్యంలోనే రానున్న రోజుల్లో ఎలాంటి నిర్ణయాలు ఆమె తీసుకుంటారన్న దానిపై కాంగ్రెస్ వర్గాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. పార్టీ కార్యక్రమాలను సమర్ధవంతంగా జనాల్లోకి పార్టీ, ప్రభుత్వం మధ్య సమన్వయంతో పాటు నామినేటెడ్ పదవుల భర్తీ, కేడర్‌కు భరోసానివ్వడం తదితర అంశాలపై ఆమె ఫోకస్ పెట్టినట్టుగా సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుకోవడం, రాష్ట్రంలో బిజెపి ఎంపిలు, బిజెపి కేడర్ ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టేలా ఆమె కేడర్‌ను సిద్ధం చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్టుగా సమాచారం. ప్రస్తుతం మంత్రులు, ఎమ్మెల్యేలు, క్షేత్రస్థాయి కేడర్ మధ్య కొన్ని చోట్ల సమన్వయం లేదని, కొందరు మంత్రులు, ఎమ్మెల్యేల మధ్య గ్యాప్ ఉందని మీనాక్షి నటరాజన్‌కు స్పష్టమైన సమాచారం ఉందని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. దాని ప్రభావం క్షేత్రస్థాయి కేడర్‌పై స్పష్టంగా కనిపిస్తుంది. ఈ నేపథ్యంలో పార్టీ కార్యక్రమాలను సమర్ధవంతంగా జనాల్లోకి తీసుకువెళ్లేందుకు కిందిస్థాయి నాయకులు ఆసక్తి చూపడం లేదు. దీంతో మీనాక్షి నటరాజన్ ముందుగా కిందిస్థాయి కేడర్‌పైనే దృష్టి సారించినట్టుగా తెలుస్తోంది. నామినేటెడ్, పార్టీ పదవులపై దృష్టి దీంతోపాటు నామినేటెడ్, పార్టీ పదవులు పంపకం పూర్తిస్థాయిలో జరగలేదు. దానిపై లీడర్లు, కేడర్‌లో ఒకింత అసంతృప్తి వ్యక్తమవుతుంది. గతంలో రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా పనిచేసిన దీపాదాస్ మున్షీ జిల్లాలో నెలకొన్న విభేదాల గురించి పట్టించుకోలేదని కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ప్రస్తుతం మీనాక్షి నటరాజన్ మాత్రం జిల్లాల కేడర్‌లో నెలకొన్న అసంతృప్తిని తగ్గించేలా వారితో మాట్లాడడం, ఆయా జిల్లాల ఇన్‌చార్జ్ మంత్రులు, జిల్లా సీనియర్ నాయకులతో సమావేశమై వారిని సమన్వయ పరిచేలా చర్యలు చేపట్టాలని ఏఐసిసి ఇప్పటికే మీనాక్షి నటరాజన్ దిశానిర్ధేశం చేసినట్టుగా తెలిసింది.అధికారంలోకి వచ్చిన తరువాత మూడో ఇన్‌చార్జ్‌గా13 సెప్టెంబర్ 2020 నుంచి జనవరి 2023 వరకు మాణిక్యం ఠాగూర్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్‌గా పనిచేశారు. ఆ తర్వాత 4 జనవరి 2023 నుంచి 24 డిసెంబర్ 2023 వరకు మాణిక్ రావు ఠాక్రే ఇన్ చార్జ్‌గా పనిచేశారు. ఈ సమయంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఇక డిసెంబర్ 2024 నుంచి 14 ఫిబ్రవరి 2025 వరకు దీపాదాస్ మున్షీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా పనిచేశారు. ప్రస్తుతం మీనాక్షి నటరాజన్‌ను ఇన్‌చార్జ్‌గా ఏఐసిసి నియమించింది.

## మూడు రోజులపాటు మద్యం దుకాణాలు బంద్



**హైదరాబాద్,ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు):**తెలంగాణ రాష్ట్రంలో మూడు రోజులపాటు మద్యం దుకాణాలు బంద్ కానున్నాయి. ఈనెల 25వ తేదీ నుంచి 27వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మద్యం దుకాణాలు మూతపడబోతున్నాయి.ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది ఎన్నికల సంఘం. ఇక ఎన్నికల సంఘం నిర్ణయం మేరకు తెలంగాణ ప్రభుత్వం ఈ ఆదేశాలను జారీ చేసింది. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ నాలుగు జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న సంగతి తెలిసిందే. ఎన్నికల పోలింగ్ ఈనెల 27వ తేదీన జరగనుంది. అందుకే వైన్స్ మూసివేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి.

## ఆ ఘటనపై సిఎం రేవంత్‌కు ఫోన్ చేసిన రాహుల్‌గాంధీ



**హైదరాబాద్, ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు):**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేశారు. నాగర్ కర్నూలు జిల్లా దోమలపెంటలోని ఎస్ఎల్‌బిసి టన్నెల్ వద్ద జరిగిన ప్రమాద ఘటనపై రాహుల్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యలపై ఆరా తీశారు. కార్మికులు సురక్షితంగా బయటకు వచ్చే వరకు ప్రయత్నం చేయాలని ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డికి రాహుల్ సూచించారు.ఘటన జరిగిన వెంటనే మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావులు ఘటనాస్థలికి వెళ్లారని రాహుల్‌గాంధీతో రేవంత్ తెలిపారు. ఎన్‌డిఆర్ఎఫ్ ఎన్‌డిఆర్ఎఫ్ బృందాల ఆధ్వర్యంలో సహాయక చర్యలు కొన సాగుతున్నాయని సిఎం రేవంత్ వివరించారు. మరోవైపు ఎస్ఎల్‌బిసి టన్నెల్లో సహాయ చర్యలు ముమ్మరంగా సాగుతు న్నాయని సిఎం పేర్కొన్నారు. ఇందులో 24 మందితో కూడిన ఆర్మీ బృందం పాల్గొందని రాహుల్‌తో సిఎం రేవంత్ తెలిపారు. సంఘటనా స్థలం లో కూలిన మట్టి, నీటితో సహాయ చర్యలకు ఆటంకం కలుగుతోందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

సోమవారం,
24 ఫిబ్రవరి 2025



## సత్తెమ్మ తల్లిని దర్శించిన మాజీ ఎమ్మెల్యే సత్తి



**తెలుగు - వెలుగు,తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి మండలం మహేంద్రవాడ రజకులపేటలోని సత్తెమ్మ తల్లిని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి దర్శించుకున్నారు. ఆదివారం సత్తెమ్మ తల్లి సంబర మహోత్సవం సందర్భంగా దర్శించుకుని మాజీ ఎమ్మెల్యే సత్తి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయన వెంట మల్లిడి సత్యనారాయణ రెడ్డి,సత్తి రెడ్డి, సత్యనారాయణ రెడ్డి,గుండిపల్లి ఆదినారాయణ,దుర్గ, మల్లేశ్వరపు సూరిబాబు, మల్లేశ్వరపు శివశంకర్,గోపాల రజక సంఘం నాయకులు ఉన్నారు.

## సి ఆర్ సి ప్రధాన కార్యదర్శిగా వీర్రాఘవ రెడ్డి



**తెలుగు - వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి):** కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ నల్లమిల్లి వీర్రాఘవ రెడ్డి కాస్మో పాలిటిన్ రిక్రియేషన్ క్లబ్ (సి ఆర్ సి) రావులపాలెం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కర్రి త్రినాధ రెడ్డి, యువజన సంఘం అధ్యక్షులు తాడి చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్తి వీర్రెడ్డిశుభాకాంక్షలు తెలిపారు.వీర్రాఘవరెడ్డి కి కోస్తాంధ్ర రెడ్డి సంక్షేమం సంఘం తూర్పుగోదావరి జిల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్, తెలుగు- వెలుగు జిల్లా బ్యూరో సత్తి వెంకటరెడ్డి, ఇంకా రెడ్డి సంఘాల అధ్యక్షులు, సభ్యులు పలువురు రెడ్డి ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

## మానవత్వం చాటుకున్న చిట్యాల పోలీస్

**చిట్యాల:** టీజీ సెట్ ఎగ్జామ్ కొరకు వచ్చి చిట్యాల మోడల్ స్కూల్ కి బదులు వెలుగు స్కూల్ కి వచ్చి తిరిగి మోడల్ స్కూల్ కి వెళ్ళడానికి లేని సమయం అయోమయం లో ఉన్న విద్యార్థులని చూసి అక్కడే ద్యూటీ చేస్తు న్న ఏఎస్ఐ సమ్మిరెడ్డి కానిస్టేబుల్ నాగ రాజు, రామన తమ వాహనంపై అట్టి విద్యార్థులని సకలంలో మోడల్ స్కూల్ ఎగ్జామ్‌సెంటర్‌కిదింపి,విద్యార్థులతల్లితండ్రుల మన్నలను పొందినారు

## పెళ్లి ఒక వైపు... ఇండియా - పాకిస్థాన్ మ్యాచ్ మరో వైపు

### - పెళ్లి వేడుకల్లో క్రికెట్ మ్యాచ్

**కరీంనగర్,** మామూలుగా ఇండియా - పాకిస్తాన్ మధ్య వన్డే మ్యాచ్ అంటేనే చాలా మంది ఆసక్తిగా చూస్తుంటారు. అలాంటి ది ఛాంపియన్ ట్రోఫీలో ఈ రెండు జట్లు తలపడుతున్నాయంటే, జనాలు తమకు ఎంత పని ఉన్నా పక్కన పెట్టి మరి ఈ మ్యాచ్ ను వీక్షిస్తారు. తాజాగా ఈ ఇండియా - పాకిస్తాన్ మ్యాచ్ ఫీవర్ ఓ పెళ్లి వేడుకల్లో కనిపించింది. వివరాల్లోకి వెళ్ళితే.కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం వేగురుపల్లి గ్రామంలో జీవన - వెంకట సాయి వివాహ వేడుకలు జరుగింది. మధ్యాహ్నం ఇండియా - పాకిస్తాన్ మ్యాచ్ ప్రారంభమైంది. స్క్రీన్ పై పెళ్లి లైవ్ కవరేజ్ తో పాటు ఇండియా - పాకిస్తాన్ మ్యాచ్ కూడా ప్లే చేశారు. ఈ పెళ్ళి వేడుకళకు హాజరైన వారు పెళ్లితో పాటు మ్యాచ్ ను కూడా చాలా ఆసక్తికరంగా వీక్షించారు. దీంతో ఈ రెండు జట్ల మధ్య మ్యాచ్ అంటే ప్రజలు ఎంత ఇష్టపడతారో మరోసారి గ్రామాలల్లో రుజువైంది.

## పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్,** పోస్టల్ బ్యాలెట్ ఓటుహక్కును ఉద్యోగులు సద్విని యోగం చేసుకోవాలని రిటర్నింగ్ ఆఫీసర్, కలెక్టర్ పమేలా సత్పతి కోరారు. ఆదివారం కరీంనగర్ కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఫెసిలిటీ కేంద్రంలో పలువురు ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సెంటర్ ను కలెక్టర్ పరిశీలించి మాట్లాడారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. కలెక్టరేట్ ఆవరణలో ఓటర్ ఫెసలిటేషన్ సెంటర్ ఈనెల 24 వరకు ఓటు వేయాలని సూచించారు. వోటింగ్ పూర్తి ఐయ్యేంత వరకు సిబ్బంది అప్రమత్తం గా ఉండాలి అని తెలిపారు. ఈ సందర్భంగా ఓటింగ్ వివరాలను డీఆర్డీఓ, నోడల్ ఆఫీసర్ శ్రీధర్ ను అడిగి తెలుసుకున్నారు. హార్టికల్చర్ డీడీ శ్రీనివాసరావు, యాదగిరి, ఇతర అధికారులు ఉన్నారు.ఫెసిలిటేషన్ కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పరిశీలించారు. అధికారులను అడిగి పలు వివరాలు తెలుసుకున్నారు.

## కాంగ్రెస్ పార్టీ పతాక ఆవిష్కరణ



**కూకట్పల్లి:** కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, శ్రీ బండి రమేష్ గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పతాక ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. అఖిలభారత కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు లాల్జీ దేశాయ్, రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ప్రతినెల చివరి ఆదివారం రోజు జాతీయ జెండా ఆవిష్కరణకు పిలుపునిచ్చారు .ఈ మేరకు బాలానగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సందోహం మధ్య బండి రమేష్ గారు కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రమేష్ గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జెండా ఎల్లప్పుడూ పేద ప్రజలకు అండదండగా ఉంటుందన్నారు. దేశ తొలి ప్రధాని నెహ్రూ సాగునీటి ప్రాజెక్టులు కట్టి వ్యవసాయాన్ని సస్యశ్యామలం చేయగా రాజీవ్ గాంధీ ఐటీ రంగాన్ని పీవీ నరసింహారావు సంస్కరణలు ప్రవేశపెట్టి దేశాన్ని శరవేగంగా అభివృద్ధి చేశారని పేర్కొన్నారు.అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఏ బ్లాక్ అధ్యక్షులు డాక్టర్ పి.నాగిరెడ్డి,గారు మాట్లాడుతూ ఈ దేశంలో అభివృద్ధి బీజాలు నాటింది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు,, కాంగ్రెస్ పార్టీ ఎంతో మంది గొప్ప గొప్ప నాయకులకి ఉన్నతమైన పదవి అవకాశాలు కల్పించి దేశంలో అనేక గొప్ప సంస్కరణలు తీసుకోవచ్చింది అని అన్నారు,, అలాగే కాంగ్రెస్ పార్టీలో సేవాదళ్ అనేది కూడా ఒక బలమైన విభాగము అని గతంలో సేవాదళ్ నుంచి కూడా హైదరాబాద్ నగరంలో ఒకరు ఎమ్మెల్సీగా గెలుపొందినట్లు తెలియజేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్ప రెడ్డి, ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, డిస్టిక్ ఇంచార్జ్ సేవాదళ్ పార్టీ వాజిద్ పాషా, అంజాద్,టెంపుల్ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, nsui నాయకులు, మైనారిటీ నాయకులు, SC సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున, పాల్గొన్నారు.

## మనోజ్ రెడ్డి సుమేఘరెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రులు, ఎమ్మెల్యేలు









**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతుల కుమారుడు మనోజ్ రెడ్డి సుమేఘరెడ్డి దంపతుల వెడ్డింగ్ రిసెప్షన్ సందర్భంగా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, ప్రజా ప్రతినిధులు నూతన జంటకు శుభాకాంక్షలు తెలిపి ఆశీస్సులు అందించారు.ఆదివారం రామవరం ఎమ్మెల్యే నల్లమిల్లి స్వగృహంలో మంత్రులు కందుల దుర్గేష్, వాసంశెట్టి సుభాష్, మాజీ మంత్రి, జిల్లా టిడిపి అధ్యక్షులు కె ఎస్ జవహర్,ఎమ్మెల్యేలు బత్తుల బలరామకృష్ణ(రాజానగరం),పంతం నానాజీ(కాకినాడ రూరల్), అతిధి విజయలక్ష్మి గజపతిరాజు (విజయనగరం), ఆదిరెడ్డి శ్రీనివాస్ (రాజమహేంద్రవరం సిటీ), మండపేట నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ వేగుళ్ళ లీలా కృష్ణ నియోజవర్గ టిడిపి ఇన్చార్జ్, యువనేత నల్లమిల్లి మనోజ్ రెడ్డి సుమేఘరెడ్డి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.మనోజ్ సుమేఘన వివాహం ఈనెల 8న హైదరాబాదులో అంగరంగ వైభవంగా జరిగింది. అతిథులు,ముఖ్య అతిథులు,నియోజకవర్గ నేతలు, కార్యకర్తలు అభిమానులు, బంధు,మిత్రుల కోసం స్థానిక ఆర్ ఎం జి రాయల్ సిటీ లేఅవుట్ లో ప్రత్యేకంగా వివాహ విందు ఏర్పాటు చేసారు.ఏ రోడ్ చూసిన విందుకు హాజరైన జనాలతో కిక్కిరిసిపోయాయి.

## జ్ఞానులు, ధ్యానులు పట్టబద్రుల ఆశీర్వాదంతో ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి గెలుపు: న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** అదిలాబాద్ జిల్లాలో జ్ఞానులు, ధ్యానులు, పట్టభద్రులు, సమక్షంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పట్టభద్రుల యొక్క భద్రత కోసం అభివృద్ధి కోసం సంక్షేమం కోసం భావితరాల భవిష్యత్తు కోసం ప్రసంగించిన న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ తదన అనంతరం ప్రచారంలో భాగంగా అదిలాబాద్ కళాశాల ప్రాంగణంలో పట్టభద్రుల సమక్షంలో ఉమ్మడి మెదక్, నిజాంబాద్, అదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి గారిని అదిలాబాద్ జిల్లాలో ఉన్న పట్టబద్రులందరూ అదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ కంది శ్రీనివాస్ రెడ్డి గారి సూచనల మేరకు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు అత్యధిక మెజారిటీతో ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి గారి గెలుపు కోసం క్రమ సంఖ్య రెండు పై ప్రథమ ప్రాధాన్యత ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా తెలంగాణ కార్పొరేషన్ ఇండస్ట్రియల్ చైర్మన్ శ్రీ తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి గారు పట్టభద్రుల యొక్క సంక్షేమం కోసం, ఉపాధి కల్పన కోసం పనిచేసే విధానాన్ని దృష్టిలో ఉంచుకొని పట్టభద్రులందరూ ప్రత్యేక చొరవ తీసుకొని కాంగ్రెస్ పార్టీని బలపరిచి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలియజేశారు. ఈ యొక్క ప్రచారంలో పాల్గొన్న పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా మెదక్ పార్లమెంట్ కాంటెస్ట్ ఎంపీ సాయ గౌడ్, మెదక్ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొలుపుల రత్నయ్య, యువ నాయకులు జయరాజ్, అదిలాబాద్ పట్ట బదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వైభవంగా మాణిక్యంబ సమేత భీమేశ్వర స్వామి దివ్య కళ్యాణం



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో(అనపర్తి):** పెదపూడి మండలం గొల్లల మామిడాడ మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారి దివ్య కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఆలయ వంశపారంపర్య ధర్మకర్త ద్వారంపూడి వీర రాఘవలు (పాపిరెడ్డి) సత్యవతి దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. దివ్య కళ్యాణ మహోత్సవం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలంకరణతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా జిబిఆర్ విద్యా సంస్థల డైరెక్టర్, ఆలయ చైర్మన్ డివిఆర్ఏ పాపిరెడ్డి మాట్లాడుతూ ఇటీవల రూ.15 లక్షల వ్యయంతో పునర్నిర్మించినట్టు చెప్పారు. ఈనెల 26 శివరాత్రి సందర్భంగా అత్యంత వైభవంగా ఉత్సవాలలో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## పట్టభద్రుల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేట పట్టణంలో ఆదివారం జరిగిన వివాహ వేడుకకు మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పట్టభద్రుల టీచర్ల ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి అంజి రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. పట్టభద్రులు విలువైన ఓటును వృధా చేయకుండా అభివృద్ధినీ సాధించే వారికి ఓటు వేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మురళి యాదవ్ నర్సాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గుత్తి శ్రీనివాస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, కొవ్వూరు సంగమేశ్వర్ మెదక్ పార్లమెంట్ కన్వీనర్, ఓదెల మాణిక్ రావు జిల్లా జనరల్ సెక్రెటరీ, శ్రీశైలం యాదవ్ ఓబీసీ మోర్చా జిల్లా జనరల్ సెక్రెటరీ, పోల వెంకటేశం జిల్లా కార్యవర్గ సభ్యులు, శ్రీకాంత్ రాజ్ బిజెపి జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మరక్షణకు కరాటే అవసరమన్న పులిమామిడి రాజు

- ఇంటర్నేషనల్ కరాటే పోటీ కార్యకమానికి

### ముఖ్య అతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సంగారెడ్డి పట్టణంలోని బాదర్ గార్డెన్స్ లో ఎస్ బి. ఆర్. కప్ 2%అం% ఓపెన్ నేషనల్ కుంగ్ ఫు %డ% కరాటే ఛాంపియన్ షిప్ 2025 పోటీలను ఆదివారం రోజు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు ముఖ్య అతిథిగా హాజరై కరాటే లో ప్రతిభ కనబర్చిన విద్యార్థిని విద్యార్థులకు గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ ను అందజేశారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ %వాదీ= జఖూ 2అం% ఛాంపియన్ షిప్ కార్యక్రమాన్ని సంగారెడ్డి పట్టణంలో నిర్వహించినదులకు గాను నాకు చాలా సంతోషంగా ఉందని వారు అన్నారు. వివిధ మారుమూల గ్రామాల నుండి మరియు పట్టణాల నుండి, ఇతర రాష్టాల నుండి విచ్చేసిన విద్యార్థిని, విద్యార్థులు కనబర్చిన ప్రతిభను చూసి వారిని అభినందించారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ నేటి కాలంలో పురుషులతో సమానంగా మహిళలలు కూడా వారి ఆత్మరక్షణ కొరకు కరాటే నేర్చుకోవాలని, వారికి ఈ శిక్షణ ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. ఇంత చక్కటి విద్యను అందిస్తున్నటువంటి మాస్టర్ల%శీ%దరిని సభాముఖంగా అభినందించారు. ఈ కార్యక్రమం అలిమాస్టర్, శంకర్ మాస్టర్, ఎన్. పోచయ్య మాస్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పోచయ్య మాస్టర్ మాట్లాడుతూ మేము కరాటే టోర్నమెంట్లు నిర్వహించినప్పుడల్లా పులిమామిడి రాజు సహాయ సహకారాలు మాకు అందుతున్నాయని, రాజు అనే పేరుకు రారాజుగా వారి సేవలను మాకే కాకుండా నియోజకవర్గ ప్రజలకు అందిస్తున్నారని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. తదుపరి ఇంటర్ నేషనల్ కరాటే కార్యక్రమానికి తన వంతు సహాయాన్ని అందించినటువంటి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులి మామిడి రాజును శాలువాతో ఘనంగా సన్మానించి, చిరు జ్ఞాపికను అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో మాస్టర్లు సాజీద్, చందర్, కన్నా గౌడ్, మల్లేష్, సాయి కన్నన్, అశోక్, మల్లేష్ ముదిరాజ్, పిట్టల రమేష్, బగిలి విష్ణు, తాలెల్మ రాము, సోమ శంకర్ మరియు పి. ఎం. ఆర్. యువసేన నాయకులు పాల్గొన్నారు



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక తెలుగు-వెలుగు ప్రతిక్షణం ప్రజల పక్షం

# బీసీలంతా ఏకమై ఎమ్మెల్సీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి

- ఎమ్మెల్సీ ఎన్నికల్లో అగ్రకులాల నోట్లను తిరస్కరించి..ఓట్లను బీసీలకు వేయండి!
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి సుందర్ రాజ్ యాదవ్ గెలుపు..రాష్ట్ర రాజకీయాలకు మలుపు
- 5% ఉన్న రెడ్లు..ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎలా గెలుస్తారు!
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలు గెలిస్తే 2028లో..బీసీ సీఎం ఖాయం
- బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వద్దకొండ వేణుగోపాల్ గౌడ్





**హనుమకొండ, ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు):** ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో బీసీ అభ్యర్థి సంఘం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ ను బీసీలంతా ఏకమై భారీ మెజార్టీతో గెలిపించాలని, బీసీలను గెలిపించడం ద్వారా రాష్ట్రంలో బీసీల రాజకీయ శకం ప్రారంభమవుతుందని, రాష్ట్ర రాజకీయాలను రేపటి భవిష్యత్ లో బీసీలే శాసించనున్నారని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వండకొండ వేణుగోపాల్ గౌడ్ అన్నారు. ఆదివారం హన్మకొండ బాల సముద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికల్లో పార్టీలకతీతంగా బీసీ అభ్యర్థి సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్ ను బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ లంతా సంఘటితమై గెలిపిస్తే రాష్ట్ర రాజకీయాలలో రెడ్ల రాజకీయాలకు అడ్డుకట్ట వేసి, రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికి బీసీ సీఎం కావడం ఖాయమన్నారు. నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం 26 వేల ఓట్లు ఉంటే కేవలం 2000 ఓట్లు మాత్రమే రెడ్డి సామాజిక వర్గానికి ఉన్నాయని, మిగతా 24 వేల ఓట్లు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఓట్లే ఉన్నాయని, ఎన్నికలు ఐదు శాతం కూడా లేని రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారు నలుగురు అభ్యర్థులు నిలబడితే 90 శాతం బహుజనులలో బీసీలు ఇద్దరే పోటీలో ఉన్నారని, దీంతో బీసీల ఓటు బీసీలు వేసుకున్న 100 శాతం విజయం సాధించుతారని ఆయన ఆశాభవం వ్యక్తం చేశారు. అల్ ఇండియా బీసీ జేఏసీ చైర్మన్ సాయిని నరేందర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో 5 శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి అన్ని ఉపాధ్యాయ సంఘాలు గెలుపు గుర్రాల పేరుతో రెడ్లకు బి పామ్ లు ఇచ్చాయని, బీసీలకు మాత్రం టికెట్లు నిరాకరించి బహుజనులను అవమానించారని, అందుకే ఈ ఎన్నికలలో నల్గొండ, వరంగల్, ఖమ్మం నియోజక వర్గంలో ఓటును ఆయుధంగా చేసుకుని రెడ్ల పాలనకు బహుజనులంతా ఏకమై వారికి చరమగీతం పాడాలంటే ప్రస్తుతం జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీల ఓటు బీసీలకే వేయాలని ఆయన పిలుపునిచ్చారు. గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్ మాట్లాడుతూ.. అగ్రకుల అభ్యర్థుల నోట్లను ఉపాధ్యాయ సమాజం తిరస్కరించి బీసీ అభ్యర్థులకు ఓట్లు వేయాలని, తద్వారా బీసీల రాజకీయ అధికారానికి పునాదులు పడి 2028లో తెలంగాణ రాష్ట్రంలో బీసీ రాజ్యం సిద్ధిస్తుందన్నారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ.. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర చట్ట సభలలో 5 శాతం ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి 43 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని, 17 మంది పార్లమెంట్ సభ్యులలో 10 ఎంపీలు ఉన్నారని, మళ్లీ తెలంగాణలో రెడ్డి సామాజిక వర్గానికి సంబంధించిన అభ్యర్థులను గెలిపించడం ద్వారా బీసీలు తమకు తామే రాజకీయ సమాధి చేసుకుంటారనే విషయాన్ని బీసీలు గ్రహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గం నుండి ఉపాధ్యాయ అభ్యర్థిగా బరిలో ఉన్న సుందర్ రాజ్ యాదవ్ గెలుపు ఇప్పటికే ఖాయమైందని, ఇక మెజార్టీనే మిగిలి ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలలో బీసీల రాజకీయ చైతన్యాన్ని, ఐక్యతను చూపెట్టి బీసీల తడాఖాను రుచి చూపించాలని ఆయన పిలుపునిచ్చారు. బిసిల గెలుపుతో రాష్ట్ర రాజకీయాల చిత్రపటమే మారిపోనుందని, బీసీల గెలుపు రాజకీయాలకు మలుపు అన్నారు. బీసీలు గెలువడం ద్వారా బీసీల ఆత్మగౌరవం పెరుగుతుందన్నారు. బీసీలలోని ప్రతి ఒక్క వ్యక్తి తాము గెలిచినట్లుగా భావించి అఖండ మెజార్టీతో బీసీ అభ్యర్థులను గెలిపించి ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీల వాదాన్ని నిలబెట్టాలని ఆయన బీసీలకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో రెడ్ల పాలనకు చరమగీతం పాడాలంటే ఈ ఎమ్మెల్సీ ఎన్నికలే బీసీలు వేదికగా చేసుకోవాలని, ఈ ఎన్నికలలో అగ్రకులాలకు బీసీలు తమ ఓట్లు నిరాకరించడం ద్వారా వారిని ఓడించి, బీసీలను గెలుపించి బీసీలు రాజకీయ అధికారం కైవసం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి..,మేర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తాళ్ల సంపత్ కుమార్, బీసీ సంరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎదునూరి రాజమౌళి, ముదురాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ చందా మల్లయ్య, కుమ్మరి సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులు కందికొండ వేణుగోపాల్, గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జనగాని శ్రీనివాస్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వేముల మహేందర్ గౌడ్, బీసీ విద్యార్థి సంఘం కేయూ ఇంచార్జి అరేగంటి నాగరాజు, బీసీ యువజన సంఘం హన్మకొండ జిల్లా అధ్యక్షులు ఏరుకొండ పవన్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకులు డాక్టర్ ఓడితల రాము, పంజాల మధు, పులి మోహన్, భీమన్న, గణేష్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# అసలు ఎవరు ఈ ప్రసన్న హరికృష్ణ.?

- ఎందుకింత చర్చ. వార్తాల్లో వ్యక్తి ఎందుకవుతున్నారు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు)** :ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్,మెదక్ పట్టభద్రులు ఎంఎల్సీ ఎన్నికల్లో ప్రధానంగా వినిపిస్తున్న పేరు. ఈ ప్రసన్న హరికృష్ణ.ఈ పట్టబద్రుల ఎంఎల్సీ ఎన్నికల్లో అతిరథ మహారథులు, కోటేశ్వరులకే ప్రధాన పార్టీలు టికెట్లు కేటాయించాయి.బీఆర్ఎస్? పార్టీ ఈ ఎన్నికకు దూరం ఉంది.ఒక సాధారణ వ్యక్తి ఎంఎల్సీ అభ్యర్థి ఐన ప్రసన్న హరికృష్ణ గురించి ఇంత చర్చ జరగడం ఇదే ప్రథమం అనుకుంట.మొదట కొందరు ఈ ప్రసన్న హరికృష్ణ గురించి పెద్దగా పట్టించుకోలేదు. కానీ ఎంఎల్సీ ఎన్నిక దగ్గర పడేకొద్ది కాంగ్రెస్? పార్టీ ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి టికెట్? కేటాయించాక ఆయన మీద ఉన్న వ్యతిరేకత బయటపడటంతో బీజేపి ఎంఎల్?సీ అభ్యర్థి అంజిరెడ్డితో పాటు బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ గారి మీద తీవ్ర చర్చ కొనసాగుతుంది. బీజేపికి, ప్రసన్న హరికృష్ణకు పోటీ అని కొందరు, లేదు కాంగ్రెస్? కు హరికృష్ణకు పోటీ అని మరికొందరు ఎక్కడ పడితే అక్కడ చర్చ కొనసాగిస్తున్నారు. ప్రసన్న హరికృష్ణ స్వంతంత్రగా బరిలో ఉంటే ఇంకా బాగేండేంది. లేకపోతే బీఆర్ఎస్? పార్టీ ఐన ప్రసన్న హరికృష్ణ ను క్యాచ్ చేసి బరిలో నిలిపితే బీఆర్ఎస్? కు కూడా ఈ ఎంఎల్సీ ఎన్నికల్లో బాగుండేది.కాంగ్రెస్? పార్టీ ప్రసన్న హరికృష్ణకు టికెట్? కేటాయించిన ఫలితాలు వేరేలా ఉండేవి.. నరేందర్ రెడ్డికి ఎందుకు టికెట్? ఇచ్చారు అని ఇక్కడ అనడం లేదు కానీ. క్షేత్ర స్థాయిలో మంచి పరిస్థితి లేదు అని మాత్రం చెప్పగలను.గతంలో లాగా పట్టభద్రులు పైసలకో, డబ్బుకో ఓట్లు వేసే పరిస్థితి ఈ సారి లేదు. తమకు నచ్చిన అభ్యర్థికి, తమ సమస్యలు గళమెత్తే వారికే ఓట్లు వేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నాలుగు జిల్లాల్లోని ప్రజలు నేరుగా పలువురు మాట్లడుకుంటున్న చర్చల్లో కూడా కేవలం బీజేపి అంజిరెడ్డి గురించి, ప్రసన్న హరికృష్ణ గురించే ఎక్కువగా టాపిక్ నడుస్తుంది.ఏది ఏమైన ప్రసన్న హరికృష్ణ ఈ ఎంఎల్?సీ ఎన్నికల్లో గెలిస్తే ఒక సంచలన తీర్పును కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ పట్టభద్రులు ఇచ్చినట్లు అవుతుంది. ముఖ్యంగా ఈ ఎన్నికల్లో పార్టీ గుర్తులు లేవు కాబట్టి ప్రసన్న హరికృష్ణ కు కలిసివచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి. లేదంటే కొంచెం అటు ఇటు ఐతే బీజేపి బలపరిచిన అభ్యర్థి అంజిరెడ్డి కొంత వరకు బయటపడే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

- సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి. నాగయ్య

**గార్ల, 23 (తెలుగు - వెలుగు) :** ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య డిమాండ్ చేశారు. స్దానిక మంగపతిరావు భవనంలో ఆదివారం గడ్డిపాటి రాజారావు అధ్యక్షతన జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి,రాష్ట్రంలో మొదటి సారిగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేసేందుకు పార్టీ శ్రేణులు సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్, మండల కార్యదర్శి అలవాల సత్యవతి, మండల కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.




# సమాజ వికాసానికి సాహిత్యం దోహదం చేస్తుంది

- ఉదయసాహితి రాష్ట్ర గౌరవాధ్యక్షులు దాస్యం సేనాధిపతి
- కవులకు కవితా భూషణ, కవితా విభూషణ, సహస్ర కవితా స్ఫూర్తి అవార్డుల ప్రధానం



**ఖమ్మం, ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు)** : సమాజ వికాసానికి సాహిత్యం దోహదం చేస్తుందని ఉదయ సాహితి తెలంగాణ రాష్ట్ర గౌరవాధ్యక్షులు, ప్రముఖ కవి, రచయిత దాస్యం సేనాధిపతి పేర్కొన్నారు. ఖమ్మంలోని బోడేపూడి విజ్ఞాన కేంద్రంలో ఉదయసాహితి(సాహిత్య వికాస వేదిక) తెలంగాణ రాష్ట్ర సర్వసభ్య సమావేశం ఆదివారం జరిగింది. సంస్థ రాష్ట్ర అధ్యక్షులు శ్రీదాస్యం లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో దాస్యం సేనాధిపతి ప్రసంగించారు. సమాజ మార్పును కోరే రచనలు రావాలన్నారు. అందుకు ఉదయ సాహితి వేదికగా నిలిచిందన్నారు. అనంతరం నగునూరి రాజన్న కలం నుండి జాలువారిన వెలుగు పూలు(హైకూలు) పుస్తకాన్ని, యుగ్రాబత్తిన మునీంద్ర రాసిన 'కలల కావడి' కవితా సంపుటిని అతిథులు ఆవిష్కరించారు. తొలుత ముఖ్య అతిథి భోగోజు ఉపేందర్‌రావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వురిమళ్ల సునంద కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. వైభవంగా నేటి కవిత 5వ ఆత్మీయ సమ్మేళనం ఉదయసాహితి సంస్థ అంతర్జాల వేదికగా నిర్వహిస్తున్న నేటి కవిత ఐదవ ఆత్మీయ సమ్మేళనం వైభవంగా జరిగింది. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నేటికవిత సమూహ సభ్యులు ఈ సమ్మేళనానికి హాజరయ్యారు. వీరిలో అర్హులైన కవులకు కవితా భూషణ, కవితా విభూషణ, సహస్ర కవితా స్ఫూర్తి అవార్డులను ప్రదానం చేశారు. కవులంతా తమ సాహిత్య ప్రస్తానాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రులు వెంకటలక్ష్మీ, బత్తిన గీతాకుమారి, అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్, ప్రముఖ రచయిత్రి తాళ్లూరి లక్ష్మీ, ఉదయ సాహితీ సభ్యులు రమాదేవి కులకర్ణి, మూర్తి శ్రీదేవి, తులసి వెంకటరమణాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# యదేచ్చగా ఇటుక బట్టీలలలో కలప వాడకం..!

- టింబర్ డిపో పేరుతో కలుప వాడకం
- చూసి చూడనట్టు అధికారులు..



**బయ్యారం, ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు)** : మండలంలో ఇటుక బట్టీలు రిజర్వ్ ఫారెస్ట్ సమీపాన, బయ్యారం పెద్ద చెరువు అలుగు సమీపాన ఆరు బట్టీలకు కలపను వాడుతూ ఇటుకలను తయారు చేస్తున్నారు. బట్టీలకు ఆనుకొని రిజర్వ్ ఫారెస్ట్ ఉండటంతో ఇటుక బట్టీల వారు ఆడిందే ఆటగా పాడిందే పాటగా తయారైంది. టింబర్ డిపోల నుండి కలపను వాడుతున్నామంటూ చెబుతూనే, అధికారులను తప్పుదోవ పట్టిస్తూ అక్రమ కలప ను వాడుతూ పర్యావరణానికి ముప్పు తేస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మండలంలో ఏదైనా పచ్చని చెట్టు తొలగించాలంటే దానిపై సవాలక్ష కొర్రీలు,ఆంక్షలు పెట్టే అధికారులు పచ్చని వేప,ఇతర చెట్లను తొలగిస్తూ పచ్చి కలపను వాడుతున్నా, అటువైపు అటవీశాఖ అధికారులు కన్నెత్తి చూడక పోవడంపై పలు విమర్శలకు దారితీస్తున్నాయి. దీనితో కొందరు ఇటుక బట్టీల యజమానులు కలప వాడకుండా ఉన్నా ,కలప వాడే బట్టీల వారితో తలనొప్పులు తీసుకొస్తున్నారని బట్టీల యజమానులు వాపోతున్నారు.దీనిపై ఎఫ్.ఆర్.ఓ సువర్చలను వివరణ కోరగా ఇటుక బట్టీ లలో అక్రమంగా పచ్చి కలప, అటవీ కలప వాడినట్లు కనపడితే,వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు .బట్టీ లలో కలప వాడుతున్నట్లు మా దృష్టికి రాలేదని, దీనిపై కొత్తపేట డిఆర్ఓ రమేష్ చర్యలు తీసుకుంటారని వారు తెలిపారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చిట్యాల, ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు)** :జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని చిట్యాల మండలం చల్లగరిగ ZPSS హైస్కూల్‌లో 1998బి1999 సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు పూర్వ "విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం" నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంబ్రమ్మ చారి, సాంబయ్య, కృష్ణ మూర్తి, కోటేష్, సాంబా లింగచారి, రబ్బు సార్ బండి రాజమ్లౌ మరియు విద్యార్థులు సిరిపెల్లి నాగరాజు, దుబాసి శ్రీధర్, కన్నీబోయిన అశోక్ సిద్దోజు మురళి, డాక్టర్ రాజు, శ్రీపతి రాజు, కొంకుల సాంబయ్య దూడపాక సరోత్తం,గొల్లపల్లి మహేష్ కంచు కుమార్, చాగర్ల రాజు, సత్యం, రఘుపతి, కుమార్, శంకర రావు,తదితరులు పాల్గొన్నారు పూర్వ విద్యార్థులు 80 మంది పాల్గొన్నారు

## ఘనంగా సంత్ గాడ్గె బాబా జయంతి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు) :** గొప్ప సంఘసంస్కర్త, వాగ్గేయకారులు స్వచ్ఛ భారత్ పితమహులు సంత్ గాడ్గే బాబా 150వ జయంతిని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా కేంద్రం ఐలమ్మ చౌక్ వద్ద ఆయన చిత్రపటానికి ఆదివారం పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు.కార్యక్రమంలో టీజీవో జిల్లా అధ్యక్షుడు వైద్యనాథ్, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు నగేష్, ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షుడు శ్రీధర్ పాల్గొన్నారు.

## నవ దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్



**మహబూబాబాద్/కురవి,ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు) :**జిల్లా లోని కురవి మండలంలోని తాళ్ళసంకీస గ్రామం, బిఆరెస్ సీనియర్ నాయకులు చింతమళ్ళ దేవయ్య(లెట్)ముత్తమ్మ కుమారుడు చింతమళ్ళ రాజు అనూష దంపతుల వివాహ వేడుక ఆదివారం కురవి ఓం ఫంక్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ వేడుకలలో డోర్నకల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించారు. ఈ వేడుకలో బిఆరెస్ జిల్లా నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తోట లాలయ్య, యువజన రాష్ట్ర నాయకులు గుగులోత్ రవి నాయక్, కాంపల్లి సొసైటీ చైర్మన్ కొండపల్లి శ్రీదేవి, జర్నలిస్ట్ శ్రీశైలం, రమేష్, గణేష్ పాల్గొన్నారు.

## ఏకలవ్య స్కూల్‌లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**బయ్యారం, ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు) :** శనివారం రాత్రి బయ్యారం మండలం నామాలపాడు లోని ఏకలవ్య రెసిడెన్షియల్ హై స్కూల్, (ఈఎంఆర్ఎస్ ) జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తనిఖీ చేశారని పాఠశాల ప్రిన్సిపాల్ అశోక్ కుమార్ అదివారం తెలిపారు.కలెక్టర్ పాఠశాల పిల్లలతో ముచ్చటిస్తూ వారితో కలిసి భోజనం చేసి వసతి గృహంలో అందుతున్న సేవలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.స్టడీ అవర్ లో ఉన్న పిల్లలతో సబ్జెక్టుల వారిగా వివరాలు అడిగి తెలుసుకున్నారు, మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని రాత్రి వేళల్లో పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఈటీ అనిల్ కుమార్ యాదవ్,ఇతర టిచింగ్,నాన్ టిచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆధార్‌లో నమోదైన పేరు మార్పిడి చేయాలి

**కురవి,ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు) :** ఆధార్ కార్డులో తప్పుగా నమోదైన పేరుని మార్పిడి చేయాలని గంగారపు సైదులు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. మహబూబాబాద్ జిల్లా (ఉమ్మడి కురవి) నూతనంగా ఏర్పడిన సీరోలు మండల కేంద్రానికి చెందిన గంగారపు సుభద్ర సైదులు దంపతులకు కూతురు జన్మించింది. పాపకు గంగారపు రేణుక అని నామకరణం చేశారు. జనన ధ్రువీకరణ, స్టడీ ధ్రువీకరణ పత్రంలో అలాగే కుటుంబ రేషన్ కార్డులో గంగారపు రేణుక అని నమోదైంది. కానీ ఆధార్ కార్డులో గంగారపు యోగిత అని నమోదైంది. కావునా ఆధార్ కార్డులో తప్పుగా నమోదైన యోగిత పేరును తొలగించి గంగారపు రేణుక పేరు మీద ఆధార్ కార్డులో నమోదు చేయాలని కోరారు.

# మద్యం మత్తులో పోలీసులపైకి దూసుకెళ్లిన వాహనం

### వాహన తనిఖీలు చేస్తున్న ASIకి తీవ్ర గాయాలు



**జగిత్యాల,ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు) :** వాహన తనిఖీలు చేస్తున్న పోలీసుల పైకి మద్యం మత్తులో ఉన్న ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనంపై వచ్చి ఢీకొట్టడంతో ఏ ఎస్ ఐకి తీవ్ర గాయాలు కాగా ఢీకొట్టిన వాహనం పై ఉన్న ఇద్దరు వ్యక్తులు కూడా తీవ్ర గాయాల పాలైన సంఘటన రాత్రి జగిత్యాల లో చోటు చేసుకుంది. జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న ఏఎస్ఐ శంకర్ పోలీస్ సిబ్బంది తో కలిసి గొల్లపల్లి రోడ్డులో వాహనాల తనిఖీలు చేపట్టారు. పెగడపల్లిలోని సుద్దపల్లి గ్రామానికి చెందిన బక్కయ్య, అంజయ్య లు మద్యం సేవించి ద్విచక్రవాహనంపై జగిత్యాలకు వస్తుండగా, రోడ్డు పై తనిఖీలు చేస్తున్న పోలీసులను చూసి ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. మద్యం మత్తులో ఉన్న వారు పోలీసులకు దొరకవద్దని తమ వాహనాన్ని ఆపకుండా వెళ్లే ప్రయత్నంలో రోడ్డు మీద వాహనాలు ఆపుతున్న ఏఎస్ఐ శంకర్ ను వాహనం తో ఢీకొట్టారు. దాంతో ఏఎస్ఐ తలకు, కాలికి తీవ్ర గాయాలు కాగా, వాహనం పై ఉన్న బక్కయ్య, ఆంజయ్య లకు తీవ్ర గాయాలయ్యాయి. రోడ్డు పై గాయాలతో పడిపోయిన ఏఎస్ఐ, బక్కయ్య, అంజయ్యను చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఏఎస్ఐ ప్రమాదానికి గురైన విషయం తెలుసుకున్న రూరల్ ఎస్ఐ సదాకర్ ఆస్పత్రికి చేరుకుని ఏఎస్ఐ శంకర్ ను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# ప్రశాంతంగా టీజీ సెట్ ప్రవేశ పరీక్ష

### - ప్రిన్సిపాల్ గట్ల సురేందర్..



**ఖానాపురం,ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు) :** సైనిక్ స్కూల్ అశోక్ నగర్ లో గురుకుల టీజీ సెట్ ప్రవేశ పరీక్ష ఆదివారం రోజున గురుకులాల్లో ఐదు, ఆరు ,ఏడు ,ఎనిమిది మరియు తొమ్మిదవ తరగతిలో 2025- 26 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశాలకై నిర్వహించడం జరిగింది.326 విద్యార్థుల గాను 302 విద్యార్థులు హాజరైయ్యారు 24 ఆబ్సెంట్ అయ్యారు, 92.6 నుండి 93 % విద్యార్థులు హాజరైయ్యారు అని ప్రిన్సిపల్ గట్ల సురేందర్ ఒక ప్రకటనలో తెలిపారు.విద్యార్థులకు అన్ని విధాల సౌకర్యంలు ఏర్పాటు చేసి ఎటువంటి ఇంబ్బందిలేకుండా ఏర్పాటు చేసాం అన్ని అన్నారు. అలాగే మాకు సహకరించిన మా పాఠశాల ఉపాధ్యాయులు కు, ఆర్మీ, ఇన్స్ట్రక్టర్స్ పిఈటీ, మరియు రెవిన్యూ శాఖ,పోలీస్ శాఖ వారికీ,విద్యర్థుల తల్లిదండ్రులు కు కృతజ్ఞతలు తెలిపారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల గెలుపు కోసం దిశా నిర్దేశం చేసిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు) :** యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాల మేరకు కరీంనగర్ నిజాంబాద్ ఆదిలాబాద్ మెదక్ ఉమ్మడి జిల్లాల పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించిన తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ ఎన్నికల పటాన్ చెరువు నియోజకవర్గం ఇంచార్జ్ శివంత్ రెడ్డి.ఈ ఎన్నికలలో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిని గెలిపించాల్సిందిగా వారికి దిశా నిర్దేశం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు నరేష్, పటాన్ చెరువు నియోజకవర్గం అధ్యక్షుడు నవీన్, జిల్లా, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# మెథడిస్ట్ చర్చ్ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం అందజేసిన మాదిరి పృథ్వీరాజ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు) :** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పట్టణం శాంతినగర్‌లోని మెథొడిస్ట్ చర్చ్ నిర్మాణానికి ఎమ్ డి ఆర్ ఫౌండేషన్ రూ.1,00,000 విరాళంగా అందించింది. ఎమ్ డి ఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి పృథ్వీరాజ్ ఈ నిధులను చర్చ్ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా మాదిరి పృథ్వీరాజ్ మాట్లాడుతూ, "సమాజ సేవే మా లక్ష్యం" అన్న సంకల్పంతో ఎమ్ డి ఆర్ ఫౌండేషన్ ద్వారా విద్య, ఆరోగ్యం, ఆధ్యాత్మిక ప్రదేశాల అభివృద్ధికి నిరంతరం తోడ్పడుతున్నామని తెలిపారు. మతసామరస్యాన్ని గౌరవిస్తూ, సమాజానికి సేవ చేయడం మన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ రంజిత్, సెక్రటరీ సోలమన్, భాస్కర్, విల్సన్, జేమ్స్, విక్రాంత్, జీవన్, జాన్సన్, చర్చ్ కమిటీ సభ్యులు పాల్గొని, మాదిరి పృథ్వీరాజ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్ డి ఆర్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.

# పట్టభద్రుల బహిరంగ సభను విజయవంతం చేయండి: వొడితల ప్రణవ్

- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా సోమవారం రోజున కరీంనగర్ జిల్లా కేంద్రంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ
- హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు,కో-ఆర్డినేటర్ లతో ప్రత్యేక సమావేశం
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో హుజురాబాద్ నుండి మెజారిటీ వచ్చేలా కృషి చేయండి
- సిఎం రేవంత్ రెడ్డి సభకు పట్టభద్రులు తరలిరండి



**హుజురాబాద్,ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు) :** ఈ నెల 27న జరిగే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో హుజురాబాద్ నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఓటరును ఓటు వేసేలా చూడాలని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. ఆదివారం రోజున హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.అనంతరం ఆయన మీడియాతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు నాలుగు జిల్లాలకు సంభందించిన ముఖ్యమైన ఎన్నిక అని నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి మెజారిటీ ఇవ్వాలని కోరారు.రాబోయే రోజుల్లో హుజురాబాద్ నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూల్ మంజూరు చెపిస్తున్నామని తెలిపారు.ప్రభుత్వ రంగ సంస్థలను కాంగ్రెస్ బలోపేతం చేస్తే,బీజేపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రైవేటీకరణ చేస్తూ నిర్వీర్యం చేస్తుందని మండిపడ్డారు.నిరుద్యోగులతో పాటు 317 జీవోలో ప్రభుత్వ ఉపాధ్యాయుల ట్రాన్స్ఫర్ విషయంలో ముందుకు వెళ్తున్నామని అన్నారు.ప్రభుత్వ,ప్రయివేటు రంగాల్లో ఉద్యోగకల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్దిగా ఉందని,ఇటీవల దావోస్ పర్యటనలో లక్షా డెబ్భై వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామని దీనిద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయనీ తెలిపారు.సోమవారం జరిగే పట్టభద్రుల బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ ఎన్నికలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి హుజురాబాద్ నుండి మెజారిటీ ఇచ్చి గెలిపించాలని కోరారు.

# ముంబైలో సంత్ గాడ్గేబాబా జన్మదిన వేడుకలు



**మేడ్చల్, ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు) :** ముంబై తెలంగాణ బహుజన ఫోరం (ఎంటిబిఎఫ్), మహాలక్ష్మి దొబిఘట్ రజక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం సంత్ గాడ్గేబాబా 149వ జన్మ దిన వేడుకలు ముంబై జాకబ్ సర్కల్లో ఘనంగా నిర్వహించారు. ఈ శుభ సందర్భంగా తెలుగు రజక సంఘం- అంటాప్ హిల్ అధ్యక్షులు నడిగోటి వెంకటేష్ కి కల్లూరి మల్లేష్ అభినవ బుద్ధుడు అంబేద్కర్ గురువు సంత్ గాడ్గెబాబా" అనే గొప్ప గ్రంథాన్ని భేటీగా ఇవ్వగా,ఆంటాప్ హిల్ కన్వీనర్ బొమ్మపాల వెంకటేష్ కు మహాలక్ష్మి దోభీఘాట్ రజక సంఘం ప్రముఖులు తడకపెల్లి నరేష్ పుష్పగుచ్చం ఇచ్చి సన్మానించారు. అనంతరం పలు సంఘాల ప్రతినిధులు గాడ్గేబాబా జీవిత చరిత్రను సవిస్తరంగా వివరిస్తూ ఆయన హేతువాద దృక్పథాన్ని తామందరం అలవర్చుకోవాలని, ఆయన మానవీయ ఆశయాలను ఆచరణలో పెడదాం అంటూ శపథం చేశారు. ఈ జయంతి కార్యక్రమంలో ఆద్ర సేవా ఫౌండేషన్ కు చెందిన బందరాం రమేష్, భోగ హరికృష్ణ పద్మశాలి, కార్మిక నేత చౌవల్ రమేష్, నరపాక లక్ష్మణ్, దొభిఘాట్ నాయకులు యానాంపల్లి బాలకృష్ణ, ప్రవీణ్ కాన్రాజ్, కమ్మార్పల్లి రమేష్, న్యావనంది రాజేష్, ఎంటీబిఎఫ్ నేతలు చాంద్ అహ్మద్, డి.రాజు మహారాజ్, భీంరత్న మాలజీ, మూలనివాసి మాలజీ. తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రులందరూ అంజి రెడ్డి వైపు చూపు: అంజి రెడ్డి గెలుపు కాయం





**గంగాధర, ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు) :** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి అదిలాబాద్, నిజాంబాద్,మెదక్ ,కరీంనగర్, జిల్లాల పట్టబద్రుల ఎమ్మెల్సీ, మరియు టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా గంగాధర మండలంలో ఓటర్ల ఇంటింటా ప్రచారంలో భాగంగా పట్టభద్రులందరూ బిజెపి వైపుకే ఓటు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించుకుని ఉన్నారు. మరియు టీచర్స్ అందరు కూడా వారికోసం కొట్లాడిన వారు నాయకులు బిజెపి వారే కావున టీచర్స్ అందరూ కూడా ఎమ్మెల్సీగా మల్క కొమురయ్య వైపుకి ఓటు వేసి భారీ మెజారిటీ ఇవ్వబోతున్నారు. అని గంగాధర్ ప్రచారంలో భాగంగా చొప్పదండి అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రవణ్ కుమార్ మరియు తాళ్ల రాజశేఖర్. గాలిపెల్లి శ్రీనివాస్.వేముల మహిపాల్. చొప్పదండి జస్వంత్ తెలియజేశారు.

# రాత్రికి రాత్రే పట్టా భూమి అక్రమ రిజిస్ట్రేషన్..?

- పాస్ బుక్ ఉంది ఆపై కోర్టు ఆర్డర్ ఉంది అయినా అధికారులు అడ్డదారిలో రిజిస్ట్రేషన్..?
- అక్రమ రిజిస్ట్రేషన్లకు అడ్డాగా ఖమ్మం రూరల్ తహసిల్దార్ కార్యాలయం
- విలేకరుల సమావేశంలో గోడు వెళ్లబోసుకున్న బాధితులు




**ఖమ్మం, ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు) :** తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన భూమికి పట్టాదారు పాస్ పుస్తకం కలిగి ఉండి బంధువులకు కౌలుకి ఇస్తే అడ్డదారిలో తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి రియల్ ఎస్టేట్ వ్యాపారికి ఖమ్మం రూరల్ తహసిల్దార్ కార్యాలయంలో రాత్రికి రాత్రే రిజిస్ట్రేషన్ చేయించారని ఖమ్మం రూరల్ మండలం ఆర్ఎంపిల గ్రామానికి చెందిన పావురాల కృష్ణ, భార్య శ్రీదేవి ఆరోపించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఆరెంపల గ్రామ రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్ 169/ఇ/5 లో గల 1:26 ఎకరాల భూమిని తండ్రి వారసత్వంగా పొందానని తెలిపాడు. అట్టి భూమిని బంధువులైన బొడ్డు వెంకమ్మ ఆమె కొడుకు నాగేశ్వరావులకు కౌలుకి ఇచ్చామన్నారు. మేము జీవనోపాధికై వెళ్లి పాల్వంచలో ఉంటున్నామన్నారు. అదే అదునుగా చూసి 18 కుంటల భూమిని బొడ్డు వెంకమ్మ అక్రమ పద్దతిలో రిజిస్ట్రేషన్ చేయించుకొని మిగతా 1:08 కుంటల భూమిని కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారి జాడా దుర్గాప్రసాద్ కు ఖమ్మం రూరల్ తహసీల్దార్, ఆర్ఐ ఫిబ్రవరి 6, 2025న రాత్రికి రాత్రే ఉన్న సర్వే నెంబర్ కు బై నెంబర్ తో అక్రమ రిజిస్ట్రేషన్ చేయించారని ఆరోపించారు. ఈ వ్యవహారం ముందే తెలిసి కోర్టును ఆశ్రయించి స్టే ఆర్డర్స్ ను తీసుకువచ్చి తహశీల్దార్, ఆర్ఐ లకు వాట్సాప్ ద్వారా, స్వయంగా ఇచ్చినా రాత్రికి రాత్రే రిజిస్ట్రేషన్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన తీరును తహసీల్దార్ ను అడిగిన సందర్భంలో పరుష పదజాలంతో దూషించాడని ఆరోపించారు. ఇట్టి విషయంపై ఉన్నతాధికారులు విచారణ చేసి కోర్టు ఆదేశాలను పాటించని ఖమ్మం రూరల్ తహసిల్దార్ పై చర్యలు తీసుకొని మా భూమిని మాకు అప్పగించాలని వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో పావురాల శ్రీనివాస్, పావురాల నాగమణి, పావురాల రమేష్ పాల్గొన్నారు.

# మైనార్టీల విద్యా ప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తా...

- ఉర్దూ మీడియం డీఎస్సి నిర్వహణ కోసం.. పోస్టులను డీరిజర్వ్ చేసేందుకు కౌన్సిల్లో గొంతెత్తుతా
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు ఇవ్వండి
- ఎంఐఎం నేతలను కోరిన ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ



**కరీంనగర్,ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు) :** కరీంనగర్ - నిజామాబాద్ - ఆదిలాబాద్ - మెదక్, జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రచారంలో భాగంగా ఎమ్మెల్సీ అభ్యర్థి పులి ప్రసన్న హరికృష్ణ, నగరంలో దారుస్సలాంలో, కరీంనగర్ ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని ప్రసన్న హరిక్రిష్ణ కోరారు. ఈసందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలల బలోపేతం కోసం అలుపెరగకుండా కృషి చేస్తానని స్పెషల్ ఉర్దూ డిఎస్సీ నిర్వహించేందుకు శాసనమండలిలో ప్రభుత్వంతో పోరాడుతానని ఉర్దూ మీడియం విభాగంలో ఎస్సీ ఎస్టీ పోస్టులను డి రిసర్వ్ చేసేందుకు ముస్లిం ఎమ్మెల్యేలతో కలిసి గల మెత్తుతానని సూత్రప్రాయంగా తెలిపారు. ఉర్దూ మీడియం విభాగంలో చదివిన పట్టభద్రుల కోసం ప్రత్యేక కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తానని ప్రకటించారు. ఈనాలుగు జిల్లాల్లో అర్బన్ ఏరియాల్లో ఎంఐఎం పార్టీ బలంగా ఉందని, ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ పిలుపు మేరకు మైనార్టీ గ్రాడ్యుయేట్లు తనకు మెజార్టీగా అండగా ఉంటారని, మైనార్టీ వర్గం నుంచి ఉన్న తనకు ఎంఐఎం, పార్టీ మద్దతు ఇవ్వాలని ఆశాభావం వ్యక్తం చేశారు. తాను డబ్బున్న ధనికుడిని కాదని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల మద్దతుతో వారి అభ్యున్నతి కోసం తన శాయశక్తుల కృషి చేస్తానని బడుగు బలహీన వర్గాలు నాకు ఓటేస్తారని ఆకాంక్షించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు అంశం తమ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ చేతిలో ఉందని, తమ అధినేత దృష్టికి ఈ అంశాలను తీసుకెళ్లి, ఆయన ఆదేశాల మేరకు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరికి మద్దతు ఇవ్వమంటే వారికి మద్దతు ప్రకటిస్తామని గులాం అహ్మద్ హుస్సేన్, హరికృష్ణ కు చెప్పారు.



# పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా వి.నరేందర్ రెడ్డిని గెలిపించాలి: మంత్రి శ్రీధర్ బాబు...



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు) :** కరీంనగర్ డిసిసి కార్యాలయంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారు, ప్రభుత్వ విప్పు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మరియు ఇతర ముఖ్య నేతలతో కలిసి పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం బలహీన వర్గాల జనాభా ఆధారంగా వనరుల కేటాయిపు రిజర్వేషన్లు కల్పించాలని..బీసీలకు అభివృద్ధి సంక్షేమం ముఖ్యం అందుకే కుల గణన సర్వే ఆధారంగా బిల్లు అసెంబ్లీలో ప్రవేశ పెడుతున్నాము, రాజ్యాంగ సవరణ చేసి బిసిలకు న్యాయం చేస్తారా చేయరా అని బిజెపిని ప్రశ్నించారు, బిసి అభివృద్ధి కోసం కంకనం కట్టుకుని శ్రమిస్తున్న కాంగ్రెస్ ను బద్నాం చేసే కుట్రలు బిజెపి చేస్తోంది ఎస్సీ వర్గీకరణ కు కట్టుబడి కాంగ్రెస్ ఉంది, సామాజిక ఆర్థిక రాజకీయ పరమైన ఆలోచనతో ముందుకు వెళుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకునే ప్రయత్నం బిజెపి చేస్తుంది, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధికి బాసటగా నిలిచి పొట్ట బదులు అండగా నిలవాలి పది సంవత్సరాలపాటు నిరుద్యోగ సోదరులు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మాకు ఉద్యోగాలు వస్తాయి పడిగాపులు కాసిన ఫలితం లేకుండా పోయింది పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరంగా చైర్మన్ నియామకం చేసుకొని అధికారులను చేసుకుని ప్రణాళిక బద్ధంగా చేసి పబ్లిక్ స్కూల్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఉద్యోగ నియామకాలను చేపట్టాం, 56000 కల్పించారు నిరుద్యోగ సమస్యను పారద్రోలం యువత ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన మాట మేరకు యువతకు ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం అనేది టిఆర్ఎస్ పార్టీకి కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ 10 సంవత్సరాల పాటు సహకరించండి ఉద్యోగాల కల్పనపై ఏనాడు ప్రశ్నించలేదు, టిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ చేతులు పట్టుకొని నడిచాయి యువతపై ఏనాడు చిత్తశుద్ధి కల్పించలేదు బిజెపి పార్టీ రెండు కోట్ల ఉద్యోగాల కల్పన ప్రతి ఏడాదికి చేస్తామన్నారు విఫలమైంది, కాంగ్రెస్ ప్రభుత్వం వేలాది మందికి వైపు ఉద్యోగాలు కల్పిస్తూనే మరోవైపు ఉద్యోగాల కార్యవర్గ జాబ్ క్యాలెండర్ ప్రవేశపెట్టింది ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నాం, పండుగలో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను ట్రాన్స్ఫర్లు ప్రమోషన్లు సంబంధించిన అనేక సంబంధించిన అనేక అంశాలను పరిష్కరించారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఉద్యోగస్తుల డిజైన్ పెండింగ్లో ఉన్నటువంటి వాటిని అమలు గత ప్రభుత్వం గాడిదప్పిన పాలనతో ఉద్యోగాల ఉద్యోగుల సంక్షేమాన్ని విస్మరించింది జిఓ ఎంఎస్ 317 ద్వారా తీసుకురావడానికి రూంలో విభజనకు సంబంధించిన రాష్ట్రపతి ఉత్తర్వులు విభజన చేస్తూ స్థానికత విషయంలో రాష్ట్రీయపరమైనటువంటి ఆలోచనతో ఆనాడు టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన నివేదిక ప్రకారం కేంద్రంలో ఉన్న బిజెపి పార్టీ ఓ మంత్రిత్వ శాఖ ద్వారా వారు అక్కడ పూర్తిస్థాయిలో దాన్ని ఆమోదం చేసి రాష్ట్రపతి గారికి పంపించడం జరిగింది. బిజెపి ఎప్పుడు 317 ద్వారా పోరాటం చేస్తావని అంటుంది ప్రియ వన్ సెవెన్ జీరో అనేది బిజెపి పార్టీ చేసిన విఫలమైన ఆమోదం ద్వారా ఆ శాస్త్రయపరమైన ఆలోచన ద్వారా తీసుకురావడం జరిగింది. పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్టు బిజెపి పరిస్థితి తయారయింది, సీఎం ఆధ్వర్యంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో 317 జీవోకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వానికి వయసులో బాటు రాష్ట్రపతి ఉత్తరంలో కనుగొనంగా ఉన్నావు పరిశీలించేలా న్యాయానికి మా అడ్వకేట్ జనరల్ తోటి అధికారులతో సంపాదించి మనకున్న పరిధిలో జీవో ఎంఎస్ 317 నివాసులకు ఎంతవరకు న్యాయం చేయొచ్చు అనే అంశాన్ని పరిశీలిస్తున్నాము, భార్యాభర్తలకు సంబంధించిన స్పోర్ట్స్ కేసులు అంశంలో హెల్త్ ప్లాన్ విషయంలో మ్యూచువల్ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన వాటికి ప్రభుత్వానికి వయసులో బాటు ఉన్నంతవరకు 317 గురైన వారికి న్యాయం చేసే ప్రయత్నం చేస్తాం, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డ పది రోజులకే మెగా డిఎస్సి నిర్వహించాము గత పదివేల పాటు టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యాయుల రిక్రూట్మెంట్ విషయంలో నిద్రపోయి బిజెపి పార్టీ అంశాన్ని మరిచిపోయి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పడగానే ప్రశ్నించడం సిగ్గుచేటు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మనవి చేశారు, పదివేల ఉపాధ్యాయ నియామకాలు జరిగాయి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడ్డాకగ్రూప్ పరీక్షలు నిర్వహించాలని బిజెపి ప్రభుత్వం ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు, రాబోయే కాలమంతా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుంది భవిష్యత్తులో గ్రూప్ వన్ గ్రూప్ టూ గ్రూప్ త్రీ పరీక్షలను నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వం సంకల్పిస్తే ఈ పరీక్షలను నిర్వహించద్దని బిఆర్ఎస్ బిజెపిలో కపటనాటకాల ఆడాయి, కాంగ్రెస్ పార్టీ లక్ష్యమే గ్రూప్ వన్ గ్రూప్ టూ గ్రూప్ త్రీ పరీక్షలు నిర్వహించాలి యువత పట్టబదులంతా అధికారులు కావాలని సంకల్పిస్తున్నాం, త్వరలో వందలాది మంది పట్టబదులు గ్రూప్ వన్ ఆఫీసర్లు కాబోతున్నారు గత 15లో పాటు పట్టబద్రులకు ఉద్యోగాల కల్పన లేక టిఆర్ఎస్ హయాంలో నిరుత్సాహమే మిగిలింది ఒక సంవత్సరంలోనే ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాలు చేయడానికి నాంది పలకడం జరిగింది, పట్టబదులంతా రాష్ట్ర ప్రభుత్వానికి పేదోడు వాదోడుగా నిలిచి మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నేతలు వొడితెల ప్రణవ్ బాబు, కేకే మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లె మోహన్, సంగీతం శ్రీనివాస్, ఎండి తాజుద్దీన్, సమ్మద్ నవాబ్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు: జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్



**జగిత్యాల,ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు) :** జగిత్యాల జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం (24/02/2025) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్ని కల నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని కలెక్టర్ అట్టి ప్రకటనలో వెల్లడించారు.

## ద్విచక్ర వాహనంపై దూసుకెళ్లిన ట్రిప్పర్..

- టిప్పర్ ఢీకొట్టడంతో యువకుడికి తీవ్ర గాయాలు
- చికిత్స పొందుతూ మృతి



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు) :** తల్లిదండ్రులకు చదువు భారం కాదనుకున్న ఓ యువకుడు అప్పుడప్పుడు స్నేహితులతో కలిసి ఈవెంట్స్ కార్యక్రమాలకు హాజరవుతూ చదువు కొనసాగించి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. స్థానికులు, పోలీసులు తెలిపారు. వివరాలల్లోకి వెళ్ళితే హుజూరాబాద్ మండలం సిర్సపల్లి గ్రామానికి చెందిన వెంగళ్ల మహేశ్(18) ఆదివారం తెల్లవారుజామున 3గంటల సమయంలో ద్విచక్రవాహనంపై సిర్సపల్లి నుంచి కరీంనగర్‌లోని ఓ కార్యక్రమానికి వెళ్తున్నట్లు స్థానికులు, పోలీసులు తెలిపారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం చెంజర్ల గ్రామంలో జాతీయ రహదారిపై ఓ ట్రిప్పర్ డ్రైవర్ ఇండికేటర్ లేకుండా ఒక్కసారి ఆకంపెనీ లోకి టర్న్ అయ్యే క్రమంలో, మహేశ్ తో పాటూ తన ద్విచక్ర వాహనంపై నుంచి ట్రిపర్ దూసుకెళ్లిందని పోలీసుల ఫిర్యాదులో ఫిర్యాదు దారుడు పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదంలో మహేష్‌కు తీవ్రగాయాలు కావడంతో స్థానికులు 108 వాహనానికి, కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. తీవ్రంగా గాయపడిన మహేష్‌ను 108 వాహనంలో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి తల్లి, తండ్రి, సోదరి ఉన్నారు. ట్రిప్పర్ డ్రైవర్ ఎలాంటి టర్న్ సిగ్నల్స్ ఉపయోగించకుండా అతివేగంతో డీబీఎల్ కంపెనీలోకి ప్రవేశించడంతో ప్రమాదం జరిగిందని మృతుడి తండ్రి వెంగల్ దాస్ రాజు పోలీసుల ఫిర్యాదులో పేర్కొన్నారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు మానకొండూరు సీఐ లక్ష్మీనారాయణ తెలిపారు. **రహదారి నిర్మాణంలో సూచిక ప్యానెల్లు ఏర్పాటు చేయాలి..** జాతీయ రహదారి పనుల్లో భాగంగా కాంట్రాక్టు తీసుకున్న సంస్థ సూచికల బోర్డును పూర్తిగా ఏర్పాటు చేయకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. రోడ్డు పక్కన ఎప్పుడు ఈ రోడ్డు వేస్తారుఏ పనులు ప్రారంభిస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. ఇందుకోసం పనులు ప్రారంభించే ముందు పూర్తి స్థాయిలో సూచికలు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.



# సమాన విద్యా అవకాశాలు

- నాణ్యమైన నైపుణ్యమైన విద్య కోసం, కృషి చేయవలసిన అవసరం ఉంది
- డెమొక్రటిక్ ఆల్ టీచర్స్ అసోసియేషన్(DATA) ఆవిర్భావం

**హైదరాబాద్,23 (తెలుగు - వెలుగు) :** తెలంగాణ రాష్ట్రంలో ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత విద్య వ్యవస్థలు ప్రైవేటు యజమాన్యం ఆధీనంలోకి వెళ్లిపోయాయి. ప్రభుత్వ ఆధీనంలో 50% గా ఉన్న ప్రాథమిక, మాధ్యమిక విద్యలో మౌలిక వసతులు, విద్యార్థి నిష్పత్తి కనుగుణంగా ఉపాధ్యాయులు లేక ఉన్న విద్యార్థులు కూడా తమ స్తోమత లేకున్నా ప్రైవేటు బాట పడుతున్న పరిస్థితులు నేడు రాష్ట్రంలో దాపురించాయి. ఉన్నత విద్యలో ప్రధానంగా ఇంజనీరింగ్ విద్య మొత్తానికి మొత్తంగా ప్రైవేటు యాజమాన్యంలోనే కొనసాగుతున్నది. పుట్టగొడుగుల్లాగా వెలిసిన ఇంజనీరింగ్ కాలేజీలు విద్యార్థులకు నాణ్యమైన నైపుణ్యమైన విద్యను అందించడంలో పూర్తిగా విఫలమవుతున్నాయి. యు జి సి, ఏ ఐ సి టి ఈ, ఎఫ్ సి ఆర్ సి లాంటి సంస్థలు విధించిన నియమ నిబంధనలను ఏమాత్రం పాటించకుండా ప్రైవేట్ యజమాన్యం తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. అన్ని అర్హతలు కలిగిన బోధనా సిబ్బందిని ఇంజనీరింగ్ కళాశాలలో నియమించుకోవడం లేదు. ఒకవేళ నియమించుకున్నప్పటికీ వారికి సరియైన సరిపోయిన జీతాలు అందజేయకపోవడం వల్ల వారు బోధనపై పూర్తిగా దృష్టిని కేంద్రీకలించలేకపోతున్నారు. ఇంజనీరింగ్ కళాశాలలు ఒకవైపు విద్యార్థుల నుండి మరొకవైపు ప్రభుత్వం నుండి ఫీజు రియంబర్స్మెంట్ పేరుతో అధిక ఫీజులు లాగుతూ నాణ్యమైన నైపుణ్యమైన ఇంజనీరింగ్ విద్యను అందించకుండా కేవలము లాభార్జన ద్వేయంగా నడుస్తున్నాయి. పేద మధ్యతరగతి విద్యార్థులు అప్పులు చేసి మరీ ఫీజులు చెల్లించి, కోర్సు పూర్తి చేసిన తర్వాత వారికి సరియైన సరిపోయిన ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించకుండా నిరుద్యోగులుగా మిగులుతున్నారు. ఇటు విద్యార్థులు అటు అధ్యాపకులు ఈ విధంగా రకరకాల సమస్యలతో సతమత మవుతున్నారు. విద్యావ్యవస్థలో కొనసాగుతున్న అనేక రుగ్మతలకు పరిష్కార మార్గాలను వెతకవలసిన అవసరంలో భాగంగా, రాజ్యాంగ హక్కుగా ఉన్న విద్య ప్రజలందరికీ అందుబాటులోకి రావాలని, సమాన విద్యా అవకాశాలు అందరికీ దక్కాలని, నాణ్యమైన నైపుణ్యమైన విద్య అందరికీ అందించాలని లక్ష్యాలను పెట్టుకుని వాటిని సాధించడానికి డెమొక్రటిక్ ఆల్ టీచర్స్ అసోసియేషన్ అనే సంస్థను ఏర్పాటు చేస్తున్నాము. ఇటు ప్రభుత్వ అటు ప్రైవేటులో పనిచేస్తున్న ప్రైమరీ టీచర్ నుండి యూనివర్సిటీ టీచర్ వరకు అందరూ ఈ సంస్థ లో సభ్యులుగా చేరవచ్చు. విద్యారంగంలో వస్తున్న సవాళ్లను ఎదుర్కొంటూ ప్రభుత్వ రంగంలోనే విద్య ఉండాలని ఉన్నతమైన లక్ష్యాన్ని సాధించడానికి DATA పనిచేస్తుందని మీకు తెలియజేస్తున్నాము. డెమొక్రటిక్ ఆల్ టీచర్స్ అసోసియేషన్(DATA)




# కొరవి వీరన్న జాతరకు సర్వం సిద్ధం

- ఆలయ చైర్మన్ కొన్ని రవీందర్ రెడ్డి, ఈవో సత్యనారాయణ







**కొరవి, ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు) :** మహబూబాబాద్ జిల్లా ఆధ్యాత్మిక కేంద్రంకొరివి మండలంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి జాతర సమీపిస్తున్న నేపథ్యంలో జాతరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ కొన్ని రవీందర్ రెడ్డి, ఈవో సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఈ ఓ మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా సామాన్యలు దర్శించు కునేందుకు క్యూలైన్లు ఏర్పాటు చేసినట్లు అదే విధంగా ఆలయ పరిసరాల్లో చలువ పందిళ్ళు ఏర్పాటు చేయడంతో పాటు మంచినీటి వసతి ఏర్పాటు చేశామన్నారు. కొరివి భద్రకాళి సమేత వీరస్వామి వారి కళ్యాణం ప్రాంగణం వద్ద భారీ కేట్లను ఏర్పాటు చేయడంతో పాటు భక్తులు స్వామివారి కల్యాణాన్ని వీక్షించేందుకు వీలుగా ఎల్ఈడి టీవీలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జాతరకు వచ్చే భక్తుల కోసం బస్టాండ్ ను కూడా ఆలయ శివారులో ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. జాతరకు కొరివి వీరభద్ర స్వామి ఆలయం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామని అన్నారు. జాతర వచ్చే భక్తుల కోసం పోలీస్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు, విఐపి దర్శనాల కోసం కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు వారు తెలిపారు.

## గుట్ట రాజేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ



**జగిత్యాల,ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు) :** జిల్లా కేంద్రంలోని శ్రీ గుట్ట రాజేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 26న మహాశివరాత్రి నిర్వహించే ఉత్సవాల కరపత్రాన్ని ఆదివారం ఆవిష్కరించారు ఆలయ సభ్యులు ఆలయ అర్చకులు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా తేదీ 26 బుధవారం రోజున ఉదయం 6 గంటలకు సర్వదర్శనం, ధ్వజారోహణ ఏకాహము భజన కార్యక్రమాలు ఉదయం 11 గంటల 45 నిమిషాలకు శివరాత్రి రోజున శివ పార్వతుల కళ్యాణం ఆలయ ఆవరణలో జరుగునని తెలిపారు. అలాగే స్వామి వారికి అభిషేకాలు పల్లకి సేవ రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాలంలో నిషి పూజ కార్యక్రమంలో, భక్తులు పాల్గొనాలని కోరారు. గురువారం రోజున ఏకహవన భోజన సమాప్తి, మధ్యాహ్నం 12 గంటలకు. భక్తులకు అన్నప్రసాద కార్యక్రమం ఉంటుందని భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కరపత్ర ఆవిష్కరణలో ఆలయ కమిటీ సభ్యులు కొత్తపెల్లి శ్రీనివాస్ కూతురి శ్రీలత లక్ష్మీనరసింహారావు కూతురి భాస్కర్ ఆలయ అర్చకులు గుంటి జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చిట్యాల, ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా. చిట్యాల మండలం చల్లగరిగ గ్రామంలో.జెడ్ పి ఎస్.ఎస్. హైస్కూల్ లో 1998బి1999 సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు పూర్వ "విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం" నిర్వహించడం జరిగింది. గతంలో చేసిన జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు ఉపాధ్యాయులు .రాంబ్రమ్మ చారి, సాంబయ్య, కృష్ణ మూర్తి, కోటేష్, సాంబాలింగచారి, రబ్బు. బండి రాజమ్లౌ మరియు విద్యార్థులు సిరిపెల్లి నాగరాజు, దుబాసి శ్రీధర్, కన్నీబోయిన అశోక్ సిద్దోజు మురళి, డాక్టర్ రాజు, శ్రీపతి రాజు, కొంకుల సాంబయ్య దూడపాక సరోత్తం,గొల్లపల్లి మహేష్ కంచు కుమార్, చాగర్ల రాజు, సత్యం, రఘుపతి, కుమార్, శంకర రావు,పాల్గొన్నారు



తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
సోమవారం, 24 ఫిబ్రవరి 2025


# పందిట్లో కన్యాదానం.. ఆ వెంటనే గుండెపోటుతో సెలవు



**కామారెడ్డి:**విన్నంతనే షాక్ కు గురయ్యే పరిణామాలు ఇటీవల కాలంలో తరచూ చోటు చేసుకుం టున్నాయి. తాజాగా కామారెడ్డిలో ఇలాంటి ఘటనే చోటు చేసుకుంది. అప్పటివరకు పెళ్లి సందడితో కళకళలాడిన ప్రాంగణం ఒక్కసారిగా విషాద ఛాయలు అలుముకోవటంతో పాటు.. ఏం చేయాలో తోచని పరిస్థితి. హృద యవిదారక ఘటన గురించి తెలిస్తే.. దేవుడా ఇలాంటి కష్టం ఇంకెవరికి కలగనీయొద్దు అనుకోకుండా ఉండలేరు. ఇంతకూ అసలేం జరిగిందంటే..కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం రామేశ్వరపల్లి గ్రామానికి చెందిన 56 ఏళ్ల కుడిక్యాల బాల్ చంద్రం తన వృత్తిలో భాగంగా కామారెడ్డిలో స్థిరపడ్డారు. ఆయనకు భార్య.. ఇద్దరు కుమార్తెలు. పెద్దకుమార్తె కనకమహాలక్ష్మికి బెంగళూరుకు చెందిన రాఘవేంద్రతో వివాహం జరిపించేందుకు నిర్ణయించారు. ఇందులో భాగంగా శుక్రవారం జంగంపల్లి శివారులోని ఒక కల్యాణమండపాన్ని బుక్ చేశారు ఘనంగా పెళ్లి ఏర్పాట్లు చేశారు.బంధుమిత్రులతో కళకళలాడుతున్న పెళ్లిపందిట్లో కూతుర్ని కన్యాదానం చేశారు బాల్ చంద్రం. కాసేపటికే తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే పెళ్లి పందిట్లోనే కుప్పకూలిపోయారు. దీంతో ఆందోళనకు గురైన వారు.. ఆయన్ను హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆయన మరణించినట్లుగా వైద్యులు తెలిపారు. దీంతో.. అప్పటివరకు పెళ్లి సందడితో కళకళలాడుతున్న వేదిక.. ఒక్కసారిగా విషాదంతో నిండిపోయింది. ఊహించని పరిణామం అక్కడి వారందరిని షాక్ కు గురి చేసింది.

# ప్రభుత్వ భూముల మేటర్... వైసీపీ ఎమ్మెల్యే ఫ్యామిలీకి పిలుపు!

**అన్నమయ్య జిల్లా:**అన్నమయ్య జిల్లా రాజంపేట వైసీపీ ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డికి సంబంధించిన కీలక విషయం తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా.. పలు ఎకరాల ప్రభుత్వ భూములను కొల్లగొట్టినట్లు ఆయన ఆరోపణలు ఎదుర్కొంటున్నారు! ఈ సమయంలో జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించారు. దీంతో ఈ విషయం వైరల్ గా మారింది.అవును... వైసీపీ రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, తన కుటుంబ సభ్యులు, బినామీల పేరిట భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్న ఫిర్యాదులు అందాయని అంటున్నారు. దీంతో.. జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించారు. ఈ నేపథ్యంలో.. నేడు ఆకేపాటి కుటుంబం జాయింట్ కలెక్టర్ ఎదుట విచారణకు హాజరు కానున్నారు.వివరాల్లోకి వెళ్తే... అన్నమయ్య జిల్లా ఆకేపాడు, మందపల్లి రెవెన్యూ గ్రామాల్లో పలు ఎకరాల ప్రభుత్వ భూముల్ని వైసీపీ హయాంలో ఆ పార్టీ ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి తన కుటుంబ సభ్యుల పేరుతో దక్కించుకునేందుకు ప్రయత్నాలు చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని అంటున్నారు.ఇందులో భాగంగా.. ప్రభుత్వ భూములను ముందుగా ఎస్సీ, ఎస్టీల పేరిట రాయించి, ఆ తర్వాత వాటిని తన పేరిట రాయించుకునేవారని కలెక్టర్ కు ఫిర్యాదులు అందాయని చెబుతున్నారు. ఈ భూముల్లో ఉన్న కాలనీలను ఖాళీ చేయించి, స్కూలు నిర్మాణం చేపట్టి, అనంతరం దాన్ని తన ఆధీనంలో ఉంచుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయని అంటున్నారు.



ఈ క్రమంలో ఆ భూముల్లో తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి వారి పేరిట టీటీడీ నిధుల ద్వారా కల్యాణ మండపం నిర్మించారని.. ఆకేపాడులో సర్వే నెంబర్ 56/1లో సుమారు 1.5 ఎకరాల భూమిని రాయించుకున్నారని.. ఈ క్రమంలో కల్యాణ మండపం ఉన్న భూమిని భార్య జ్యోతి పేరిట రిజిస్ట్రేషన్ చేయించారని చెబుతున్నారు.ఈ నేపథ్యంలోనే గతంలోనూ కొంత భూమిని తన కుటుంబ సభ్యుల పేరిట రాయించుకోగా.. సీ.సీ.ఎల్.ఏ. జోక్యం చేసుకుని రద్దు చేసిందని చెబుతున్నారు. ఈ రద్దు సమయంలోనే కొన్ని సర్వే నెంబర్లు తప్పిపోగా.. ఆ భూములను తనతో పాటు తన భార్య, తమ్ముడు, మరదలు పేరిట పరస్పరం భూముల్ని బదలాయించుకుంటూ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని చెప్పుకొస్తున్నారు.ఈ నేపథ్యంలోనే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, కుటుంబ సభ్యులు నేడు జాయింట్ కలెక్టర్ ఎదుట విచారణకు హాజరు కానున్నారని తెలుస్తోంది.

# చెత్త పన్నుపై ఏపీ సర్కార్ కీలక నిర్ణయం!



**ఆంధ్రప్రదేశ్ :**గత ప్రభుత్వ హయాంలో చెత్తపై పను వేసిన సంగతి తెలిసిందే. అప్పట్లో ఈ వ్యవహారంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నిర్ణయంపై అప్పట్లో కూటమి నేతలు వైసీపీ సర్కార్ పై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల ప్రచారం లోనూ అది కీలక అస్త్రంగా మారింది. ఈ సమయంలో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకొంది.అవును... చెత్తపై పన్ను విషయం గత ప్రభుత్వ హయాంలో హాట్ టాపిక్ గా మారిన సంగతి తెలిసిందే. దీనిపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఈ సమయంలో కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా.. 2024 డిసెంబర్ 31 నుంచి చెత్త పన్ను రద్దు అమల్లోకి వచ్చినట్లు మున్సిపల్ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది.

ఈ సందర్భంగా.. చెత్త పన్ను వసూళ్లను నిలిపివేస్తూ గత ఏడాది డిసెంబర్ లో కూటమి సర్కార్ తీసుకొచ్చిన మున్సిపల్ చట్ట సవరణను అసెంబ్లీ ఆమోదించింది. దీనికి గవర్నర్ అనుమతితో ఇటీవలే గెజిట్ విడుదలైంది. ఈ నేపథ్యంలోనే తాజాగా మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ నోటిఫికేషన్ ఇచ్చింది.ఇందులో... చెత్త పన్ను వసూళ్లకు అవకాశం కల్పిస్తూ ఏపీ మున్సిపల్ చట్టం 1965లో చేర్చిన సెక్షన్ 170-బి, మున్సిపల్ కార్పొరేషన్ చట్టం 1955లోని సెక్షన్ 491-ఏ ను తొలగిస్తున్నట్లు ప్రభుతం పేర్కొంది. దీంతో.. ఇకపై ఏపీలో చెత్తపై పన్ను ఉండదు!కాగా... నవంబర్ 2021లో ప్రజల నుంచి వైసీపీ ప్రభుత్వం చెత్త పన్ను వసూలు ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో సుమారు రూ.187.02 కోట్ల మేర వసూలు చేసింది. దీనిపై కూటమి పార్టీలు తీవ్ర విమర్శలు చేశాయి.. అయినప్పటికీ జగన్ సర్కార్ పరిగణలోకి తీసుకోలేదు.. ఎన్నికల ప్రచారంలోనూ ఇది కీలకంగా మారింది.

# దేశంలోనే యాదగిరిగుట్ట స్వర్ణ విమాన గోపురం రికార్డు..



**యాదగిరిగుట్ట:**తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా అత్యంత శోభాయమానంగా తీర్చిదిద్దబడిన యాదగిరి శ్రీ లక్ష్మీన రసింహస్వామి దేవస్థానంలో మహా కుం భాభిషేక సంరక్షణ మహోత్సవాలు అత్యంత ఘనంగా జరుగుతున్నాయి. అయితే ఈ నెల 23వ తేదీన దేవస్థానంలో ఇటీవల కాలంలో చాలా ప్రతిష్టాత్మకంగా నిర్మించిన స్వామివారి స్వర్ణ విమాన గోపురానికి మహా కుంభాభిషేకాన్ని నిర్వహించనున్నారు.యాదగిరి గుట్ట మహా కుంభాభిషేకానికి కేసీఆర్ కు ఆహ్వానంఈ కార్యక్రమానికి యాదగిరిగుట్ట దేవాలయాన్ని పునర్ని ర్మాణం చేసి అత్యంత సుందరంగా తీర్చి దిద్దిన నాటి సీఎం కేసీఆర్ ను కూడా ఆహ్వానించారు. ఫిబ్రవరి 21వ తేదీన యాదగిరిగుట్ట దేవస్థానం ప్రధాన పూజారి, ఆలయ నిర్వహణ అధికా రులతో కూడిన బృందం ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో కేసీఆర్ ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఇదే సమయంలో మార్చి 1వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జరిగే కెసిఆర్ ను కోరారు.

# ఫైబర్ మంటలు.. చైర్మన్ వర్సెస్ ఎండీ.. సర్కారు సపోర్టు ఎవరికి?



**ఆంధ్రప్రదేశ్ :**ఏపీ ఫైబర్ నెట్ లో చైర్మన్ జీవీ రెడ్డి, ఎండీ దినేశ్ కుమార్ మధ్య వివాదంతో కూటమి ప్రభుత్వం ఆత్మరక్షణలో పడిపోయిందనే టాక్ వినిపిస్తోంది. ఈ ఇష్యూలో ఎవరిని సపోర్టు చేయాలో తేల్చుకోలేని పరిస్థితుల్లో సీనియర్ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని ప్రభుత్వం రంగంలోకి దింపింది. ముఖ్యమంత్రి చంద్రబాబు మానసపుత్రిక వంటి ఫైబర్ నెట్ పై గతం నుంచి ఎన్నోవివాదాలు ఉన్నాయి. ప్రతి ఇంటికి చవక ధరకే ఇంటర్నెట్, టీవీ, ఫోన్ సౌకర్యం కల్పించేందుకు చంద్రబాబు 3.0 ప్రభుత్వంలో ఫైబర్ నెట్ తీసుకువచ్చారు. వైసీపీ పాలనలో ఫైబర్ నెట్ ను నిర్లక్ష్యం చేయడంతో అప్పుల ఊబిలో కూరుపోయింది. ఈ నేపథ్యంలో చంద్రబాబు 4.0 సర్కారులో ఫైబర్ నెట్ కు పూర్వ వైభవం తెద్దామని భావించారు. కానీ, సంస్థను జోడెద్దుల్లా నడపాల్సిన చైర్మన్, ఎండీ మధ్య అనూహ్యంగా వివాదం తలెత్తడం ప్రభుత్వ పెద్దలకు తలనొప్పిగా మారింది.ఫైబర్ నెట్ చైర్మన్ జీవీ రెడ్డికి సబ్జెక్టు మీద మంచి పట్టుఉంది. ఉన్నత విద్యావంతుడైన జీవీ రెడ్డి తనపై నమ్మకంతో చంద్రబాబు అప్పగించిన బాధ్యతలను నెరవేర్చాలని ప్రయత్నిస్తున్నారని చెబుతున్నారు. చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన నుంచి ఫైబర్ నెట్ ప్రక్షాళనకు అనేక అడుగులు వేశారు జీవీ రెడ్డి. ఆయనకు ప్రభుత్వం కూడా అన్ని విధాల సహకరించింది. ముఖ్యమంత్రి చంద్రబాబుతోపాటు మంత్రి నారా లోకేశ్ కూడా జీవీ రెడ్డిని ప్రోత్సహించారు. అయితే తన ప్రయత్నాలకు అధికారులు గండి కొడుతున్నారని రగిలిపోతున్న జీవీ రెడ్డి.. మీడియా సాక్షిగా బరెస్ట్ కావడం ప్రభుత్వానికి ఇబ్బందిగా మారిందంటున్నారు. ప్రభుత్వంలో అంతర్గతంగా చర్చించుకోవాల్సిన విషయాన్ని రచ్చ చేయడంపై ప్రభుత్వానికి షాక్ ఇచ్చినట్లైంది. అయితే చైర్మన్ జీవీ రెడ్డి నిబద్ధత, పార్టీ పట్ల అంకితభావం వల్ల ఆయనను ఏమీ అనలేకపోయింది. ఎండీ దినేష్ కుమార్ పై చేసిన ఆరోపణలకు ఆధారాలు ఇవ్వాల్సిందిగా ప్రభుత్వం తరఫున మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి కోరారని చెబుతున్నారు. నిన్న మంత్రి జానర్దన్ రెడ్డితో జీవీ రెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తన ఆరోపణలకు తగిన ఆధారాలు సమర్పించడంతో ఆయన ఈ విషయాన్ని సీఎంకి నివేదిస్తామని చెప్పినట్లు తెలుస్తోంది. మరోవైపు ఐఏఎస్ అధికారి, ఫైబర్ నెట్ ఎండీ దినేష్ కుమార్ ను కూడా మంత్రి వివరణ కోరారు. అయితే తనపై చైర్మన్ చేసిన ఆరోపణలపై వివరణ ఇచ్చేందుకు కొంత సమయం కావాలని ఆయన మంత్రిని కోరినట్లు చెబుతున్నారు. ఐఅండ్ఐ కార్యదర్శి యువరాజుతో కలిసి మంత్రిని కలిసిన ఎండీ దినేష్ కుమార్ చైర్మన్ చేసిన ఆరోపణలకు తాను బాధ్యుడిని కానని మౌఖికంగా చెప్పినట్లు తెలుస్తోంది. జీఎస్టీ, ఆదాయ పన్ను వ్యవహారాలను కన్సల్టెన్సీ చూస్తుందని, అందులో తన పాత్ర ఏమీ ఉండదని చెప్పినట్లు తెలుస్తోంది. అయితే ఎండీ ఏం చెప్పాలన్నా లిఖితపూర్వకంగా ఇవ్వాలని మంత్రి సూచించినట్లు చెబుతున్నారు.అయితే ఫైబర్ నెట్ వివాదం ఏపీ ప్రభుత్వంలో తీవ్ర చర్చకు దారితీస్తోంది. ఒకపక్క పార్టీ నేత, మరోవైపు ఐఏఎస్ అధికారి ఉండటంతో భిన్నా భిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. చైర్మన్ ఆదేశాలను ఎండీ పాటించకపోవడం కరెక్టు కాదని కొందరు అంటుంటే.. తమ అధికారాలను గుంజుకునే ప్రయత్నం చేస్తే ఎలా ఆమో దిస్తామంటూ ఐఏఎస్ వర్గాలు వాదిస్తున్నట్లు చెబుతున్నారు. విషయం ఏదైనా అంతర్గతంగా చర్చించాల్సిది పోయి ఇలా నేరుగా మీడియాకు ఎక్కడం కరెక్టు కాదని ఐఏఎస్ అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినట్లు చెబుతున్నారు.కాగా, ఫైబర్ నెట్ వివాదం కూటమి సర్కారులో సెగలు పుట్టిస్తోంది. రాష్ట్రంలో ఫైబర్ నెట్ ఒక్కటే కాకుండా పలు కార్పొరేషన్ వ్యవహారాల్లో ఈ తరహా వివాదాలు రేగుతున్నట్లు ప్రభుత్వానికి సమాచారం అందిందని అంటున్నారు. యువకుడు, విద్యావంతుడు, పైగా న్యాయవాది అయిన జీవీ రెడ్డి ఈ విషయంలో బహిరంగంగా స్పందించడంతో మిగిలిన చైర్మన్లు కూడా తమ బాధలను పార్టీ దృష్టికి తీసుకువెళుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. తమకు పదవులిచ్చినా, అధికారం లేకపోవడంతో ఉత్సవ విగ్రహాలుగా మారుతున్నామని కొందరు వాపోతున్నారంటున్నారు. మరోవైపు ఫైబర్ నెట్ చైర్మన్ జీవీ రెడ్డి విమర్శలు చేసిన ఐఏఎస్ అధికారి దినేశ్ కుమార్ ఏపీ డ్రోన్ కార్పొరేషన్ చైర్మనుగా వ్యవహరిస్తున్నారు. గత ఏడాది అక్టోబరులో విజయవాడలో డ్రోన్ ప్రదర్శన నిర్వహించి ఐదు గిన్నిస్ రికార్డులు నమోదు చేశారు. ఈ సమయంలో ఐఏఎస్ దినేష్ కుమార్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసలు అందుకున్నారు. అయితే ఫైబర్ నెట్ వ్యవహారంలో ఆయన సహకరించడం లేదన్న ఆరోపణలతో ప్రభుత్వం ఇరకాటంలో పడింది. గతంలో సీఎం ప్రశంసలు అందుకున్న అధికారి.. ఇలా ఎందుకు చేస్తున్నారంటూ ఆరా తీస్తోంది. ఏదిఏమైనా ఈ వివాదం మరింత ముదరకముందే తెలుస్తోంది.

# ఏపీకి టెస్లా.. ప్రపంచ కుభేరుడికి ఆఫర్లే.. ఆఫర్లు..




**అమెరికా:**ప్రపంచ కుభేరుడు ఎలాన్ మస్క్ కు చెందిన ఈవీ కార్ల కంపెనీ టెస్లా కోసం దేశంలో పలు రాష్ట్రాలు పోటీపడుతున్నాయి. ఇప్పటికే ఢిల్లీ, ముంబైల్లో కొన్ని స్థలాలు చూసినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఆ స్థలాలు అవుట్ లెట్ల కోసమేనంటూ టెస్లా ప్రతినిధులు చెబుతున్నారు. మరోవైపు భారత మార్కెట్లోకి ప్రవేశానికి సిద్ధమవుతున్న సంస్థ ఇప్పటికే నియామకాల ప్రక్రియ మొదలు పెట్టింది. దీంతో టెస్లా కంపెనీ ప్లాంట్ ను దక్కించుకునేందుకు పలు రాష్ట్రాలు ప్రయత్నాలు చేస్తున్నాయి. ప్రధానంగా ఉత్తరాది రాష్ట్రాలు గుజరాత్, మహారాష్ట్ర చురుగ్గా పావులు కదుపుతుండగా, టెస్లాను ఏపీకి రప్పించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు రంగంలోకి దిగారు. ఇప్పటికే మంత్రి నారా లోకేశ్ ద్వారా ఓ సారి టెస్లా ప్రతినిధులతో చర్చించిన ఏపీ ప్రభుత్వం.. ఈవీ కార్ల కంపెనీ స్థాపనకు ఏపీ అనుకూలంగా ఉంటుందని తాజాగా మరో లేఖ రాసింది. అంతేకాకుండా ఆ సంస్థను ఏపీకి రప్పించేందుకు భారీ ఆఫర్లు ప్రకటించేందుకు సిద్ధమవుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. అమెరికాకు చెందిన దిగ్గజ ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ టెస్లా. ప్రస్తుతం అమెరికా నుంచే ఈ కార్లు దిగుమతు అవుతున్నాయి. అయితే దిగుమతి సుంకాలు ఎక్కువగా ఉండటం వల్ల టెస్లా కార్ల ధర ఎక్కువగా ఉంటోంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సైతం భారత్ లో అధిక దిగుమతి సుంకాలు వల్ల తమ ఉత్పత్తులు అమ్ముకోలేకపోతున్నామని ఇటీవల ఆవేదన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. ఇక కార్ల మార్కెట్ కు దేశంలో ఎక్కువ అవకాశాలు ఉండటంతో స్థానికంగా పరిశ్రమ స్థాపించి ఉత్పత్తి చేస్తే భారత మార్కెట్లో పుంజుకోవచ్చని టెస్లా భావిస్తోంది. దీంతో దేశంలో ప్లాంట్ ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను పరిశీలిస్తోంది. అయితే టెస్లా పరిశ్రమ వల్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉన్నందున దేశంలో పలు రాష్ట్రాలు తీవ్రంగా పోటీ పడుతున్నాయి.టెస్లాను తమ రాష్ట్రాల్లో ఏర్పాటు చేస్తే అన్ని వనరులు సమకూరుస్తామని మహారాష్ట్ర, గుజరాత్ ప్రభుత్వాలు ఒత్తిడి చేస్తున్నట్లు పారిశ్రామిక వర్గాల్లో టాక్ నడుస్తోంది. అయితే ఈ రెండు రాష్ట్రాలను వెనక్కి నెట్టేస్తూ ఏపీ ఈ రేసులోకి దూసుకొచ్చిందని చెబుతున్నారు. టెస్లా యాజమాన్యాన్ని టెంప్ట్ చేసేలా ఏపీ ప్రభుత్వం పలు ఆఫర్లు ఇస్తున్నట్లు చెబుతున్నారు. ప్రధానంగా అమెరికా నుంచి దిగుమతుల కోసం టెస్లాకు ఏకంగా ఓ పోర్టు అప్పగిస్తామని ప్రతిపాదించినట్లు ప్రచారం జరుగుతోంది. టెస్లా ప్లాంట్ ను రాష్ట్రానికి తెచ్చేందుకు గత ఏడాది నుంచే ఏపీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని చెబుతున్నారు. గత అక్టోబరులో అమెరికా పర్యటనకు వెళ్లిన మంత్రి నారా లోకేశ్ టెస్లా చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ వైభవ్ తనేజాతో సమావేశమయ్యారని గుర్తు చేస్తున్నారు.టెస్లాను ఏపీకి రప్పించేందుకు రాష్ట్ర ఎకనామిక్ డెవలప్మెంట్ బోర్డు (ఈడీబీ) అవసరమైన స్థలాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెబుతోంది. రాష్ట్రానికి పోర్ట్ కనెక్టివిటీ ఉండటంతో సముద్ర మార్గం ద్వారా టెస్లా దిగుమతులు, ఎగుమతులకు సౌకర్యంగా ఉంటుందని ప్రభుత్వం సూచిస్తోందని చెబుతున్నారు. అంతేకాకుండా దేశంలో ఎలక్ట్రానిక్ వాహనాలకు ప్రస్తుతం దక్షిణాది రాష్ట్రాల్లో గిరాకీ ఉంది. ప్రస్తుతం దేశంలో అమ్ముడవుతున్న ఈవీ కార్లలో 60 శాతం తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లోనే ఉన్నాయని అంటున్నారు. దీంతో దక్షిణాదిలో టెస్లా ప్లాంట్ ప్రారంభిస్తే దేశంలో వేగంగా ఉనికిని చాటుకునే అవకాశం ఉందని ఏపీ ప్రభుత్వం సలహా ఇస్తోంది. ఫ్యాక్టరీ ఏర్పాటుకు అన్నివనరులు సమకూర్చుతామని, పూర్తి సహకారం అందిస్తామని ప్రతిపాదిస్తోంది. ఏపీ ఆఫర్లతో ఇతర రాష్ట్రాలు వెనకడుగు వేస్తున్నాయని చెబుతున్నారు.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి పెట్టుబడుల వేటకు అధిక ప్రాధాన్యమిస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో రూ.7 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులకు ఎంవోయూలు జరిగాయి. కొద్దిరోజుల్లో ఈ పెట్టుబడులు గ్రౌండింగ్ అయ్యేలా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. పరిశ్రమల స్థాపనకు అవసరమైన అన్ని అనుమతులను సింగిల్ విండోలో పరిష్కరిస్తోంది. ఈ నేపథ్యంలో టెస్లాను కూడా ఏపీలో పెట్టేలా ఒత్తిడి చేస్తోంది. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వంలో తనకు ఉన్న పలుకుబడిని ముఖ్యమంత్రి చంద్రబాబు వాడుకుంటున్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో చంద్రబాబు మాటకు ప్రధాని మోదీ కూడా అధిక ప్రాధాన్య మిస్తుండటంతో టెస్లా ఏపీకి వచ్చే అంటున్నారు.

# పవార్ కుర్చీ లాగినా.. వేసినా.. నీళ్లు తాగించినా అది మోదీకే సాధ్యం

**మహారాష్ట్ర:**ప్రస్తుతం దేశ రాజకీయాల్లో అత్యంత సీనియర్ ఎవరంటే ముందుగా చెప్పాల్సిన పేరు శరద్ పవార్.. 38 ఏళ్లకే మహారాష్ట్ర వంటి పెద్ద రాష్ట్రానికి సీఎం అయిన ఘనత ఆయనది. సోనియా గాంధీ విదేశీయతను ప్రశ్నించి.. సొంత పార్టీ పెట్టుకుని.. ఆపై 25 ఏళ్లుగా అదే పార్టీతో పొత్తు పెట్టుకున్న చాణక్యం శరద్ పవార్ సొంతం. కచ్చితంగా ప్రధాని పదవి దక్కుతుందని ఆశించి విఫలమై.. కేంద్ర మంత్రి పదవితో సరిపెట్టుకున్న సమర్థత ఆయనది.అలాంటి శరద్ పవార్ ఇప్పుడు 83 ఏళ్ల వయసులో రాజకీయ జీవిత చరమాంకంలో ఉన్నారు. ఏడాదిన్నర కిందట ఆయన పార్టీ ఎన్సీపీ నిలువునా చీలిపోవడం.. ఇటీవలి మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో దారుణ పరాజయంతో శరద్ పవార్ ఇక తప్పుకొంటారనే అనుకుంటున్నారు. కాగా.. ఎప్పుడు ఎలా నడుచుకోవాలో కూడా శరద్ పవార్ కు బాగా తెలుసని అంటారు. అలాంటి పెద్ద పవార్ తదుపరి ఏం చేయనున్నారనే ఆసక్తి నెలకొంది.మహారాష్ట్రలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలున్నాయి. వీటిలో ఉనికి చాటుకోవడం ఎన్సీపీ (శరద్ పవార్)కి అవసరం. అలాంటి సమయంలో రాష్ట్ర రాజకీయాలు శరద్ కు అనుకూలంగా మారుతున్నాయి. అధికార మహాయుతిలో అభిప్రాయ భేదాలు శరద్ పవార్ కు కొత్త స్నేహహస్తం చాస్తున్నాయి. గత వారం మహారాష్ట్రలో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ప్రత్యర్థి శిబిరాల నాయకులు కలుసుకోవడమే ఆ విశేషం.తాజాగా శుక్రవారం ఢిల్లీలో అఖిల భారత మరాఠీ సాహిత్య సమ్మేళనంలో మరో ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. విజ్ఞాన్ భవన్ లోని వేదికపై శరద్ పవార్ కుర్చీలో కూర్చోవడానికి కాస్త ఇబ్బంది పడగా ప్రధాని మోదీ ఆయనకు సాయం చేశారు. ఆ తర్వాత తన చేతితో స్వయంగా గ్లాసులో నీళ్లు నింపి శరద్ పవార్ కు అందించారు. ఈ సీన్ ను చూసిన అక్కడున్నవారంతా చర్చించ ుకోవడం మొదలుపెట్టారు. దీనికిముందు శరద్ పవార్ తన ప్రసంగంలో మోదీని ప్రశంసించడం గమనార్హం. మరాఠీకి ప్రాచీన భాష హోదా ఇవ్వడంలో ప్రధాని పాత్ర కీలకమని



కొనియాడారు. ఇలా మాట్లాడిన అనంతరమే పవార్ కుర్చీలో కూర్చొనేందుకు మోదీ సాయపడడం గమనార్హం.మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల అనంతరం బీజేపీకి సైద్ధాంతిక మార్గదర్శి అయిన ఆర్ఎస్ఎస్ ను శరద్ పవార్ తెలిసిందే.

## మాస్టర్స్ ప్రీమియర్ లీగ్ మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన వరంగల్ అర్బన్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కెఆర్ దిలీప్ రాజు



**హనుమకొండ,ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు) :** హసన్‌పర్తి మండలంలో జరిగిన -హసన్‌పర్తి మాస్టర్స్ ప్రీమియర్ లీగ్ - ((హెచ్.ఎం.పి.ఎల్.) మెగా క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన వరంగల్ అర్బన్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులుకె ఆర్ దిలీప్ రాజు అనంతరం దిలీప్ రాజు మాట్లాడుతూ.. టోర్నమెంట్ ఆర్గనైజేషన్ చేసిన మాస్టర్స్ క్రికెట్ అసోసియేషన్ సభ్యులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియా చేసారు.మైదానం కోసం కృషి చేసిన బైరి హరికృష్ణ ,రవి కృష్ణ, ఎన్ఎస్ ఫౌండేషన్ వారి కుటుంబసభ్యులు అందరికి అభినందనలు తెలియజేసారు. మాదక ద్రవ్యాలకు దురంగ ఉండలని ఆటగాళ్ళుకు కొన్ని సలహాలు తెలియజేసారు. ఆటగాళ్ళు అంధారికి గెలవలని శుభాకాంక్షలు తెలియాచేసారు. ఈలాంటి టోర్నమెంట్లను చాల నిర్వహించాలని టోర్నమెంట్ ఆర్గనైజేషన్ సబ్యులందరికి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గడ్డం వరుణ్ కాంగ్రెస్ నాయకులు మండల నాయకులు మరియు యువనాయకులు, టోర్నమెంట్ ఆర్గనైజేషన్ సబ్యులు, మాస్టర్స్ క్రికెట్ అసోసియేషన్ 1 కోడెల మురళి మనోహర్ (అధ్యక్షుడు)2 బోయిని శశికాంత్ (వైస్ ప్రెసిడెంట్) 3 వల్లాల యులింగు గౌడ్ (జనరల్ సెక్రటరీ) 4 పప్పుల మోహన్ 5 వేల్పుల సంపత్ జాయింట్ సెక్రటరీ క్యాషియర్ ఆకుతోట దయాకర్ శీలం తిరుపతి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పర్షా సతీష్ సభ్యులు కాజీపేట శ్రీనివాస్ ఎలుగేటీ వెంకన్న, శీలం క్రాంతి,శీలం వంశీ వేల్పుల సాయి కుమార్, సలహాదారు నల్ల గోపి తధితరులు పాల్గొన్నారు.



## ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకుంటే మానవుని జీవితం ప్రశాంతంగా ఉంటుంది

- అంగరంగ వైభవంగా దేవుళ్ళ విగ్రహా ప్రతిష్టాపన ఉత్సవాలు
- గుంజల్ పహాడ్ గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం
- ప్రత్యేక పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



**జిల్లేడు చౌదరిగూడ,ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు) :** అన్ని వర్గాల ప్రజలు తమ ఇష్టదైవాన్ని కొలవాలని, ఆధ్యాత్మిక చింతలను అలవర్చుకుంటే మానవుని జీవితం ప్రశాంతంగా కొనసాగుతుందని, హిందూ ధర్మాన్ని పరిరక్షించడంలో నేటితరం యువత ప్రధాన పాత్ర పోషించాలని, సనాతన ధర్మాలను పాటిస్తూ తమ దైవభక్తిని చాటాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. జిల్లేడు చౌదరిగూడ మండలం గుంజల్ పహాడ్ గ్రామంలో ఆదివారం దేవుళ్ళ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం నూతనంగా శ్రీ అభయ ఆంజనేయస్వామి, శ్రీ సీతారామచంద్రస్వామిల విగ్రహాలతో పాటు శివలింగం, నవగ్రహ విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. ఇందులో భాగంగానే మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. హిందూ ధర్మాన్ని పరిరక్షించడంలో నేటితరం యువత ప్రధాన పాత్ర పోషించాలని, సనాతన ధర్మాలను పాటిస్తూ తమ దైవభక్తిని చాటాలని కోరారు. గ్రామంలో దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ట తో పాటు బొడ్రాయి పండుగ నిర్వహించడం సంతోషకరమని అన్నారు. విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొందని, ఎక్కడైతే దైవభక్తిని చాటుతూ ధర్మం వైపు నిలుస్తారో ఆ ప్రాంతం లో లక్ష్మీ దేవత కొలువై ఉంటుందని, ఆ ప్రాంత ప్రజలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు హఫీజ్, స్థానిక మాజీ సర్పంచ్ జ్యోతి హన్మంత్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి నాయకులు సుభాన్ రెడ్డి, వజ్రలింగం, సత్య ప్రమోద్, బాబు రావు, రెడ్డి నర్సింలు, మల్లయ్య, శేఖర్, జహంగీర్, జోగు రాములు, తుప్పుడు నరసింహ, గ్రామస్థులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**హనుమకొండ,ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు) :** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గ పరిధిలోని కమ్మరపల్లి మండల కేంద్రంలోని లలిత గార్డెన్స్ నందు మెదక్ - నిజామాబాద్ -కరీంనగర్ - ఆదిలాబాద్ నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డి గెలుపున కై ఆదివారం రోజున బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ముత్యాల సునీల్ అధ్యక్షతన నిర్వహించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో మాజీ మంత్రివర్యులు బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి గారితో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి %ఴ% పట్టభద్రుల ఎన్నికల బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ..పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులకు దిశానిర్దేశం చేశారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటమి తప్పదు, డిపాజిట్ కూడా రాదనే బీఆర్ఎస్ పోటీ చేయడం లేదని విమర్శించారు. అంతే కాకుండా కాంగ్రెస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి గెలవకూడదనే ఉద్దేశంతో బీజేపీతో జత కట్టిందని అన్నారు. ఎనిమిది మంది ఎంపీలు, ఎనిమిది ఎమ్మెల్యేలు ఉన్నా%ౌ% బీజేపీ తెలంగాణకు చేసిందేమీ లేదన్నారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు నిధులు కేటాయించలేదని, విభజన హామీలు నెరవేర్చలేదని, ఆ పార్టీకి ఓటు అడిగే నైతిక హక్కు లేదని స్పష్టం చేశారు. సుపరిపాలన చేశామని చెప్పుకుంటున్న బీఆర్ఎస్%ౌ%. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందని మండిపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేకున్నా.. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నదని చెప్పారు. 55 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేసిందని, జాబ్ క్యాలెండర్ ప్రకటించిందని, ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన వేతనాలు చెల్లిస్తున్నదని వెల్లడించారు. ఉద్యోగులకు నిరుద్యోగులకు మేలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ సమావేశంలో స్టేట్ కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా మండల గ్రామస్థాయి నాయకులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయం..

- కాంగ్రెస్‌తో ఒరిగేదేమి లేదు
- నిరుద్యోగులు, ఉద్యోగుల గొంతుక బీజేపీ
- బీజేపీకి అండగా నిలిచి గెలిపించండి..
- బీజేపీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు) :** కరీంనగర్ జిల్లా: ఈనెల 27న జరగబోయే పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ గెలుపు ఖాయమని మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు తిప్పర్తి నికేష్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని, 15నెలల కాలంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని రేవంత్ రెడ్డి సర్కార్ నిలబెట్టుకోలేదని ఆయన మండిపడ్డారు. ఆదివారం తిప్పర్తి నికేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగులు, ఉద్యోగులు, పట్టభద్రుల సమస్యలపై పోరాడేది బీజేపీ పార్టీయేనన్నారు. ఇప్పటికే కేంద్ర మంత్రి బండి సంజయ్ నిరుద్యోగులపై సమస్యలపై నిరంతరంగా పోరాడారని, జైలుకు కూడా వెళ్లారని నికేష్ గుర్తు చేశారు. రాష్ట్రంలో అసమర్థ పాలన సాగుతోందని, కనీసం జీతాలు ఇవ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ సర్కార్ ఉందని ఆయన దుయ్యబట్టారు. ఉద్యోగులకు ఫించన్లను కూడా ఇవ్వడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీతో పట్టభద్రులకు ఒరిగేదేమి లేదని, వారి గొంతును శాసనమండలిలో వినిపించేది బీజేపీ పార్టీయేనని నికేష్ పేర్కొన్నారు. ఇప్పటికే నిరుద్యోగులు, ఉద్యోగులకు అర్థమైందని, వారి పక్షాన పోరాడుతున్న బీజేపీ మద్దతిచ్చేందుకు వారు సిద్ధమయ్యారన్నారు.బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి బీజేపీ పార్టీ కృషి చేస్తోందన్నారు. ఇప్పటికే పలుమార్లు అసెంబ్లీలో బీజేపీ ఎమ్మెల్యేలు ప్రభుత్వాన్ని నిలదీశారన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో మూడు ఎమ్మెల్సీ స్థానాలలో బీజేపీని గెలిపిస్తే శాసనమండలిలో సైతం సమస్యలను వినిపించేందుకు అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, ఉద్యోగులకు టైంకు జీతాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తోందని ఆయన మండిపడ్డారు. పట్టభద్రులందరూ ఏకతాటిపై నిలబడి బీజేపీ అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించాలని తిప్పర్తి నికేష్ కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏలేటి చంద్రారెడ్డి, అటికం రామచంద్రం, పుల్లెల రాము, నందికొండ సురేందర్ రెడ్డి, బోడ భాస్కర్ రెడ్డి, కూన మహేష్, క్రిష్ణమూర్తి, కాంతాల రాజిరెడ్డి, పంబాల రాజశేఖర్, అరికాంతపు అనిల్, సాయి గణేష్, బోయిని హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## జహంగీర్ పీర్ దర్గాను దర్శించుకున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్

- ప్రకాష్ గౌడ్ వెంటే ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పట్టణ బీఆర్ఎస్ నాయకుడు వావిలాల సుజీవన్



**కొత్తూరు,ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు) :** కోరుకున్న కోరికలు నెరవేరుతాయి అని, అనుకున్న పనులన్నీ సక్రమంగా జరుగుతాయని నమ్మకంతో భావించి కొత్తూరు మండల పరిధిలోగల జహంగీర్ పీర్ దర్గాను కుల మతాలకతీతంగా అందరూ దర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ ఉంటారు. అలాగే ఈరోజు ఆదివారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ కూడా పవిత్ర క్షేత్రమైన జాంగిర్ పీర్ దర్గాను దర్శించుకున్నారు. ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ వెంటే షాద్నగర్ పట్టణ బీఆర్ఎస్ నాయకుడు వావిలాల సుజీవన్ కూడా జహంగీర్ పీర్ దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దర్గాపై పూల దట్టిలు కప్పి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

## రడం ఛి" చాన్విత కేశఖండన మహోత్సవానికి మేకల నాగన్న యాదవ్



**కురవి,ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు) :** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం లో రాజోలు గ్రామపంచాయతీలో ఈరోజు జరిగిన గ్రామ మాజీ ఉపసర్పంచ్ రడం, వీరన్న - శ్వేత దంపతుల ఛి"" ల సౌ" కుమార్తె చాన్విత కు కేశఖండన మహోత్సవం నికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మేకల నాగన్న యాదవ్ పాప చిరకాలం నిండు నూరేళ్లుగా చల్లగా దేవుళ్ళ కృప ఎల్లప్పుడూ పాపపై ఉండాలని ఆ దేవుని ఆ దేవుని మనసారా కోరుకుం టూ ఆశీర్వదించడం జరిగింది. మేకల, నాగన్న యాదవ్ పగడాల,మల్లయ్య తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు పోతుల, దిలీప్ అంబటి, గోవర్ధన్ పాల్గొన్నారు

## కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి



**నెక్కొండ,ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు) :** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పనికిర శివారు లోని కొమురవెల్లి మల్లికార్జున స్వామి రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకున్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి. టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, పెండెం రామనంద్, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భక్కి అశోక్, మాజీ జడ్పీటీసీ బక్కి కవిత, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్,మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, ఏజిపి బండి శివకుమార్,గుడి పూజారి చెవ్వ బిక్షపతి, యాదవ సంఘం పెద్దమనిషి బట్టు కొమురయ్య, చంద్రుగొండ కాంగ్రెస్ నాయకులు తమిశెట్టి సాంబయ్య,సంఘనీ మధుకర్ వడ్డే సురేష్, మామిళ్ళ మల్లారెడ్డి, బక్కి కుమారస్వామి, శేఖర్, బత్తిని శ్రీధర్, నల్లపురాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుని ఆశీర్వదించిన రంజిత్ రెడ్డి



**నెక్కొండ,ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు) :** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణానికి చెందిన రామారపు రవిబివసంత దంపతుల కుమార్తె రిత్విక, వర్షిని సారీ ఫంక్షన్ కు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన పీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బక్కి అశోక్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షు డు పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు,మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన సోంటిరెడ్డి

**నెక్కొండ ,ఫిబ్రవరి 23 (తెలుగు - వెలుగు) :** నెక్కొండలోని చంద్రుగొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు దొంగరి సూర య్య నూతన గృహ నిర్మాణం చేసినారు. ఈ గృహప్రవేశానికి శుభాకాంక్షలు తెలియజేసిన పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్,నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకే శవులు, మార్కెట్ డైరెక్టర్ రావుల మైపాల్ రెడ్డి, పాల్గొన్నారు.



# నిన్న లిఫ్టులో ఇరుక్కున్న బాలుడు అర్ణవ్ మృతి



**హైదరాబాద్:** హైదరాబాద్ నగరంలో విషాద ఘటన చోటు చేసుకుంది. శుక్రవారం అపార్ట్ మెంట్ లిఫ్ట్‌లో ఇరుక్కుని తీవ్ర గాయా లపాలైన బాలుడు అర్ణవ్ (6) శని వారం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రా ణాలు కోల్పోయాడు. రెండున్నర గంట లపాటు నరకయాతన అనుభవించిన బాలుడిని బయటికి తీసి నిలోఫర్ ఆస్పత్రికి తరలించిన విషయం తెలిసిందే. అయితే, అంతర్గతంగా తీవ్ర రక్తస్రావం కావడంతో శనివారం బాలుడు మృతి చెందాడు. ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. ఆగాపురం గోడేకిఖబర్ ప్రాంతానికి చెందిన అజయ్ కుమార్ కుమారుడు అర్ణవ్.. శుక్రవారం మధ్యాహ్నం తాతతో కలిసి రెడ్‌హిల్స్ శాంతినగర్ పార్క్ ఎదురుగా ఉన్న మఫర్ కంఫర్ట్ అపార్ట్‌మెంట్ 3వ అంతస్తులో నివసిస్తున్న మేనత్త వద్దకు వెళ్లాడు. తాత చేతిలో లగేజీ ఉండటంతో బాలుడే లిఫ్ట్ గ్రిల్స్ తెరిచి ముందుగా లోపలికి వెళ్లాడు. అయితే, తాత లగేజీ పెట్టేలోపే లిఫ్టు ఒక్కసారిగా పైకి వెళుతుండటంతో భయంతో బయటికి వచ్చేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో లిఫ్టుకు, గోడు మధ్యలో బాలుడు ఇరుక్కుపోయాడు. కదిలే వీల్లేని పరిస్థితుల్లో గ్రౌండ్ ఫ్లోర్ కు మొదటి అంతస్తుకు మధ్య లిఫ్టు ఆగిపోయింది. అర్ణవ్ లిఫ్టు–గోడకు మధ్యలో నలిగిపోతూ తీవ్రంగా రోదించాడు. తన మనవడిని కాపాడాలంటూ తాత సమీపంలోని వారిని కేకలు వేసి పిలిచాడు. దీంతో అప్రమత్తమైన అపార్ట్‌మెంట్ వాసులు బాలుడిని రక్షించే ప్రయత్నం చేశారు. విద్యుత్ సరఫరాను నిలిపివేసి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులతోపాటు డీఆర్ఎఫ్, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకున్నారు. 108 అంబులెన్స్‌ను రప్పించి సహాయక చర్యలు చేపట్టారు. గ్యాస్ కట్టర్‌తో లిఫ్టు గ్రిల్స్‌ను తొలగించే ప్రయత్నం చేయడంతోపాటు బాలుడిని క్షేమంగా బయటకు తీసుకొచ్చేందుకు లిఫ్టు గోడలను బద్దలు కొట్టారు. దాదాపు 90 నిమిషాలపాటు శ్రమించి బాలుడిని బయటకు తీశారు. వెంటనే అతడ్ని నిలోఫర్ ఆస్పత్రికి తరలించారు. అయితే, నడుపు, కడుపు భాగానికి తీవ్రగాయాలు కావడంతో బాలుడు అపస్మారక స్థితిలోకి చేరాడు. బాలుడిని కాపాడేందుకు వైద్యులు తీవ్రంగా శ్రమించినప్పటికీ ఫలితం లేకపోయింది. లిఫ్ట్, గోడకు మధ్యలో నలిగిపోవడంతో అంతర్గతంగా తీవ్ర రక్తస్రావమైనట్లు వైద్యులు తెలిపారు. ఈ క్రమంలోనే శనివారం మధ్యాహ్నం అర్ణవ్ మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు.

# ఆ జిల్లాలో 7వేల కోళ్ళు మృతి..
## తెలంగాణాలో బర్డ్ ఫ్లూ భయం!

**నల్గొండ :** తెలంగాణ రాష్ట్రంలో బర్డ్ ఫ్లూ విస్తరిస్తోంది. గత కొద్దిరోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొదలైన బర్డ్ ఫ్లూ ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో కూడా కోళ్లప్రాణాలు తీస్తోంది. తాజాగా నల్గొండ జిల్లాలో బర్డ్ ఫ్లూ కలకలం రేపింది. నల్గొండ జిల్లాలో కేతపల్లి మండలం చెరుకుపల్లి గ్రామంలోని ఒక పౌల్ట్రీ ఫారంలో సుమారు 7000కోళ్లు చనిపోయాయని తెలుస్తుంది. ఒక్కసారిగా ఇన్ని కోళ్లు చనిపోవడంతో వాటికీ బర్డ్ ఫ్లూ సోకిందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.ఏడు వేల కోళ్ళు మృతి.. లబోదిబో అంటున్న పౌల్ట్రీ ఫారం యజమానికోళ్ల ఫారం యజమానులు చనిపోయిన కోళ్లను జేసీబీ సహాయంతో పూడిక తీసి మట్టిలో పూడ్చిపెట్టారు. గత కొన్ని రోజులుగా వ్యాధికి గురైన ఈ కోళ్లకు చికిత్స అందించడం కోసం వారు హైదరాబాద్ నుంచి వైద్యులను పిలిపించి ప్రయత్నం చేసినప్పటికీ కోళ్లను మాత్రం కాపాడుకోలేకపోయారు. మూడు లక్షల రూపాయలు ఖర్చు చేసి వాటిని కాపాడే ప్రయత్నం చేసిన సదరు పౌల్ట్రీ ఫారం యజమాని ఒక్కసారిగా ఏడు వేల కోళ్లు మృతి చెందడంతో లబోదిబోవ ంటున్నాడ ు.జీవనోపాధి పోయిందని, ఆదుకోవాలని విజ్ఞప్తిఅయితే కోళ్లు ఎందుకు చనిపోయాయి అన్న విషయం వైద్యం అందించిన డాక్టర్లు కూడా తనకు చెప్పలేదని పౌల్ట్రీ నిర్వాహ



కుడు చెబుతున్నారు. ఎంతో కాలం కష్టపడి పెంచిన కోళ్లు చనిపోవడంతో ఒక తీవ్ర నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం, ప్రీమియం సంస్థలు తమను కాపాడాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఒక్కసారిగా పౌల్ట్రీ ఫారం లోని కోళ్ళన్నీ చనిపోవడంతో తమ జీవనోపాధి అస్తవ్యస్తం అయిందని ఆయన లబోదిబోమంటున్నారు.నల్గొండ జిల్లాలో 7000 కోళ్లు మృతి ఎఫెక్ట్.. జనాల్లో భయంఇక నల్గొండ జిల్లాలో ఒకసారిగా 7000 కోళ్లు మృతి చెందడంతో ప్రజలు చికెన్ షాపుల వంక చూడాలంటేనే భయపడుతున్నారు. ఇదిలా ఉంటే తెలంగాణ రాష్ట్రంలో బర్డ్ ఫ్లూ వ్యాప్తిని అరికట్టడానికి వెటర్నరీ వైద్యుల బృందం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఇక తెలంగాణ ప్రభుత్వం ప్రస్తుతం అప్రమత్తమై తెలంగాణ వ్యాప్తంగా 24 చెక్ పోస్టులను ఏర్పాటు చేసింది.ఏపీ కోళ్ళ వాహనాలు వెనక్కుమరోవైపు బర్డ్ ఫ్లూ కేసుల నేపథ్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా కోదాడ, వాడపల్లి, నాగార్జునసాగర్ వద్ద పశు వైద్య సిబ్బంది మరియు పోలీసు శాఖల ఆధ్వర్యంలో చెక్ పోస్ట్ లను ఏర్పాటుచేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి వస్తున్న కోళ్ల వాహనాలను తిరిగి పంపిస్తున్నారు. ఇక మరోవైపు రాష్ట్ర వ్యాప్తంగా పశు వైద్య సిబ్బంది బృందాలుగా జిల్లాలలో బర్డ్ ఫ్లూ కంట్రోల్ పై దృష్టి పెట్టారు.

# కుప్పకూలిన శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగం వాల్, సొరంగం పనులలో 50మంది కార్మికులు!

**శ్రీశైలం:** శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం పనులలో ఈరోజు ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఐదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత తిరిగి ఇటీవల కాలంలో పనులను ప్రారంభించిన శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం పనులలో నేడు చోటు చేసుకున్న ప్రమాదంలో కార్మికులు సొరంగంలో చిక్కుకుపోయారు. సొరంగంలో పనిచేస్తున్న కార్మికుల మీద సొరంగం మార్గం వద్ద ఉన్న రిటైన్ వాల్ ఒక్కసారిగా కుప్పకూలడంతో కూలీలు టన్నెల్లో చిక్కుకుపోయారు.శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం పనులలో కుప్పకూలిన రిటైన్ వాల్ ఈ దుర్ఘటనలో పలువురు కూలీలకు గాయాలు కాగా మరి కొంత మంది సిబ్బంది సొరంగంలోనే ఇరుక్కుపోయారు.నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట సమీపంలో ఎస్ ఎల్ బి సి ఎడమ సొరంగం 14 వ కిలోమీటర్ల వద్ద ఈ ఘోర ప్రమాదం చోటుచేసుకుంది .రిటైన్ వాల్ కుప్పకూలడంతో సొరంగ మార్గం వద్ద సుమారు మూడు కిలోమీటర్ల మేర పైకప్పు కుంగింది. ప్రమాద సమయంలో సొరంగంలో 50 మంది కార్మికులుఈ ప్రమాదం జరిగిన సమయం 50




మంది కార్మికులు ఉన్నట్లుగా తెలు స్తుంది. ప్రస్తుతం అధికారులు అక్కడ సహాయ చర్యలు చేపట్టారు. ప్రమాద స్థలాన్ని పరిశీలిస్తున్నారు. నల్గొండ జిల్లాకు సాగునీటిని తాగు నీటిని అం దించడం కోసం శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం ప్రాజెక్టును రూపొం దించారు. శ్రీశైలం జలాశయం నుండి నల్గొండ జిల్లాకు 30 టీఎంసీల నీటిని తరలించాలి అన్నది ఈ ప్రాజెక్టు యొక్క ముఖ్య ఉద్దేశం.గతంలో వైఎస్సార్ హయాంలో పరిపాలనా అనుమతులుగతంలో ఈ ప్రాజెక్టుకు వైఎస్ఆర్ ప్రభుత్వం 2200 కోట్ల రూపాయలతో పరిపాలన అనుమతులను ఇచ్చింది. 1925 కోట్ల రూపాయలతో దీనిని 60 నెలలలో పూర్తి చేయాలని ఓ నిర్మాణ సంస్థకు పనులకు కూడా ఒప్పుకుంది. అయితే గతంలో టన్నెల్ బోరింగ్ మిషన్ తో సొరంగం తవ్వకం చేపట్టగా సాంకేతిక సమస్యలు. వరద సమస్యలు వచ్చి పనులు ఆగుతూ వచ్చాయి.చాలా కాలం తర్వాత పనులు ప్రారంభం .. కానీ ప్రమాదంఅ తర్వాత నిధుల కేటాయింపు జరగకపోవడం, టన్నెల్ బోరింగ్ మిషన్ మరమ్మతులకు గురవడం వంటి కారణాలతో ప్రాజెక్టు పనులు మూలనపడ్డాయి. 2019 డిసెంబర్ నుంచి ఇంతకాలం వరకు ప్రాజెక్టు పనులు కొనసాగలేదు. అయితే ఇటీవల నల్గొండ మంత్రుల చొరవతో సొరంగం పనులు ఈ మధ్యనే మళ్లీ ప్రారంభమయ్యాయి. ఇక ఈ సమయంలోనే మరొక ఘోర ప్రమాదం చోటు చేసుకోవడం గమనార్హం.

# విరిగిన సీట్లో కూర్చోబెడుతారా? ఎయిర్ ఇండియాపై కేంద్రమంత్రి ఆగ్రహం

**భోపాల్ :** నకేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తాజాగా తనకు కలిగిన అసౌకర్యంపై నిలదీశారు. ఎయిర్ ఇండియా సేవలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. భోపాల్ నుంచి ఢిల్లీకి విమానంలో ప్రయాణించే సమయంలో తనకు విరిగిపోయిన సీటును కేటాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా స్పందించిన ఆయన, ప్రయా ణికులకు తగిన సౌకర్యాలు కల్పించకుండా, విరిగిన సీట్లు కేటాయించడం మోస మేనని విమర్శించారు.- విమాన ప్రయా ణంలో అసౌకర్య ంకేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఎయిర్ ఇండియా విమానంలో ఎక్కిన వెంటనే తాను బుక్ చేసుకున్న సీటు విరిగి ఉందని గుర్తించారు. సిబ్బందిని ప్రశ్నించగా, యాజమాన్యం ఈ సీటును విక్రయించకూడదని ఆలస్యంగా నిర్ణయం తీసుకుందని తెలిపారు. అంతేకాకుండా విమానంలో మరికొన్ని సీట్ల పరిస్థితి కూడా ఇలాగే ఉందని సిబ్బంది వెల్లడించారు. అయితే, తోటి ప్రయాణికులు తమ సీట్లలో కూర్చోవాలని ఆఫర్ చేసినా, వారికి అసౌకర్యం కలిగించకూడదనే ఉద్దేశంతో తాను విరిగిన సీటు లోనే గంటన్నర ప్రయాణించానని కేంద్రమంత్రి తెలిపారు.
- ఎయిర్ ఇండియాపై విమర్శలుప్రయాణికుల నుండి పూర్తి




ఛార్జీలు వసూలు చేసి, అసౌకర్యమైన సీట్లు కేటాయించడం సరైన విధానం కాదని కేంద్రమంత్రి మండిపడ్డారు. ఎయిర్ ఇండియా నిర్వహణను టాటా గ్రూప్ తీసుకున్న తర్వాత సేవలు మెరుగుపడతాయని భావించినప్పటికీ, ఇది అపోహగానే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో అయినా ఎయిర్ ఇండియా ప్రయాణికుల కోసం తగిన చర్యలు తీసుకుంటుందా, లేక వ్యాపార లాభాల కోసమే పరిమితం అవుతుందా అని ప్రశ్నించారు.- ఎయిర్ ఇండియా స్పందనకేంద్రమంత్రికి కలిగిన అసౌకర్యానికి ఎయిర్ ఇండియా క్షమాపణలు చెప్పింది. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకుంటామని సంస్థ ప్రకటించింది.- ఎయిర్ ఇండియా చరిత్ర ఇదీ1932లో టాటా గ్రూప్ టాటా ఎయిర్ సర్వీసెస్ పేరుతో ఎయిర్ ఇండియాను స్థాపించింది. అయితే, స్వాతంత్ర్యం వచ్చాక 1953లో ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఈ సంస్థను జాతీయాకరించారు. 69 సంవత్సరాల పాటు ప్రభుత్వ యాజమాన్యంలో కొనసాగిన ఎయిర్ ఇండియా 2022లో మళ్లీ టాటా గ్రూప్‌కు అధికారికంగా అప్పగించబడింది. అయితే, ఈ సంస్థ ఆధునీకరణలో ఇంకా కొన్ని సమస్యలు ఎదురవుతున్నట్లు తాజా సంఘటనలు సూచిస్తున్నాయి.ఒకే కేంద్రమంత్రి స్వయంగా విమానయాన సంస్థపై విమర్శలు చేయడం, ప్రజలకు అందే సేవల నాణ్యతపై ప్రధానమైన ప్రశ్నలను లేవనెత్తింది. ఎయిర్ ఇండియా ఈ అంశాన్ని ఎంతవరకు చేసుకుంటుందో చూడాలి

# ఫాల్కన్ స్కాంలో 19మందిపై ఈడీ కేసులు.. సంచలన విషయాలు వెలుగులోకి




**హైదరాబాద్ :** దేశంలో మనీ మోసాలు ఎక్కువయ్యాయి. రోజుకు వందల్లో డబ్బుకు సంబంధించిన మోసాలు బయటకు వస్తున్నాయి. దేశంలో చాలా మంది ఈజీ మనీకి అలవాటు పడటం.. తొందరగా సంపన్నులం అయిపోవాలన్న అత్యాశతో మోసగాళ్ల చేతిలో పడి లక్షలు పోగొట్టుకుంటున్నారు. అమాయ కుల అత్యాశను సొమ్ము చేసుకోవడానికి దొంగ సంస్థలు వెలుస్తు న్నాయి. జనాల నుంచి కోట్లకు కోట్లు దండుకుని బోర్డు తిప్పేస్తు న్నాయి. అలాంటిదే ఫాల్కన్ స్కాం. ఈ స్కాం నిందితులపై తాజాగా ఈడీ కేసులు నమోదు చేసింది.ఫాల్కన్ ఇన్వాయిస్ డిస్కౌంట్ పేరుతో వేలమందిని మోసం చేసిన కేసులు ఈడీ దర్యాప్తు వేగవంతం చేసింది. దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఫాల్కన్ క్యాపిటల్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థపై ఎన్ ఫోర్స్ మెంట్ కేసు ఇన్ ఫార్మేషన్ రిపోర్ట్ నమోదు చేసింది. హైదరాబాద్ మహా నగరంలోని హైటెక్ సిటీ హుడా ఎన్ క్లేవ్ కేంద్రంగా ఫాల్కన్ సంస్థ ఇన్వాయిస్ డిస్కౌంట్ల పేరుతో భారీగా లాభాలు వస్తాయని చెప్పి దాదాపు రూ.1,700 కోట్ల మేర వసూలు చేసినట్టు తేలింది. ఈ సంస్థ నిర్వాహకులు దుబాయ్, మలేషియా సహా మొత్తం 14 షెల్ కంపెనీలకు రూ.850 కోట్లు మళ్లించినట్టు సైబరాబాద్ ఎకనామిక్ అఫెన్సివ్ వింగ్ నిర్ధారించింది.ఈ కేసులో మొత్తం 19 మందిపై ఈడీ కేసులు నమోదు చేశారు. ఫాల్కన్ క్యాపిటల్ ప్రొటెక్షన్ ఫోర్స్ వైస్ చైర్మన్ పవన్ కుమార్, డైరెక్టర్ కావ్య, ఎగ్జిక్యూటివ్ మేనేజర్ అనంతను అధికారులు ఇప్పటికే అరెస్ట్ చేశారు. ప్రధాన నిందితులైన ఫాల్కన్ డైరెక్టర్ అమర్ దీప్ కుమార్, సీవోవో ఆర్యన్ సింగ్, సీఈవో యోగేంద్ర సింగ్ దుబాయ్ కి పరారైనట్టు తెలుస్తోంది. విచారణలో భాగంగానే విదేశాల్లో ఉన్న ఫాల్కన్ షెల్ కంపెనీలకు క్రిప్టో కరెన్సీ హవాలా రూపంలో మళ్లించిన నిధుల వివరాలను ఈడీ అధికారులు సేకరిస్తున్నారు.ఇన్వాయిస్ డిస్కౌంట్స్ ఆఫర్ పేరుతో నాలుగేళ్లుగా ఫాల్కన్ క్యాపిటల్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రాష్ట్ర వ్యాప్తంగా 6,979 మంది డిపాజిటర్ల నుంచి 1700 కోట్లు వసూలు చేసినట్టుగా ఇప్పటికే తేలింది. అయితే తమ కంపెనీలో పెట్టుబడులు పెడితే..ఏడాదికి 11 నుంచి 22 శాతం రిటర్న్ ఇస్తామని అందరికీ మాయమాటలు చెప్పి.. నమ్మించి నట్టేట ముంచేశారు. దర్యాప్తులో భాగంగా కేసుకు సంబంధం ఉన్న వ్యక్తుల ఇళ్లలో రెండు లేదా మూడు రోజుల్లో ఈడీ సోదాలు చేపట్టనున్నట్టుగా తెలుస్తోంది. ఈ స్కాంలో ప్రధాన సూత్రధారులు అమన్ దీప్ కుమార్(ఎండీ), ఆర్యన్ సింగ్(సీ వోవో), యోగేంద్ర సింగ్(సీఈవో) విదేశాల్లో జల్సాలకు, విలాసవ ంతమైన జీవితం కోసం ఏకంగా ఓ చార్టెడ్ విమానాన్ని కొను గోలు చేసినట్టు అధి .కారులు గుర్తించారు. అమాయకుల నుంచి కొల్లగొట్టిన డబ్బు నుంచే కోట్లు పెట్టి విమానాన్ని కొన్నట్లు అధి.కారులు చెప్పారు. వీరిపై లుకౌట్ కేసులు నమోదు చేసినట్టు చెపారు.

# తిరుపతి ఎంపీపై దాడి మానవ హక్కుల కమిషన్ ఆగ్రహం

**తిరుపతి :** తిరుపతి ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, మేయర్ డాక్టర్ శిరీషపై జరిగిన దాడి విషయంలో తిరుపతి పోలీసులు అనుసరించిన విధానంపై జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఎన్నిక సందర్భంగా రౌడీ మూకలు తమపై దాడి చేశాయని, నిందితుల పేర్లతో సహా తాము ఫిర్యాదు చేస్తే గుర్తు తెలియని వ్యక్తులు అంటూ పోలీసులు కేసు నమోదు చేయడంపై ఎంపీ గురుమూర్తి ఎన్ హెచ్ఆర్సీకి ఫిర్యాదు చేశారు. దాడి ఘటనపై వీడియో సాక్ష్యాధారాలు ఉన్నాయని, అయిన ప్పటికీ పోలీసులు నిందితులను రక్షించేలా వ్యవహరిస్తున్నారని ఎంపీ ఫిర్యాదుతో కమిషన్ సీరియస్ అయింది. ఈ సంఘటనపై నెల రోజుల్లోగా నివేదిక ఇవ్వాలంటూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితోపాటు డీజీపీని ఆదేశించింది.
అత్యున్నత చట్టసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న తనతోపాటు ఇతర ప్రజాప్రతినిధులు ఓటింగుకు వెళుతుండగా, అధికార పార్టీకి చెందిన కొందరు దాడి చేశారని, తమను గాయపరిచారని ఎంపీ గురుమూర్తి ఫిర్యాదు చేశారు. తమ హక్కులకు భంగం కలిగించారంటూ హక్కుల కమిషన్ ను ఆయన సంప్రదించారు.




దాడి సమయంలో టీవీ చానళ్లలో ప్రసారమైన వీడియోలను సమర్పించారు. అంతేకాకుండా ఈ దాడికి తిరుపతి పోలీసు కమిషనర్, ఎన్నికల అధికారిగా వ్యవహరించిన జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల ప్రమేయం ఉన్నట్లు వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు.కొద్దిరోజుల క్రితం తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పదవికి ఉప ఎన్నిక జరిగిన విషయం తెలిసిందే. వైసీపీ నేత భూమన అభియన్ రెడ్డి రాజీనామాతో ఈ పోస్టు ఖాళీ అయింది. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్పొరేషనులో మెజార్టీ కార్పొరేటర్లను గెలుచుకున్న వైసీపీ.. మేయర్ తోపాటు రెండు డిప్యూటీ మేయర్ పదవులను గెలుచుకుంది. అయితే అసెంబ్లీ ఎన్నికల తర్వాత వైసీపీ కార్పొరేటర్లు జంపింగులతో బలాబలాల్లో మార్పు వచ్చింది. అయితే తమ పార్టీ నుంచి గెలిచి టీడీపీకి మద్దతు చెప్పడంపై వైసీపీ నేతలు కొందరు కార్పొరేటర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు.టీడీపీకి బలం లేకపోయినా తమ కార్పొరేటర్లను సభకు హాజరుకాకుండా చేసి డిప్యూటీ మేయర్ పదవిని గెలుచుకోవాలని చూస్తోందని అప్పట్లో ఆరోపించారు. ఇక అధికార పక్షం కూడా ఈ ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది.
రెండు పార్టీలు తగ్గేదేలే అన్నట్లు దూకుడు చూపడం వివాదానికి దారితీసింది. అయితే అధికార పార్టీ నేతలు తమ పట్ల దురుసుగా ప్రవర్తించారని పోలీసులకు ఫిర్యాదు
చేయడంతోపాటు మానవ హక్కుల కమిషన్ ను ఆశ్రయించడం చర్చనీయాంశమవుతోంది. ఈ విషయంలో ఎన్ హెచ్ఆర్సీ జోక్యం చేసుకోవడంతో పోలీసులు ఇప్పుడెలా స్పందిస్తారనేది ఆసక్తి రేపుతోంది.

# చీల్చేశా..నన్ను తేలిగ్గా తీస్కోవద్దు..ఫడణవీస్ గడ్డపై తొడగొట్టిన శిందే!



**మహారాష్ట్ర :** ఎంతో క్లిష్ట పరిస్థితుల మధ్య కొలువుదీరిన మహారాష్ట్ర ప్రభుత్వంలో అంతా సవ్యంగా ఏమీ లేదా..? సీఎం పదవి దక్కనందుకు ఏక్ నాథ్ శిందే చిందులు తొక్కుతున్నారా..? శివసేనను చీల్చి తానేం చేశానో చెబుతూ హెచ్చరికలు పంపుతున్నారా? వీటన్నిటికీ ఔననే సమాధానమే వస్తోంది. మహారాష్ట్ర స్థానిక ఎన్నికల ముంగిట మహాయుతి కూటమిలో విభేదాలు ఉన్నట్లుగా జరుగుతున్న సమయంలో శివసేన అధ్యక్షుడు, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్ నాథ్ శిందే 'నన్ను తేలికగా తీసుకోకండి' అంటూ హెచ్చరికలతో కూడిన సూచనలు చేయడం కలకలం రేపుతోంది. శుక్రవారం నాగపూర్ లో శిందే విలేకరులతో మాట్లాడారు. 'నేను ఓ సాధారణ కార్యకర్తను. బాబాసాహెబ్ (బాల్ థాక్రే) అడుగుజాడల్లో నడిచిన వ్యక్తిని. అందరూ దీన్ని అర్థం చేసుకోవాలి. 2022లో నన్ను తేలిగ్గా తీసుకున్నారు. కానీ, అప్పటి ప్రభుత్వాన్ని పడగొట్టా' అంటూ శిందే వ్యాఖ్యానించారు. కాగా, నాగపూర్ ప్రాంతం మహారాష్ట్ర సీఎం సొంత దేవేంద్ర ఫడణవీస్ సొంత ప్రాంతం. అక్కడే శిందే ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. అనంతరం శిందే తన వ్యాఖ్యలు కొనసాగిస్తూ.. డబుల్ ఇంజిన్ సర్కారు (తన ప్రభుత్వం) పూర్తివేగంతో పనిచేస్తోందని చెబుతూ.. ఎన్నికల్లో 200 పైగా స్థానాల్లో గెలుస్తామని తాను, ఫడణవీస్ చెప్పామన్నారు. అందుకుతగ్గట్లే 232 సీట్లలో గెలిచామని పేర్కొన్నారు. దీన్ని ఉదాహరిస్తూ 'నన్ను తేలికగా తీసుకోవద్దు. అర్థం చేసుకునే వారికి ఈ సూచన సరిపోతుంది' అని వ్యాఖ్యానించారు.బీజేపీ, ఎన్సీపీ (అజిత్ పవార్), శివసేన (శిందే)లతో కూడిన మహాయుతి ప్రభుత్వంలో కొంతకాలంగా విభేదాలు ముదిరినట్లు కథనాలు వస్తున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్దుబాటు గురించి కూడా కుమ్ములాటలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో శిందేకు, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ తో విభేదాలు తలెత్తాయన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అందుకనే శిందే వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. శిందే మాటలను బట్టి చూస్తే అవసరమైతే తాను ఎంతకైనా తెగిస్తాననే సంకేతం ఇచ్చినట్లుంది. అయితే, మహారాష్ట్రలో బీజేపీకి సాధారణ మెజారిటీకి కాస్త తక్కువగా ఎమ్మెల్యేలు ఉన్నారు. ఎలాగూ ఎన్సీపీ (అజిత్ పవార్) మద్దతు ఉంది. కాబట్టి శిందే ఏమీ చేయలేక పోవచ్చు. అవసరమైతే శిందే పార్టీనే బీజేపీ చీల్చే చాన్సుంది.

సోమవారం,
24 ఫిబ్రవరి 2025

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# నిజమా? అబద్ధామా? గ్రూప్-2పై క్లారిటీ ఇదే...



**హైదరాబాద్:**గ్రూప్-2 పరీక్షలు వాయిదా అంటూ కొందరు.. లేదు లేదు యథా యథంగా పరీక్ష జరుగుతుందని మరికొందరు ప్రచారం చేస్తుండటంతో గ్రూప్-2 పరీక్షలపై తీవ్ర గందరగోళం కొనసాగుతోంది. ప్రధాన పత్రికల్లో కూడా ఈ అంశంపై భిన్నమైన కథనాలు, వార్తలు వెలువడుతుండటం మరింత అయోమయానికి గురిచేస్తోందని అంటున్నారు. ఫిబ్రవరి 23 ఆదివారం గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష నిర్వహించాల్సివుంది. మరో 24 గంటల్లో పరీక్ష జరుగుతుందనగా, పరీక్ష వాయిదా అంటూ తొలుత విస్తృత ప్రచారం జరిగింది. అయితే ఈ ప్రచారాన్ని ఖండిస్తూ పరీక్షలు యథాతథం జరుగుతాయని మరో ప్రకటన ప్రచారంలోకి వచ్చింది. అయితే ఏపీపీఎస్సీ అధికారిక ట్విటర్ అకౌంట్ లో ఈ విషయమై ఎలాంటి సమాచారం లేకపోయినా, ఏపీపీఎస్సీ అధికారిక వైబ్ సైట్ లో మాత్రం పరీక్షలు యథాతథంగా జరుగుతాయని స్పష్టమైన ప్రకటన చేసింది.పరీక్ష వాయిదా అంటూ ప్రచారం జరుగుతున్న సమయంలో ఏపీపీఎస్సీ ఆగమేఘాలపై స్పందిదింది. తప్పుడు ప్రచారాన్ని ఖండించడమే కాకుండా, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసిన సోషల్ మీడియాపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని ఏపీపీఎస్సీ కార్యదర్శి ఓ ప్రకటన విడుదల చేశారు. వాస్తవానికి పరీక్షలను వాయిదా వేయాలని చాలా మంది అభ్యర్థులు కోరుతున్నారు. రోస్టర్ విధానంలో మార్పులు చేయలంటూ కొద్ది రోజులుగా ఆందోళనలు చేస్తున్నారు. ఈ విషయంపై అభ్యర్థులు హైకోర్టుకు వెళ్లగా, పరీక్షలను నిలిపివేయడానికి నిరాకరిస్తూ సింగిల్ జడ్జి ధర్మాసనం మధ్యాంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో అభ్యర్థులు పెద్ద ఎత్తున నిరసనలకు దిగారు. 2023 డిసెంబర్ 7న జారీ చేసిన ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ సుప్రీం తీర్పు, ఏపీ ప్రభుత్వ జీవో 77కి విరుద్ధంగా ఉందని అభ్యర్థులు వాదిస్తున్నారు.సింగిల్ జడ్జి ఆదేశాలపై స్టే విధించాలని కోరుతూ అభ్యర్థులు మరోసారి హైకోర్టును అభ్యర్థించారు. అయితే గ్రూప్-2 మెయిన్స్ పరీక్ష అనంతరం అభ్యర్థుల నుంచి మరోసారా పోస్టుల ప్రాధాన్యతలు తీసుకుంటారని ఏపీపీఎస్సీ తెలిపింది. ఉద్యోగాలకు ఎంపికైన వారి జాబితా రూపొందించే ముందు దీనికి సంబంధించిన ప్రక్రియ చేపడతామని తెలిపింది. పోస్టులు, జోన్ లపై అభ్యర్థులు ప్రాధాన్యతలు ఇవ్వాల్సివుంటుందని స్పష్టం చేసింది. ఈ విషయంలో అభ్యర్థులకు న్యాయం చేస్తామని గతంలో మంత్రి నారా లోకేశ్ కూడా హామీ ఇచ్చారు.

# లేఅవుట్ లో కాల్చిన శవం...
# తప్పుడు పనికి భార్యభర్తల పరిష్కారం!



**ఆంధ్రప్రదేశ్ :**ఈ నెల తొమ్మిదో తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లిన అప్పన్నదొర అనే వ్యక్తి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో.. అతని కుమారుడు దుర్గాప్రసాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ క్రమంలో ఈ నెల 19న ఓ లేఅవుట్ లో శవాన్ని కాల్చిన ఆనవాళ్లు కనిపించాయి. అది తన తండ్రిదేనని కుమారుడు గుర్తించాడు. ఈ సమయంలో ఓ షాకింగ్ విషయం తెరపైకి వచ్చింది.అవును... తన తండ్రి కనిపించడం లేదని కుమారుడు చేసిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులకు ఓ లేఅవుట్ లో శవాన్ని కాల్చిన ఆనవాళ్లు కనిపించాయి. అక్కడ లభించిన కొన్ని వస్తువుల ఆధారంగా అది తన తండ్రిదేనని కుమారుడు గుర్తించాడు. కూపీలాగితే ఓ షాకింగ్ విషయం తెరపైకి వచ్చింది. ఆ వివరాలేమిటనేది ఇప్పుడు చూద్దామ్! పెందుర్తి లోని బీసీ కాలనీకి చెందిన అప్పన్నదొర అనే వ్యక్తి ఊరూరా తిరుగుతూ పూజలు చేస్తుంటాడు. ఈ సమయంలో నేరెళ్లవలస ప్రాంతానికి చెందిన చిన్నారావు దంపతులు ఇటీవల ఎల్వీ పాలెంలో కొత్తగా అద్దెకు వచ్చారు. ఈ సమయంలో.. ఆ ఇంటి సమీపంలోని టీ షాపు యజమాని తిరుపతమ్మతో వారికి పరిచయం ఏర్పడింది.అయితే.. ఆ టీ షాపుకు ప్రతీ మంగళ, ఆదివారాల్లో అప్పన్న దొర వెళ్తుండేవాడు. ఈ సమయంలో.. అతడు సమస్యల నుంచి ఉపశమనం కోసం పుజలు చేస్తుంటాడని తిరుపతమ్మ ద్వారా చిన్నారావు భార్య మౌనిక తెలుసుకుంది. అనంతరం అప్పన్న దొరను సంప్రదించింది. దీంతో.. మీకు నాగ దోషం ఉందని అప్పన్నదొర చెప్పాడు. అనంతరం దాని విరుగుడుకు తాను పూజలు చేస్తానని చెప్పి చిన్నారావు ఇంటికి వెళ్లాడు. ఈ సమయంలో ఆమె పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో పాటు ఆమెను బలవంతంగా లోబరుచుకున్నాడట అప్పన్న. అనంతరం.. ఈ విషయాన్ని ఎవరికైనా చెబితే.. తనకున్న శక్తులతో నాశనం చేస్తానని బెదిరించాడట.దీంతో... తీవ్ర ఆందోళన చెందిన మౌనిక.. జరిగిన విషయాన్ని తన భర్త చిన్నారావుకు చెప్పింది. దీంతో... తీవ్ర కోపోద్రిక్తుడైన చిన్నారావు.. అప్పన్నను హత్య చేసేందుకు ప్లాన్ చేశాడు. దానికోసం ఓ బటన్ నైఫ్ కూడా సిద్ధం చేసుకున్నాడు. ఇక ప్లాన్ లో భాగంగా... తన తల్లికి ఆరోగ్యం బాగాలేదని.. పూజ చేయాలని అప్పన్నకు కాల్ చేశాడు చిన్నారావు.దీంతో... ఈ నెల 9న తన వద్దకు వచ్చిన అప్పన్నదొరను బైక్ పై ఎక్కించుకుని.. ఉప్పాడలో ఉన్న తన తల్లి వద్దకు అని చెప్పి బయలుదేరాడు చిన్నారావు. ఈ సమయంలో గ్రావెల్ దారిలో తీసుకెళ్తూ మార్గమధ్యలో గంభీరం గెడ్డ సమీపంలో ఉన్న ఓ ప్రైవేటు లేఅవుట్ లోని షెడ్డు వద్దకు తీసుకెళ్లి అప్పన్నను కత్తితో పొడిచి హత్య చేశాడు చిన్నారావు.ఈ విషయాన్ని పద్మనాభం సర్కిల్ ఇనిస్పెక్టర్ వాసు నాయుడు వెల్లడించారు. ఇలా అప్పన్నను హతమార్చే క్రమంలో చిన్నారావు వేలికి గాయమవ్వడంతో.. అతడు నేరుగా కేజీహెచ్ కు వెళ్లి చికిత్స పొందాడు. తిరిగి మంగళవారం తెల్లవారుజామున తన భార్యతో కలిసి పెట్రోల్ తీసుకుని అప్పన్న మృతదేహం వద్దకు వెళ్లాడు.ఈ సమయంలో అప్పన్నదొర మృతదేహంపై పెట్రోల్ పోసి నిప్పటించారు చిన్నారావు దంపతులు. అనంతరం అక్కడ నుంచి వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో.. దంపతులిద్దరినీ అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారించే సరికి ఈ అసలు విషయం వెలుగులోకి వచ్చిందని సీఐ తెలిపారు. వీరిరువురినీ రిమాండ్ కు తరలించారు.

# 20 నెలలుగా శాఖనే లేని మంత్రి..
# ఇదేం విడ్డూరం సామీ!

**పంజాబ్:**పంజాబ్ లో ముక్కున వేలేసుకునే ఓ సంఘటన చోటుచేసుకుంది. అసలు శాఖనే లేకుండా 20 నెలలుగా ఓ మంత్రిని ఆ స్థానంలో కూర్చుండబెట్టారు. వింత ఏంటంటే.. ఆ మంత్రి ఆ శాఖలోకి కనీసం తొంగి చూడలేదు. ఉందా? అని కూడా వెళ్లి సమీక్షలు చేయలేదు. ఇలా పంజాబ్ ప్రభుత్వంలో ఓ మంత్రి ఎంత డమ్మీగా వ్యవహారించారా? అన్న విషయం ఆఖరుకు వాళ్లే గుర్తు పెట్టి నాలుక కరుచుకున్నారు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నారు. కానీ విషయం బయటకు పొక్కి నవ్వుల పాలయ్యారు.ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు, పంజాబ్ క్యాబినెట్ మంత్రి కుల్దీప్ సింగ్ ధాలి వాల్ కు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశాక.. రెండు శాఖలను కేటాయించారు. కానీ సమస్య ఏమిటంటే, వాటిలో ఒకటి అసలు లేదని తేలింది. ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ప్రభుత్వం దీనిని గుర్తించడానికి , అధికారికంగా సవరణలు చేయడానికి దాదాపు 20 నెలలు పట్టింది.పంజాబ్ ప్రభుత్వం మంత్రి కుల్దీప్ సింగ్ ధాలి వాల్ కు కేటాయించిన పరిపాలనా సంస్కరణల శాఖ "అస్థిత్వంలో లేదని" ప్రభుత్వం అంగీకరించింది. ధాలి వాల్ ఇప్పుడు కేవలం ఎన్నారై వ్యవహారాల శాఖను మాత్రమే నిర్వహిస్తారు. మొదట్లో




ఆయనకు వ్యవసాయ, రైతుల సంక్షేమ శాఖ బాధ్యతలు అప్పగించారు. కానీ 2023 మేలో జరిగిన క్యాబినెట్ పునర్వ్య వస్థీకరణలో ఆ బాధ్యతలు తొలగించబడ్డాయి. అనంతరం ఆయనకు ఎన్నారై వ్యవహారాల శాఖతోపాటు పరిపాలనా సంస్కరణల శాఖ బాధ్యతలను అప్పగించారు.2024 సెప్టెం బర్‌లో మరోసారి క్యాబినెట్ మార్పుల సమయంలో కూడా ధాలి వాల్ కు ఈ రెండు శాఖలను కొనసాగించారు. అయితే, పరిపాలనా సంస్కరణల శాఖ అసలు లేనిదని ఇప్పుడే బయటపడింది.ఈ అంశంపై భారతీయ జనతా పార్టీ పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించింది. దాదాపు రెండు సంవత్సరాల పాటు లేని శాఖను ఒక మంత్రి ఎలా నడిపారని ప్రశ్నించింది. "ఆప్ పంజాబ్ పాలనను ఓ వాడివేడి జోకుగా మార్చేసింది! 20 నెలల పాటు ఆప్ మంత్రి లేని శాఖను నడిపారు! దాదాపు 20 నెలల పాటు ముఖ్యమంత్రి కూడా ఒక మంత్రి లేనిపోనిది శాఖను నడిపిస్తున్నాడనే విషయం గ్రహించలేకపోయారు," అని బీజేపీ ప్రతినిధి ప్రదీప్ భండారి విమర్శించారు."ఒక లేని శాఖలో 20 నెలలపాటు పని చేయడం ద్వారా పంజాబ్ ప్రభుత్వంలో ఎంతటి గందరగోళం ఉందో ఊహించవచ్చు. అర్వింద్ కేజ్రీవాల్ ఓ మోసగాడు, అతన్ని ప్రజా జీవితంలో నుండి నిషేధించాలి" అని బీజేపీ నేత అమిత్ మాల్వీయ ట్వీట్ చేశారు.అమెరికా అక్రమ భారతీయ వలసదారులను వెనక్కి పంపడం ప్రారంభించినప్పటి నుండి, ఫిబ్రవరి 5న అమృతసర్‌కు అమెరికా నుంచి వచ్చిన అక్రమ వలసదారులను స్వీకరించాల్సిన పరిస్థితుల్లో ఎన్నారై వ్యవహారాల శాఖ మంత్రి ధాలి వాల్ వార్తల్లో నిలుస్తున్నారు.

# ఆ 22 మంది భారత జాలర్లకు గుడ్ న్యూస్!

**పాకిస్థాన్ :**ప్రస్తుతం భారతదేశానికి చెందిన సుమారు 180 మంది మత్స్యకారుల శిక్షా కాలం పూర్తైనప్పటికీ.. పాకిస్థాన్ జైళ్లలోనే మగ్గుతున్నారనే విషయం తీవ్ర కలకలం రేపుతోన్న సంగతి తెలిసిందే. వారి విడుదలకు పాక్ అధికారులు పలు కారణాలతో ఆలస్యం చేస్తూ వస్తున్నారని అంటున్నారు. ఈ సమయంలో ఓ ఆసక్తికర విషయం తెరపైకి వచ్చింది!అవును... శిక్షాకాలం పూర్తైనప్పటికీ పాకిస్థాన్ జైల్లోనే మగ్గుతున్న భారతీయ మత్స్యకారుల విషయం ఇటీవల తెరపైకి వచ్చి తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో... పాకిస్థాన్ జైలు నుంచి 22 మంది మత్స్యకారులు విడుదలయ్యారు. వారి శిక్షాకాలం పూర్తవ్వడంతో కరాచీలోని మాలిర్ జైలు నుంచి బయటకువచ్చారని తెలుస్తోంది.వీరందరినీ ఈ రోజు (శనివారం - ఫిబ్రవరి 22) భారత్ కు అప్పగించే అవకాశం ఉందని జాతీయ మీడియా కథనాలు



వెల్లడించాయి. ఈ క్రమంలో... భారత జాలర్ లకు 'ఈది' ఫౌండేషన్ సహాయ సహకారాలు అందించిందని చెబుతున్నారు. ఇందులో భాగంగా.. వారు కరాచీ నుంచి లాహోర్ కు వెళ్లడానికి రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేసిందని చెబుతున్నారు.ఈ సమయంలో ఈది సంస్థ వీరందరికీ ప్రయాణఖర్చులు, కొంత నగదుతో పాటు కొన్ని బహుమతులు అందించిందని చెబుతున్నారు. ఈ సందర్భంగా స్పందించిన 'ఈది' ఫౌండేషన్ ఛైర్మన్ ఫైజల్ ఈది... ఎటువంటి దురుద్దేశం లేకుండా అంతర్జాతీయ జలాల సరిహద్దులను పొరపాటున దాటినవారిపై దయతో వ్యవహరించాలని అన్నారు.

## సెకీ డోంట్ వర్రీ.. ఏపీఈఆర్సీ సెన్సేషన్ రిపోర్టు!



**అమెరికా:**సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ (సెకీ) నుంచి విద్యుత్ కొనుగోలుకు గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందానికి ఏపీఈఆర్సీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సెకీ ఒప్పందాలపై ఇటీవల తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే. ఆదానీ సంస్థకు మేలు చేసేం దుకు సెకీతో ఒప్పందాలు జరిగాయని, అంతేకాకుండా అదానీ సంస్థ నుంచి లంచాలు తీసుకున్నారని ఇటీవల వార్తలు వెలువడ్డాయి. దీనిపై అధికార, ప్రతిపక్షాల మధ్య తీవ్ర వాదోపవాదాలు చోటుచేసుకోగా, తాజాగా సెకీ ఒప్పందం సక్రమమేనంటూ విద్యుత్ నియంత్రణ మండలి ఆమోదముద్ర వేయడం చర్చనీయాంశంగా మారింది.సెకీ ఒప్పందం అంతా నిబంధనలు మేరకే జరిగిందని, ఆ ఒప్పందాలను రద్దు చేయడం సాధ్యం కాదని విద్యుత్ నియంత్రణ మండలి స్పష్టం చేసింది. అదేవిధంగా డిస్కమ్ల విద్యుత్ సేకరణ ప్రణాళికకు ఆమోదముద్ర వేసిన ఏపీఈఆర్సీ ఈ ఏడాది నాలుగు వేల మెగావాట్ల విద్యుత్ కొనుగోలుకు అనుమతి ఇచ్చింది.సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ నుంచి యూనిట్ రూ. 2.49 చొప్పున ఏడు వేల మెగావాట్ల విద్యుత్ కొనుగోలుకు గత ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. పాతికేళ్లపాటు వ్యవసాయ అవసరాల కోసం రైతులకు నిరంతర విద్యుత్తు అందజేయడం కోసం ప్రభుత్వం సెకీతో ఒప్పందం కుదుర్చుకుంది. 2021 డిసెంబర్ 1న ఈ ఒప్పందం జరిగింది.అయితే ఈ ఒప్పందం కుదుర్చుకునేందుకు ఆదానీ సంస్థ భారీగా లంచాలు ఇచ్చిందని అమెరికా దర్యాప్తు సంస్థలు అక్కడి కోర్టులో అభియోగాలు నమోదు చేశాయి. దీంతో సెకీతో ఏపీ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలపై అనేక అనుమానాలు వ్యక్తం చేశారు. దీనిపై గత ప్రభుత్వ పెద్దలు వివరణ ఇచ్చినా, రాజకీయంగా పెద్ద దుమారమే జరిగింది. అయితే సెకీ కేంద్ర ప్రభుత్వ సంస్థ కనుక, ఈ విషయంలో చంద్రబాబు ప్రభుత్వం ఆచితూచి స్పందించింది. చివరికి అన్నీ నిబంధనల ప్రకారమే జరిగిందని తేలడంతో ఈ వివాదం సమసిపోయినట్లైంది.


## ఆ ముగ్గురు ఐపీఎస్ లకు షాకిస్తూ కేంద్ర హెూం శాఖ ఆదేశాలు!

**కరీంనగర్ :**తెలంగాణలో పని చేస్తున్న ముగ్గురు ఐపీఎస్ లకు ఊహించని రీతిలో ఎదురుదెబ్బ తగిలింది. ఏళ్లకు ఏళ్లుగా వారు వినిపిస్తున్న వాదనల్ని పక్కన పెట్టేసిన కేంద్ర హెూంశాఖ తాజాగా విస్పష్ట ఆదేశాలు జారీ చేసింది. దాని సారాంశం ఏమంటే.. తక్షణమే ఏపీకి వెళ్లి రిపోర్టు చేయాలని. దీంతో సీనియర్ ఐపీఎస్ లకు ఏపీకి వెళ్లక తప్పనిసరి పరిస్థితి. దీంతో.. వారేం చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది.పేరుకే ఏపీ క్యాడర్.. విభజన నాటి నుంచి తెలంగాణలోనే కొనసాగుతున్నారు ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులు. వారు.. తెలంగాణ రహదారి భద్రత అథారిటీ ఛైర్మన్ అంజనీ కుమార్ (1990), తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ (1994).. కరీంనగర్ పోలీసు కమిషనర్ అభిషేక్ మహంతి (2011). ఈ ముగ్గురిలో ఒక్క అభిషేక్ మహంతి ఒక్కరే మిగిలిన ఇద్దరి



కంటే జూనియర్ గా చెప్పాలి. అంజనీకుమార్ విషయానికి వస్తే ఆయన తెలంగాణ డీజీగా పని చేయటం తెలిసిందే.2023 చివర్లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో.. ఫలితాలు పూర్తిగా వెలువడక ముందే.. నాటి టీపీసీసీ అధినేత రేవంత్ రెడ్డి ఇంటికి వెళ్లి.. పుష్పగుచ్ఛం ఇవ్వటం పెను కలకలంగా మారటం.. అనంతరం కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలతో తెలంగాణ డీజీ పదవి నుంచి తప్పుకోవాల్సిన దుస్థితి. ఈ ముగ్గురు ఏపీ క్యాడర్ కు చెందిన వారుగా కేంద్ర హెూం శాఖ గుర్తించింది.నిజానికి విభజన వేళ నుంచే.. వీరిని ఏపీకి కేటాయించారు. అయితే.. ఆ కేటాయింపులపై వారు అభ్యం తరం వ్యక్తం చేస్తున్నారు. ఈ ముగ్గురు డోవీపీటీ (డిపార్ట్ మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్) నిర్ణయాన్ని సవాలు చేస్తూ క్యాట్ ను ఆశ్రయించారు. అనంతరం వీరి వ్యవహారంపై డీవోపీటీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. చివరకు 2024లో నియమించిన ఖండేకర్ కమిటీ సిఫా ర్సు మేరకు ఈ ముగ్గురు ఐపీఎస్ లను ఏపీలో రిపోర్టు చేయాలని కేంద్ర హెూం శాఖ తాజాగా ఆదేశాలు జారీ చేసింది. దీంతో.. ఈ ముగ్గురు తెలంగాణను వదిలి ఏపీకి వెళ్లాల్సి ఉంటుంది.

## నిబంధనలు అతిక్రమించారు.. వివేకా హత్య కేసులో కీలక అప్డేట్



**కడప:**మాజీ మంత్రి వివేకా హత్యకేసు కీలక మలుపులు తిరుగుతోంది. ఈ కేసులో అప్రూవర్ గా మారిన దస్తగిరిని కడప జైల్లో బెదిరించారనే ఆరోపణలపై అప్పటి సూపరింటెండెంట్ పై ప్రభుత్వం అభియోగాలు నమోదు చేసింది. దస్తగిరి ఫిర్యాదుపై విచారణ జరిపించిన ప్రభుత్వం విచారణాధికారి రాహుల్ శ్రీరామ్ నివేదిక ప్రకారం సూపరింటెండెంట్ ప్రకాశ్ కు నోటీసులు జారీ చేశారు. జైలు నిబంధనలు అతిక్రమించి, రిమ్స్ వైద్యులు అందుబాటులో ఉండగా, ప్రైవేటు వైద్యులను జైలులోకి అనుమతించారని, పైగా వివేకా కేసులో అప్రూవర్ దస్తగిరి జైలులో ఉండగా, నిందితుడు కుమారుడైన చైతన్యరెడ్డిని అనుమతించడం ద్వారా జైలు నియమనిబంధనలు ఉల్లంఘించారని ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది.2019 ఎన్నికలకు ముందు మాజీ మంత్రి వివేకానంద రెడ్డి తన ఇంట్లోనే హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ కేసును దర్యాప్తు చేసిన సీబీఐ పలువురు నిందితులను అరెస్టు చేసింది. అయితే నిందితుడల్లో ఒకరైన షేక్ దస్తగిరి కోర్టు అనుమతితో అప్రూవర్ గా మారారు. ఆ తర్వాత మరో కేసులో అరెస్టు అయిన దస్తగిరి 2023 అక్టోబర్ నుంచి 2024 ఫిబ్రవరి కడప జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. అయితే దస్తగిరి రిమాండ్ లో ఉండగా, వివేకా కేసులో నిందితుడైన దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి కుమారుడు చైతన్యరెడ్డి వైద్యశిబిరం పేరిట కడప సెంట్రల్ జైలుకు వచ్చి దస్తగిరిని బెదిరించినట్లు కొద్ది నెలల క్రితం పోలీసులకు ఫిర్యాదు అందింది. దీనిపై విచారణకు ప్రభుత్వం ఆదేశించడంతో రాజమండ్రి సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ రాహుల్ శ్రీరామ జైలులో దాదాపు వారం రోజుల పాటు విచారణ జరిపారు. జైలు సిబ్బంది, ఖైదీలు, వైద్య సిబ్బందిని ప్రశ్నించారు. స్థానికంగా ప్రభుత్వ వైద్యులు ఉన్నప్పటికీ జైలులోపలకు ప్రైవేటు వైద్యులను అనుమతించడం నిబంధనలు ఉల్లంఘించడమేనని ప్రభుత్వానికి నివేదిక అందినట్లు చెబుతున్నారు.ఓ హత్యకేసులో అప్రూవర్ జైలులో ఉండగా, అదే కేసులో నిందితుడి కుమారుడైన డాక్టర్ చైతన్యరెడ్డిని జైలులోకి అనుమతించడం దుష్ప్రవర్తన కిందకి వస్తుందని విచారణాధికారి ఆరోపించారు. దురుద్దేశంతోనే చైతన్యరెడ్డిని జైలుకు తీసుకువచ్చారని జైలు పరిపాలన నిబంధనలు అతిక్రమించారని నివేదికలో పేర్కొన్నారు. ప్రకాశ్ ప్రస్తుతం నెల్లూరులోని ఏపీ స్టేట్ ట్రైనింగ్ అకాడమీ ఫర్ రీఫార్మేషన్ సర్వీసెస్ ప్రిన్సిపల్ గా ఉన్నారు. ఈ వ్యవహారంలో ప్రకాశ్ పై మూడు అభియోగాలు నమోదు చేశారు. వీటిపై పది రోజుల్లోగా లిఖితపూర్వకంగా లేదా నేరుగా హాజరై సమాధానాలివ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. గడువులోగా సమాధానాలు రాకపోతే తమ వద్ద అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం స్పష్టం చేసింది.వైఎస్ వివేకా కుమార్తె డాక్టర్ సునీత ఫిర్యాదుతో ప్రభుత్వం ఈ వ్యవహారంపై విచారణకు ఆదేశించింది. కేసులో అప్రూవర్ గా ఉన్న దస్తగిరిని కలిసేందుకు ఉద్దేశపూర్వకంగా అవకాశం కల్పించారని డాక్టర్ సునీత ఆరోపిస్తున్నారు. వైద్య సేవ ముసుగులో జైలుకు వచ్చిన చైతన్యరెడ్డి అప్రూవర్ దస్తగిరిని బెదిరించినట్లు ఆమె ఆరోపించారు. కాగా, సూపరింటెండెంట్ ప్రకాశ్ ఏపీ సివిల్ సర్వీసెస్ ప్రవర్తన నియమావళి-1964లోని నిబంధనలు, ఏపీ కారాగార నియమావళిలోని నిబంధనలు కేంద్ర హెూంశాఖ మార్గదర్శకాలను ఉల్లంఘించారంటూ ప్రభుత్వం అభియోగాలు నమోదు చేసింది.అయితే ఈ వ్యవహారంపై ఇప్పటికే సూపరింటెండెంట్ ప్రకాశ్ విచారణాధికారికి తన వివరణ ఇచ్చారు. తాను లేని సమయంలో జైలులోకి డాక్టర్ చైతన్య రెడ్డి, డాక్టర్ రామాంజులరెడ్డి వచ్చారని, రోగులకు వైద్య పరీక్షలు చేశారని వివరించారు. తాను భోజనానికి ఇంటికి వెళ్లిన సమయంలో వారు జైలులోకి ప్రవేశించారని ప్రకాశ్ చెబుతున్నారు. చైతన్యరెడ్డి జైలులోకి వచ్చారని తనకు తెలిసిన వెంటనే జైలుకు వచ్చానని, అయితే ఆ సమయంలో చైతన్యరెడ్డి ఖైదీలను పరీక్షిస్తున్నారని, ఆ సమయంలో ఆపేయమని ఆదేశించడం కరెక్టు కాదని అనుమతించినట్లు ప్రకాశ్ చెబుతున్నారు. ఏదిఏమైనా ప్రభుత్వం అభియోగాలు నమోదు చేయడంతో వివేకా కేసు మరో మలుపు తిరిగినట్లుగా భావిస్తున్నారు.

# నాడు పంతం నెగ్గించుకుంది.. నేడు పాక్‌పై భారత్ ఏం చేయబోతుంది



ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ మొదలైంది.. ఇప్పటికే నాలుగు మ్యాచ్‌లు పూర్తయ్యాయి. ఐదో మ్యాచ్ ఫిబ్రవరి 23 ఆదివారం దుబాయి వేదికగా జరగబోతుంది. ఇప్పటివరకు జరిగిన నాలుగు మ్యాచ్‌లు ఒక ఎత్తైతే ఆదివారం జరగబోయే మ్యాచ్ మరో ఎత్తు. ఈ మ్యాచ్ కోసం క్రీడాభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. భారత్, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ అంటేనే ఓ భీకర పోరు. మ్యాచ్ జరుగుతున్నంతసేపు యుద్ధ వాతావరణమే. పక్క దేశంతో మన దేశం యుద్ధం చేస్తోంది.. విజయం ఎవరిదో అంటూ రెండు దేశాల ప్రజలు ఎదురుచూసే అసలు సిసలైన మ్యాచ్. ఈ మ్యాచ్ కోసం భారత్, పాకిస్తాన్ క్రికెట్ అభిమానులే కాదు.. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రికెట్ అభిమానులు ఈ రెండు దేశాల మధ్య క్రికెట్ మ్యాచ్‌ను ఎంతో ఇంట్రెస్టింగ్‌గా చూస్తారు. పాకిస్తాన్ గడ్డపై మ్యాచ్‌లు ఆడేది లేదని, తటస్థ వేదికలపై ఆడేందుకు సిద్ధమని ప్రకటించి.. తన పంతాన్ని నెగ్గించుకున్న భారత్.. ఆదివారం నాటి మ్యాచ్‌లో పాక్‌ను చిత్తు చేయబోతుందా.. లేదంటే పాక్ భారత్‌పై పైచేయి సాధించబోతుందా అనే ఆసక్తి నెలకొంది.సాధారణంగా ప్రస్తుత పరిస్థితుల్లో భారత్–పాకిస్తాన్ మ్యాచ్ అంటే ఫేవరెట్ భారత్ మాత్రమే. ఇటీవల కాలంలో భారత్ సాధిస్తున్న విజయాలు, ఆటగాళ్ల ఫామ్‌ను దృష్టిలో పెట్టుకుంటే భారత్ గెలుస్తుందనే నమ్మకం భారత క్రికెట్ అభిమానుల్లో ఉండొచ్చు. కానీ పాకిస్తాన్‌ను తీసిపారేయలేం. క్రికెట్ అంటే ఏ క్షణంలో ఏం జరుగుతుందో చెప్పలేం. మొదటి పది ఓవర్లలో ఓవర్‌కు పది పరుగులు చొప్పున వంద పరుగులు చేసినంత మాత్రన.. ఆ జట్టు 50 ఓవర్ల మ్యాచ్‌లో 400కు పైగా పరుగులు చేస్తుందని అంచనా వేయలేం. అలా అని పది ఓవర్లలో అతి తక్కువ పరుగులు చేసి రెండు లేదా మూడు వికెట్లు కోల్పోయిన జట్టు అతి తక్కువ స్కోరుకే పరిమితమవుతుందని చెప్పలేం. అందుకే క్రికెట్‌లో ఏ జట్టు విజయం సాధిస్తుందో మ్యాచ్ పూర్తయ్యేవరకు చెప్పలేము. రేపటి భారత్–పాకిస్తాన్ మ్యాచ్‌లో టీమిండియా గెలుస్తుందనే అంచనా వేస్తున్నప్పటికీ పాకిస్తాన్ భారత్‌ను ఓడించేందుకు ఎలాంటి ప్రణాళికలతో బరిలోకి దిగుతుందనేది ఆసక్తి రేపుతోంది.పంతం నెగ్గించుకుని..ఛాంపియన్స్ ట్రోఫీ పాకిస్తాన్‌లో నిర్వహిస్తుండటంతో.. ప్రస్తుతం రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, భద్రత పరిస్థితుల మధ్య పాక్‌లో తాము ఆడేది లేదని బీసీసీఐ స్పష్టంచేసింది. అవసరమైతే ఛాంపియన్స్ ట్రోఫీలో పాల్గొనబోమని బీసీసీఐ స్పష్టమైన వైఖరిని వ్యక్తంచేసింది. దీంతో ఐసీసీ పాకిస్తాన్ బోర్డును భారత్ మ్యాచ్‌లు తటస్థ వేదికలపై నిర్వహిద్దామని ఐసీసీ ప్రతిపాదించింది. తొలుత అంగీకరించని పాకిస్తాన్.. ఆ తర్వాత ఐసీసీ ప్రతిపాదనకు ఓకే చెప్పింది. దీంతో పాకిస్తాన్‌లో మ్యాచ్‌లు ఆడేదిలేదంటూ తమ పంతాన్ని నెగ్గించుకున్న టీమిండియా రియల్ మ్యాచ్‌లో ఎలా సత్తా చాటబోతుందనేదానిపై క్రికెట్ అభిమానుల దృష్టి నెలకొంది.

# పాపం పాకిస్తాన్ అభిమానులు.. ఈసారి మ్యాచ్ ఓడిపోయినా టీవీలు పగలగొట్టలేరు..



క్రికెట్ మైదానంలో దాయాది దేశాల సమరం అంటే ఉద్రిక్తతలు సామాన్యంగా ఉండవు. భారత్, పాక్ మ్యాచ్ అంటే ఇరు దేశాల అభిమానులకే కాదు.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రికెట్ ఫ్యాన్స్‌కు పెద్ద పండుగతో సమానం. ముఖ్యంగా ఐసీసీ ఈవెంట్లలో భారత్, పాక్ మ్యాచ్ జరుగుతోందంటే క్రికెట్ ప్రపంచం చూపు మొత్తం అటువైపే ఉంటుంది. ఆ హై ఓల్టేజ్ మ్యాచ్‌లో ఏ జట్టు ఓడిపోయినా ఆ దేశ అభిమానులు తీవ్ర ఆగ్రహానికి గురవుతుంటారు. అయితే ఇప్పటివరకు జరిగిన ఐసీసీ మ్యాచ్‌ల్లో పాకిస్తాన్‌పై భారత్‌దే పై చేయి ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఫిబ్రవరి 23 (ఆదివారం)వ తేదీన భారత్, పాక్ మ్యాచ్ జరగబోతోంది. ఇప్పటికే న్యూజిలాండ్ చేతిలో ఘోర పరాజయాన్ని మూటగట్టుకున్న పాకిస్తాన్‌కు భారత్‌తో మ్యాచ్‌లో తప్పనిసరిగా గెలవాల్సిన పరిస్థితి. సాధారణంగా భారత్‌తో జరిగే ఐసీసీ మ్యాచ్‌ల్లో పాకిస్తాన్ ఓడిపోతే ఆ దేశ అభిమానులు విపరీత చర్యలకు దిగుతుంటారు. భారత్ చేతిలో పరాజయాన్ని జీర్ణించుకోలేక అభిమానులు టీవీలు పగలగొడుతుంటారు అయితే ఈ సారి మాత్రం అలాంటి సీన్ ఉండదని ఆ దేశ మాజీ క్రికెటర్ బాసిత్ అలీ. ఈసారి భారత్‌తో జరిగే పాకిస్తాన్ ఓడిపోయినా అభిమానులు టీవీలపై తమ ప్రతాపాన్ని చూపించలేరని చెబుతున్నాడు.

పాకిస్తాన్ ప్రస్తుతం తీవ్ర ఆర్థిక సమస్యలతో సతమతమవుతోంది. ద్రవ్యోల్బణం ఆ దేశ వాసుల జీవనాన్ని పాతాళానికి పడేసింది. చిన్న చిన్న వస్తువుల రేట్లు కూడా విపరీతంగా పెరిగిపోయాయి. అలాంటి విపత్కర పరిస్థితుల్లో టీవీలు పగలగొట్టేంత సాహసం ఎవరూ చేయరని బాసిత్ అలీ చెబుతున్నాడు. కాగా, భారత్‌తో మ్యాచ్‌లో పాకిస్తాన్ ఓడితే దాదాపు ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి నిష్క్రమించినట్టే. మ్యాచ్‌లో గెలిస్తే భారత్ సెమీ ఫైనల్ అవకాశాలు మరింత బలోపేతం అవుతాయి. దుబాయ్ వేదికగా ఆదివారం ఈ మ్యాచ్ జరగబోతోంది.

# టాస్ గెలిచిన ఆస్ట్రేలియా.. బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్..

ఛాంపియన్స్ ట్రోఫీ మరో రసవత్తర మ్యాచ్‌కు రంగం సిద్ధమైంది. ఛాంపియన్స్ ట్రోఫీలో నాలుగో మ్యాచ్ ఆస్ట్రేలియా వర్సెస్ ఇంగ్లండ్ మధ్య లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో జరుగుతోంది. ఈ మ్యాచ్ కోసం ఇరు దేశాల అభిమానులు మాత్రమే కాదు క్రికెట్ ఫ్యాన్స్ అందరూ ఎంతో ఆసక్తికరంగా ఎదురు చూస్తున్నారు. గ్రూప్– బిలో భాగంగా జరుగుతోన్న ఈ రెండో మ్యాచ్‌లో ఆస్ట్రేలియా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. దీంతో ఇంగ్లండ్ బ్యాటర్లు పరుగుల వేట మొదలు పెట్టారు.వన్డే ఫార్మాట్‌లో ఇటీవలి కాలంలో ఈ రెండు జట్లు పేలవ ప్రదర్శనతో నిరాశపరిచాయి. టీమిండియాతో జరిగిన వన్డే సిరీస్‌ను ఇంగ్లండ్ 0–3తో కోల్పోయింది. ఇంక, ఆస్ట్రేలియాతో జరిగిన రెండు వన్డేల సిరీస్‌ను శ్రీలంక క్లీన్ స్వీప్ చేసింది. కాగా, కీలక ఆటగాళ్లు దూరం కావడంతో ఆస్ట్రేలియా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ప్రస్తుతం ఛాంపియన్స్ ట్రోఫీ ఆడుతున్న ఆస్ట్రేలియా జట్టుకు కెప్టెన్ పాట్ కమ్మిన్స్‌తో పాటు ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్, జోష్ హాజిల్‌వుడ్, మిచెల్ మార్ష్, మార్కస్ స్టోయినిస్ వంటి స్టార్లు దూరమయ్యారు. దీంతో ఆస్ట్రేలియా జట్టు గాడి తప్పింది.ప్యాట్ కమిన్స్ లేకపోవడంతో ఛాంపియన్స్ ట్రోఫీలో ఆస్ట్రేలియా జట్టుకు స్టీవ్ స్మిత్ నాయకత్వం వహించనున్నాడు. మరోవైపు భారత్‌తో ఓటమి కారణంగా ఇంగ్లండ్ జట్టులో కూడా జోష్ లోపించింది. అయితే ఆస్ట్రేలియా టీమ్‌తో పోల్చుకుంటే కాస్త బలంగానే కనిపిస్తోంది. మరి, ఈ రెండు జట్లలో విజయం ఎవరిని వరిస్తుందో చూడాలి.తుది జట్లు:ఆస్ట్రేలియా: మాథ్యూ షార్ట్, ట్రావిస్ హెడ్, స్టీవెన్ స్మిత్ (కెప్టెన్), మార్నస్ లాబుస్చాగ్నే, జోష్ ఇంగ్లిస్ (కీపర్), అలెక్స్ కారీ, గ్లెన్ మాక్స్వెల్, బెన్ డ్వార్షుయిస్, నాథన్ ఎల్లిస్, ఆడమ్ జంపా, స్పెన్సర్ జాన్సన్.ఇంగ్లాండ్: ఫిలిప్ సాల్ట్,



బెన్ డకెట్, జేమీ స్మిత్ (కెప్టెన్), జో రూట్, హ్యారీ బ్రూక్, జోస్ బట్లర్(కెప్టెన్), లియామ్ లివింగ్‌స్టోన్, బ్రైడాన్ కార్స్, జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్, మార్క్ వుడ్.

## టికెట్ ముక్క తెగడం లేదు.. ఏం చేయాలి..?



ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ శుభారంభం అదిరింది. దుబాయ్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమ్‌ఇండియా ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది .తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లా 49.4 ఓవర్లలో 228 పరుగులకు ఆలౌటైంది. అనంతరం భారత్ 46.3 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 231 పరుగులు చేసి విజయం సాధించింది. టీమ్ ఇండియా ఓపెనర్ శుభ్‌మన్ గిల్ (101లి) సెంచరీతో చెలరేగిపోయాడు. దీంతో భారత్ విజయం సులభంగా మారింది.అయితే ఈ మ్యాచ్ చూసేందుకు మాత్రం అభిమానులు ఎవరూ స్టేడియానికి రాలేదు. దుబాయ్ లోని మ్యాచ్ జరిగిన స్టేడియంలో మొత్తం సీటింగ్ సామర్థ్యం 25,000 కాగా.. సీట్లు మొత్తం ఖాళీగా ఉన్నాయి. వన్డేల్లో టీమ్ ఇండియా బరిలోకి దిగుతుందని తెలిస్తే గతంలో టికెట్టు ముక్క మిగిలేది కాదు. టికెట్ల కోసం ప్రేక్షకులు నానా తంటాలు పడేవారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. టీ20, ఐపీఎల్ ప్రభావం వల్ల వన్డే క్రికెట్ కు ఆదరణ తగ్గిపోతోందని విశ్లేషకులు భావిస్తున్నారు.ఇండియన్ ప్రీమియర్ లీగ్ తొలి చైర్మన్ లలిత్ మోడీ ఈ అంశంపై తీవ్రంగా స్పందించారు. వన్డే క్రికెట్ ఫార్మాట్‌పై అతను ప్రశ్నలను లేవనెత్తుతూ, వన్డే క్రికెట్‌ను రద్దు చేసి మరిన్ని టెస్ట్ మ్యాచ్‌లు నిర్వహించాలా? అని ప్రశ్నించారు.

## నువ్వు టీమ్‌లో ఉండవ్..ఆ ప్లేయర్‌కు తేల్చి చెప్పిన గౌతమ్ గంభీర్..!



ప్రతిష్టాత్మక ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో టీమిండియా తన మొదటి మ్యాచ్‌ను ఘనంగా ప్రారంభించింది. బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా ఘన విజయం సాధించింది. షమీ బౌలింగ్‌లో అదరగొట్టగా, బ్యాటింగ్‌లో గిల్ సెంచరీతో రాణించాడు.అయితే భారత జట్టు స్థాయి తగ్గట్టుగా ఆడలేకపోయిందనే విమర్శలు వినిపించాయి. 100 పరుగులకే అలౌట్ చేయాల్సిన బంగ్లాదేశ్‌ను 200లకు పైగా పరుగులు చేయించడంపై విమర్శలు వెలువెత్తాయి.షమీ మినహా మిగిలిన బౌలర్లు పెద్దగా రాణించలేకపోయారు. దీంతో కోచ్ గంభీర్ జట్టు ఎంపికపై కీలక నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది. పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లో జట్టు కూర్పుపై గంభీర్ ఆటగాళ్లతో చర్చించారు. దీనిలో భాగంగానే ఈ మ్యాచ్‌కి ముందు టీమిండియా స్టార్ ప్లేయర్‌తో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు మధ్య హాట్ డిబెట్ నడిచినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్‌తో ఆడే ప్లేయింగ్ ఎలెవన్‌లో స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌కు ఛాన్స్ దక్కేలా కనిపించడం లేదు.కుల్దీప్ యాదవ్‌తో మొహమాటం లేకుండా ముఖంపైనే నువ్వు టీమ్‌లో ఉండవ్ అని చెప్పినట్లు ప్రచారం సాగుతోంది.కుల్దీప్ యాదవ్‌ను పక్కన పెట్టి అతని స్థానంలో వరుణ్ చక్రవర్తిని జట్టులోకి తీసుకునే యోచనలో గౌతమ్ గంభీర్ ఉన్నట్టు తెలుస్తోంది. బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో కుల్దీప్ యాదవ్ పెద్దగా ప్రభావం చూపించలేకపోయాడు. ఒక్క వికెట్ కూడా సాధించలేకపోయాడు. పైగా బంగ్లాదేశ్‌తో జరిగిన మైదానంలోనే పాకిస్థాన్‌తో మ్యాచ్ కూడా జరుగనుంది. దీంతో కుల్దీప్ యాదవ్‌ను పక్కన పెట్టి అతని స్థానంలో వరుణ్ చక్రవర్తిని జట్టులోకి తీసుకురావాలని జట్టు యాజమాన్యం భావిస్తుంది. అలాగే హర్షిత్ రాణా స్థానంలో అర్షదీప్ సింగ్‌కు జట్టులో చేరే అవకాశాలు కనిపిస్తున్నాయి.

భారత్ ప్లేయింగ్ ఎలెవన్: రోహిత్ శర్మ(కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్(వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, అర్షదీప్ సింగ్, మహమ్మద్ షమీ, వరుణ్ చక్రవర్తి


## రోజుకు ఒక్కసారే భోజనం, నో బిర్యానీ.. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం 9 కిలోలు తగ్గిన షమీ..



కొంతకాలంగా గాయాల సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న దిగ్గజ బౌలర్ మహ్మద్ షమీ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం బలంగా సన్నద్ధమయ్యాడు. మరో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా గాయం కారణంగా దూరం కావడంతో టీమిండియా బౌలింగ్ దళానికి షమీ నాయకత్వం వహిస్తున్నాడు. బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో అంచనాలకు అనుగుణంగానే రాణించాడు. ఐదు వికెట్లు దక్కించుని బంగ్లా బ్యాటర్లను కట్టడి చేశాడు. వన్డేల్లో బంగ్లాదేశ్‌పై అత్యుత్తమ గణాంకాలను నమోదు చేశాడు దాదాపు 14 నెలల విరామం తర్వాత అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగు పెట్టిన షమీ ఫిట్‌నెస్ కోసం అమితంగా శ్రమించాడట. బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీలో చెమటోడ్చాడట. కఠినమైన వ్యాయామం, డైటింగ్ చేసి ఏకంగా 9 కిలోల బరువు తగ్గాడట. ఆ విషయాన్ని ఓ ఇంటర్వ్యూలో షమీ వెల్లడించాడు. టీమిండియా మాజీ క్రికెటర్ నవ్‌జ్యోత్ సింగ్ సిద్ధూతో చిన్న చిట్‌చాట్‌లో పాల్గొన్నాడు. ఆ వీడియోను బీసీసీఐ తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేసింది. ఆ వీడియోలో షమీ తన ఆహారపు అలవాట్ల గురించి, గాయం నుంచి కోలుకునేందుకు చేసిన ప్రయత్నాల గురించి మాట్లాడాడు.గాయం నుంచి కోలుకుని తిరిగి ఫిట్‌నెస్ సాధించేందుకు చాలా శ్రమించా. నేను ఎన్‌సీఏకు వెళ్లేటపుడు దాదాపు 90 కిలోలు ఉన్నా. నేను స్వీట్లు పెద్దగా తినను. అలాగే రుచి కోసం ఎక్కువగా వెంపర్లాడను. కానీ, బిర్యానీ అంటే చాలా ఇష్టం. బిర్యానీకి దూరమవడం కొంత ఆందోళన కలిగించింది. నేను 2015 నుంచి టిఫిన్, లంచ్ మానేశాను. నేరుగా డిన్నర్ మాత్రమే చేస్తున్నా. మొదట్లో ఈ అలవాటు చాలా కష్టంగా అనిపించేది. ఆ తర్వాత అలవాటైపోయిందని షమీ వెల్లడించాడు.

# అలర్ట్.. ఆధార్‌లో మీ నంబర్, పేరు, అడ్రస్ ఎన్నిసార్లు మార్చుకోవచ్చో తెలుసా..

మీరు మీ ఆధార్ వివరాలను మార్పు చేసుకోవాలని చూస్తున్నారా. అయితే ఈ వార్త మీ కోసమే. ఎందుకంటే ఆధార్ అప్‌డేట్ విషయంలో కొన్ని రూల్స్ పాటించాలి. లేదంటే మీ వివరాలు ఎప్పటికీ మారకుండా అలాగే ఉంటాయి. దీనికోసం ఏం చేయాలనే విషయాలను ఇక్కడ చూద్దాం.ప్రస్తుతం భారతీయులకు ఆధార్ గుర్తింపు కార్డు తప్పనిసరిగా మారిపోయింది. అయితే దీనిని తీసుకుని పదేళ్లు దాటిన వారు సహా ఆధార్‌లో తప్పులు ఉన్న వారు కూడా సరిదిద్దుకోవాలని ఫ్రీ ఛాన్స్ ఇచ్చారు. గతంలో దీని గడువు డిసెంబర్ 14, 2024 వరకు ఉండగా, ఇటీవల జూన్ 14, 2025 వరకు పొడిగించారు. దీంతో మీ ఆధార్ వివరాలను ఉచితంగా అప్‌డేట్ (%ఖూఖుసష్ట్ఞుఖుతీ బజూఱ్ఫవ%) చేసుకునేందుకు జూన్ వరకు సమయం ఉంది.కానీ అప్‌డేట్ చేసుకునే విషయంలో మాత్రం కొన్ని తప్పులు చేయొద్దని నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకంటే ఆధార్ అడ్రస్, పేరు, ఫోన్ నంబర్ వంటి వివరాలను మార్పు చేసుకునే విషయంలో పరిమితి ఉందని చెబుతున్నారు. ఈ పరిమితి దాటితే మార్పు చేసుకునేందుకు మళ్లీ ఛాన్స్ ఉండదని అంటున్నారు.ఒకసారి మాత్రమేఈ క్రమంలో మీరు ఆధార్‌లో పేరును రెండుసార్లు మాత్రమే మార్చుకోవచ్చు.




ఇక పుట్టిన తేదీని అయితే, ఒకసారి మాత్రమే మార్పుకునే ఛాన్సుంది. మరోవైపు ఆధార్ కార్డులో చిరునామాను ఎన్నిసార్లైనా మార్చుకోవచ్చు. మీరు మీ ఆధార్ అప్‌డేట్ చేసుకునే విషయంలో వీటిని తప్పనిసరిగా గుర్తుంచుకోవాలి. లేదంటే తెలియకుండా మీరు డేట్ ఆఫ్ బర్త్ వంటి వివరాలను ఒకసారికి మించి మార్చుకుంటే ఇబ్బందులు పడే అవకాశం ఉంటుంది. ఈ మార్పులు కాకుండా ఏదైనా ప్రత్యేక పరిస్థితుల్లో మరిన్ని మార్పులు అవసరమైతే, మీరు ప్రాంతీయ కార్యాలయం నుంచి అనుమతి తీసుకోవాల్సి వస్తుంది. వారు అనుమతి ఇస్తే మార్పు చేసుకోవచ్చు.

ఫోన్ నంబర్...ఇక ఫోటో మార్పు విషయానికి వస్తే, ఆధార్ కార్డులో ఫోటో మార్చుకోవడానికి, ఎటువంటి పరిమితి లేదు. కానీ సాధారణంగా దీనిని అవసరాన్ని బట్టి మార్చుకోవచ్చు. అయితే ప్రతి మార్పునకు సరైన విధానాన్ని అనుసరించాలి. ఫోటోతో పాటు, మీరు మీ మొబైల్ నంబర్‌ను కూడా మీకు కావలసినన్ని సార్లు అప్‌డేట్ చేసుకోవచ్చు.

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# చిరంజీవి చేతుల మీదుగా 'మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' సెకండ్ ఎడిషన్ లాంచ్



చిరంజీవి చేతుల మీదుగా 'మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' సెకండ్ ఎడిషన్ లాంచ్ప్రపంచ సినిమాపై తనదైన ముద్ర వేసిన దర్శకుల్లో ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్ ఒకరు. సస్పెన్స్ థ్రిల్లర్స్ తీసే దర్శక రచయితలకు ఆయన సినిమాలు ఇన్స్పిరేషన్. ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్ 125వ జయంతి సందర్భంగా, అలానే ఆయన తొలి సినిమా విడుదలై వందేళ్లు అయిన సందర్భంగా హిచ్‌కాక్ సినీ జీవితంపై 'మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' పేరుతో సీనియర్ జర్నలిస్ట్, సినీ రచయిత పులగం చిన్నారాయణ – ఐఆర్‌టిఎస్ అధికారి రవి పాడితో కలిసి పుస్తకం తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 18న ఈ పుస్తకం ఫస్ట్ కాపీ విడుదలైంది. ఐదు రోజుల్లో పుస్తకాలు అన్నీ అమ్ముడు కావడంతో సరికొత్త చేర్పులతో సెకండ్ ఎడిషన్ లాంచ్ చేశారు. 'మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్'బుక్ సెకండ్ ఎడిషన్ తీసుకొచ్చారు. దీనిని మెగాస్టార్ చిరంజీవి లాంచ్ చేశారు. మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ హిచ్‌కాక్' బుక్ చూసిన చిరంజీవి ఆసక్తి కనబరిచారు. తాను పుస్తకం చదువుతానని తెలిపారు. తెలుగులో ఇటువంటి పుస్తకం తీసుకు రావడం అభినందనీయం అని ప్రశంసించారు. ఇంకా ఆయన మాట్లాడుతూ... "హిచ్ కాక్ సినిమాలు కొన్నిటిని నేను కాలేజీ చదువుతున్న రోజుల్లో చూశాను. ఈ పుస్తకాన్ని ఖాళీ సమయం దొరికినప్పుడల్లా పది పదిహేను రోజుల్లో చదివేస్తాను. ప్రపంచ సినిమా చరిత్రలో దిగ్గజ దర్శకుడి గురించి తెలుగులో బుక్ రావడం అభినందనీయం. ఇలాంటి పుస్తకాలను పులగం చిన్నారాయణ, రవి పాడి మరిన్ని సంకల్పించాలి" అని అన్నారు. ప్రసిద్ధ నవలా రచయిత మల్లాది వెంకట కృష్ణమూర్తి ఈ పుస్తకానికి ముందుమాట రాయడంతో పాటు ఆయన కెరీర్ లో తొలిసారి ఒక పుస్తకాన్ని ప్రశంసిస్తూ పాడ్ కాస్ట్ విడుదల చేశారు. అలాగే సంచలన దర్శకులు రామ్ గోపాల్ వర్మ కూడా ముందుమాట రాశారు.

# ఓటీటీ కన్నా ముందే.. ఇదేం ట్విస్ట్ చినరాజు



'సంక్రాంతికి వస్తున్నాం'తో ఈ ఏడాది సంక్రాంతికి భారీ విజయం అందుకున్నారు అగ్ర కథానాయకుడు వెంకటేశ్ (%ఎవఅన్ఖ్‌వంప్త్ర%). ఆయన హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందా అని సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో జీ తెలుగు నేడు ఆసక్తికర ప్రకటన చేసింది. మార్చి 1న సాయంత్రం ఆరు గంటలకు టెలివిజన్ ప్రీమియర్‌గాఈ సినిమా ప్రసారం కానుందని తెలిపింది. సాధారణంగా ఏదైనా సినిమా థియేటర్లలో విడుదలయ్యాక కొన్ని వారాలకు ఓటీటీలోకి అడుగుపెడుతుంది. ఈక్రమంలోనే 'సంక్రాంతికి వస్తున్నాం' కూడా అదే ట్రెండ్‌ను ఫాలో అవుతుందని సినీప్రియులు భావించారు. జీ తెలుగు నుంచి ఈ సినిమా గురించి ప్రకటన వచ్చినప్పటికీ దానికి ఇంకా సమయం ఉంటుందని.. ముందు ఓటీటీలోనే వస్తుందని అందరూ అనుకున్నారు. అయితే సినీప్రియుల అంచనాలను తారుమారు చేస్తూ తాజాగా టెలివిజన్ ప్రీమియర్‌కు సంబంధించిన ప్రకటన వెలువడటంపై అందరూ ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. 'సంక్రాంతికి వస్తున్నాం' కొత్త ట్రెండ్‌కు శ్రీకారం చుట్టిందని మాట్లాడుకుంటున్నారు. కథ... అమెరికాలో పెద్ద వ్యాపారవేత్తగా వెలుగొందుతున్న తెలుగువాడు సత్య ఆకెళ్ల (అవసరాల శ్రీనివాస్). అతనితో సొంత రాష్ట్రంలో ఓ నాలుగైదు కంపెనీలు పెట్టించి.. ప్రజల మన్ననలు పొందాలన్న ఆలోచనతో తెలంగాణ సీఎం కేశవ (నరేశ్) అతనిని హైదరాబాద్‌కు తీసుకొస్తారు. అతని సెక్యురిటీ బాధ్యతల్ని సీఎం మీనాక్షి (మీనాక్షి చౌదరి)కి అప్పజెబుతాడు. అయితే సత్య భాగ్యనగరానికి రాగానే పాండే గ్యాంగ్ అతన్ని కిడ్నాప్ చేస్తుంది. అయితే ఈ విషయం బయటకు పొక్కితే ప్రభుత్వం పడిపోతుందన్న భయంతో సీఎం కేశవ.. ఓ రహస్య ఆపరేషన్ చేపట్టాలని నిర్ణయించుకుంటాడు. ఇందుకోసం మాజీ పోలీస్ అధికారి, ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ యాదగిరి దామోదర రాజు అలియాస్ చిన్నరాజు (వెంకటేశ్)ను రంగంలోకి దించాలని భావిస్తారు. దీంతో ఈ ఆపరేషన్ కోసం రాజును ఒప్పించే బాధ్యతను అతని మాజీ ప్రేయసి మీనాక్షి తీసుకుంటుంది. మరి ఆ తర్వాత ఏమైంది? పోలీస్ వ్యవస్థపై కోపంతో ఉద్యోగాన్ని వదిలేసిన రాజును ఈ ఆపరేషన్ కోసం మీనాక్షి ఎలా ఒప్పించింది? తన భర్త ప్రేమ విషయం తెలిసి ఆ ఆపరేషన్‌కు పంపించడానికి భాగ్యం ఎదురైన సవాళ్లేంటి? అన్నది మిగిలిన కథ.

## ఈ వారం డబ్బింగ్ చిత్రాలదే పై చేయి!

ఫిబ్రవరి 21న తెలుగులో ఐదు చిత్రాలు విడుదలైతే, అందులో మూడు స్ట్రయిట్ తెలుగు సినిమాలు, రెండు తమిళ డబ్బింగ్ మూవీస్. చిత్రం ఏమిటంటే... తెలుగు స్ట్రయిట్ మూవీస్ కంటే డబ్బింగ్ సినిమాలే ఈ వీకెండ్ లో సందడి చేస్తున్నాయి. పోనీ అవేమైనా తమిళ స్టార్ హీరోలు నటించిన సినిమాలా? అంటే కాదు. నటులుగా ఇప్పుడిప్పుడే బులిబులి అడుగులు వేస్తున్న వాళ్ళు చేసి సినిమాలు. ఈ శుక్రవారం తెలుగులో 'బాపు'రామం రాఘవం 'ది డెవిల్స్ చైర్' సినిమాలు వచ్చాయి. 'బాపు' సినిమా కథ నచ్చి సీనియర్ నటుడు బ్రహ్మాజీ అసలు రెమ్యూనరేషనే తీసుకోకుండా చేశానని చెప్పారు. దయా దర్శకత్వం వహించిన ఈ సినిమా తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కింది. ఓ సన్నకారు రైతు కుటుంబం





ఆర్థిక ఇబ్బందుల్ని తాళలేక అందులోంచి బయటపడటం కోసం ఇంటి పెద్దాయనను తుదముట్టించడానికి సిద్ధపడే నిస్సహాయతను ఈ సినిమాలో చూపించారు. బ్రహ్మాజీ పాటు ఆమని 'బలగం' సుధాకర్ రెడ్డి, అవసరాల శ్రీనివాస్ ధన్య బాలకృష్ణ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమాలోని చేదు నిజాలను తట్టుకోవడానికి, సినిమాను ప్రోత్సహించడానికి జనాలు ఆసక్తి చూపించడం లేదు. ఇక మరో సినిమా ధనరాజ్ హీరోగా నటించి, తొలిసారి దర్శకత్వం వహించిన 'రామం రాఘవం'. ఈ సినిమాలో ధనరాజ్ తండ్రిగా ప్రముఖ నటుడు, దర్శకుడు సముతిరఖని నటించాడు. అలానే ఆయన భార్యగా ప్రమోదిని చేసింది. ఇతర కీలక పాత్రలను చక్కని గుర్తింపు ఉన్న నటీనటులే చేశారు. అయితే... ఇది కూడా 'బాపు' మాదిరి కథాంశంతో తెరకెక్కిందే. తండ్రి ఆదర్శాన్ని అర్థం చేసుకోలేని కొడుకు తప్పుడు మార్గంలోకి వెళ్ళిపోయి, చివరకు తండ్రినే హతమార్చాలని అనుకుంటాడు. నటీనటులు ప్రతిభా పాటవాలు ఎలా ఉన్నా... ఈ కథను కూడా జనాలు పెద్దంతగా మనసుకు ఎక్కించుకోవడం లేదు. ఇక మూడో సినిమా 'ది డెవిల్స్ చైర్' గురించి ఎవరూ మాట్లాడుకోవడం లేదు.స్ట్రయిట్ తెలుగు సినిమాల పరిస్థితి ఇలా ఉంటే... చిత్రంగా ఈ శుక్రవారం విడుదలైన రెండు తమిళ చిత్రాలు బెటర్ టాక్ ను, కలెక్షన్స్ ను తెచ్చుకున్నాయి. గతంలో 'పా పాండి' సినిమాను డైరెక్ట్ చేసిన ధనుష్ గత యేడాది 'రాయన్' మూవీని తెరకెక్కించాడు. అందులో అతనే హీరో కూడా. అయితే తాజాగా తాను దర్శకత్వం వహించిన 'జాబిలమ్మ నీకు అంతకోపమా' చిత్రంతో మేనల్లుడు పవిష్ ను హీరోగా పరిచయం చేశాడు. ఈ సినిమాలో అనికా సురేంద్రన్ నాయికగా నటించింది. కథ గొప్పగా లేకపోయినా... ఎక్కడా బోర్ కొట్టకుండా సరదా సరదాగా సాగిపోయిందని చెబుతున్నారు.

# 11 సార్లు నీళ్లు తాగండి.. హీట్ 151కి చేరవచ్చు



థర్టీ ఈయర్స్ పృథ్వీ గురించి పరిచయం అక్కర్లేదు. కమెడీయన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్‌గా ఎన్నో చిత్రాలతో అలరించారు. సినిమాలు చేస్తూనే రాజకీయాల్లోకి అడుగుపెట్టాడు. వైసీపీ పార్టీలో కొంత జర్నీ చేశాక అక్కడ చెడి.. బయటకు వచ్చారు. తదుపరి తాను విమర్శించిన జనసేన పార్టీలో చేరారు. సమయం కుదిరిన ప్రతిసారీ వైసీపీపై ధ్వజమెత్తుతుంటారు. సినిమా వేదికలపై, తాను నటించిన చిత్రాల్లో సరదగా ఆ పార్టీపై డెరెక్ట్‌గానో, ఇన్‌డైరెక్ట్‌గానో కామెంట్స్ చేస్తుంటారు. ఈ మధ్యకాలంలో సినిమా వేడుకల్లో ఆయన చేసిన కామెంట్స్ విపరీతంగా వైరల్ అయ్యాయి. దాంతో ట్రోల్ అయ్యారు. సినిమా వేదికలపై చేసే కామెంట్ల వల్ల ఆయా చిత్రాలకు నష్టం జరుగుతుందని గమనించిన పృథ్వీ తన భావాలను స్వేచ్ఛగాఅభిమానులతో పంచుకునేందుకు ఇప్పుడు సోషల్ మీడియాలో అడుగుపెట్టారు. శనివారం ఆయన ఎక్స్ ఖాతాను ఓపెన్ చేశారు. అందులో ఆసక్తికర ట్వీట్ చేశారు."హాయ్ నేను మీ థర్టీ ఈయర్స్ పృథ్వీ, కొత్తగా ఎక్స్ ఖాతాను తెరిచాను. నేను నా భావాలను స్టేజ్‌పై వ్యక్త పరుచ్తుంటే చాలామంది ఫీల్ అవుతున్నారు. కాబట్టి నేటి నుంచి ఈ ఎక్స్ అనే వేదిక ఉపయోగించుకుని నా భావ ప్రకటన స్వేచ్ఛను తెలియపరుస్తాను" అని ఎక్స్‌లో పేర్కొన్నారు. అయితే ఆయన పోస్ట్‌ను బట్టి చూస్తే ఆయనకు వ్యతిరేక పార్టీకి కామెంట్ల సెగ మొదలైనట్లే అని ర్థమవుతుంది.ఇటీవల లైలా వేడుకలో ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదస్పదమైన సంగతి తెలిసిందే! దాంతో లైలా చిత్రాన్ని బాయ్‌కాట్ చేయాలని సంబంధిత పార్టీ ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా సినిమాను, పృథ్వీని టార్గెట్ చేసి ట్రోల్ చేశారు.11 సార్లు నీళ్లు తాగండి.. హీట్ 151కి చేరవచ్చు..ఇలా ఎక్స్‌లో అడుగుపెట్టారో లేదో.. సెటైర్లు మొదలుపెట్టారు పృథ్వీ. "రోజుకు 11సార్లు నీళ్లు తాగండి. అసలే ఎండాకాలం, 151 డిగ్రీలకు హీట్ టచ్ అచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. నా తోటి సోదరుల కోసం ఈ చిట్కాలు" అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# గుడ్ న్యూస్ చెప్పిన సెలబ్రిటీ జంట..విడాకులు వాపస్..?



ఇటీవల కాలంలో విడాకులు తీసుకునే వారి సంఖ్య ఎక్కువుగానే ఉంది. అందులోనూ సెలబ్రిటీల గురించి అయితే ప్రత్యేకంగా చెప్పాల్సిన పనే లేకుండాపోయింది. ఏ రోజు ఏ సెలబ్రిటీ విడాకులు గురించి ప్రకటిస్తారో అనే విధాంగా పరిస్థితి మారిపోయింది. సినిమా షూటింగ్ సమయంలో ప్రేమించి పెళ్లి చేసుకోవడం..ఆ తర్వాత ఒకరినొకరు అర్థం చేసుకోలేక , కలిసి ఉండలేక విడాకుల బాట పడుతున్నారు. చాలామంది సెలబ్రిటీల జీవితాలు ఇలాగే ఉన్నాయి.భాషతో సంబంధం లేకుండా సెలబ్రిటీలు చాలామంది విడాకులు తీసుకుంటున్నారు. తెలుగులో నాగచైతన్య–సమంత, పవన్ కల్యాణ్ – రేణు దేశాయ్, డైరెక్టర్ క్రిష్, చిరంజీవి కూతురు శ్రీజ, నాగబాబు కూతురు నిహారిక ఇలా చాలామంది తెలుగు సెలబ్రిటీలు విడాకులు తీసుకున్నారు. తమిళంలో కమల్ హాసన్ , ధనుష్, వంటి వారితో పాటు, బాలీవుడ్‌లో హృతిక్ రోషన్, అమీర్ ఖాన్ వంటి సూపర్ స్టార్లు సైతం తమ వైవాహిక జీవితానికి గుడ్ బై చెప్పి ఒంటరి జీవితాన్ని గడుపుతున్నారు. 100కు పైగా ఎక్కువ లిప్ లాక్స్ పెట్టిన ఏకైక హీరో...స్టార్ హీరోయిన్స్‌ను పీల్చి పిప్పి చేశాడుగా..!ఈ లిస్ట్‌లో స్టార్ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ కూడా చేరారు. ఏఆర్ రెహమాన్ భార్య సైరా బాను తన భర్త నుంచి విడిపోతున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే.విడాకులపై సైరా బాను మాట్లాడుతూ..తమ మధ్య సయోధ్య చేయలేని దూరం పెరిగిపోయిందని, అందుకే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నానని సైరా బాను తన ప్రకటనలో చెప్పుకొచ్చారు. ఏఆర్ రెహమాన్‌కు ఆయన భార్య విడాకులు ఇవ్వడంపై సినీ వర్గాలు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాయి. అయితే తాజాగా జంట తిరిగి కలిసిపోవడానికి ప్రయత్నిస్తున్నట్టు తెలుస్తోంది. ఇటీవల సైరా బాను అనారోగ్యంతో బాధ పడితే, ఏఆర్ రెహమాన్ అండగా నిలిచారు. ఈ విషయాన్ని సైరా బాను తరుఫు లాయర్ బయటపెట్టారు. మాజీ భార్యతో విడిపోయినప్పటికీ ఆమె అనారోగ్యంతో బాధపడుతున్న సమయంలో ఏఆర్ రెహమాన్ సపోర్ట్‌గా ఉండటం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

# అమ్మ... అమ్మమ్మ... బామ్మ... నిర్మలమ్మ!



ప్రముఖ నటి నిర్మలమ్మ గతించి 16 ఏళ్ళయింది. ఇప్పటికీ నిర్మలమ్మ నటించిన అనేక చిత్రాలు బుల్లితెరపై కనువిందు చేస్తూనే ఉంటాయి. బాలకృష్ణ, చిరంజీవి, నాగార్జున, వెంకటేశ్, మోహన్ బాబు వంటి హీరోలకు అమ్మమ్మగా, బామ్మగా నటించిన నిర్మలమ్మ అంతకుముందు మహానటులు యన్టీఆర్, ఏయన్నార్ కు, తరువాతి తరం హీరోలు శోభన్ బాబు, కృష్ణకు కూడా తల్లిగా నటించి మెప్పించారు.చిత్రసీమలో అందరి చేత నిర్మలమ్మ అంటూ గౌరవం అందుకున్న ఆమె 1943లో 'గరుడగర్వభంగం'లో ఓ చెలికత్తె పాత్రలో తొలిసారి తెరపై తళుక్కుమన్నారు. తరువాత 1961లో 'కృష్ణప్రేమ'లో రుక్మిణి పాత్రతో మళ్ళీ తెరపై కనిపించారు. అప్పటి నుంచీ నాలుగు దశాబ్దాల పాటు నటిస్తూనే ఉన్నారు. ప్రముఖ రంగస్థల నటుడు జీవీ కృష్ణారావును పెళ్ళాడారామె. ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారి 'భార్యాభర్తలు'లో ఏయన్నార్ కు తల్లిదండ్రులుగా నిర్మలమ్మ, గుమ్మడి నటించారు. ఆ తరువాత దాదాపు 20 చిత్రాల్లో వారిద్దరూ భార్యాభర్తలుగా నటించడం విశేషం! 'మయూరి' చిత్రంతో ఉత్తమ సహాయనటిగా, 'సీతారామరాజు'లో బెస్ట్ కేరెక్టర్ ఆర్టిస్ట్ గా నంది అవార్డులు అందుకున్న నిర్మలమ్మ నాటకరంగంలోనూ పలు బహుమానాలు సొంతం చేసుకున్నారు. 2009 ఫిబ్రవరి 19న కన్నుమూసిన నిర్మలమ్మను తెలుగు ప్రేక్షకులు ఎన్నటికీ మరచిపోలేరు.

# కన్యత్వం ఒక రాత్రిలో ఖర్చు అవుతోంది..అందులో ఏం ఉండదు..స్టార్ హీరోయిన్ బోల్డ్ కామెంట్స్



సినీ ఇండస్ట్రీలో ఎఫైర్స్ అనేవి సర్వ సాధారణం. హీరో, హీరోయిన్ల మధ్య రొమాన్స్, ఎఫైర్లు చాలానే తెర మీదకు వచ్చాయి వస్తున్నాయి కూడా. సౌత్‌లో పోలిస్తే బాలీవుడ్ ఇలాంటివి కాస్తా ఎక్కువే అని చెప్పాలి. బాలీవుడ్‌లో హీరో, హీరోయిన్ల మధ్య రూమర్స్ చాలానే వినిపిస్తుంటాయి. ఇప్పుడున్న హీరో , హీరోయిన్లందరూ కూడా ఒకరితో రిలేషన్ మెయిన్‌టైన్ చేసి, మరొకరిని వివాహం చేసుకున్నా వారే.మెచురిటీ పేరుతో వారు శృంగారం గురించి కూడా బహిరంగంనే మాట్లాడుతుంటారు.సరిగ్గా ఇలాంటి ఘటనే బాలీవుడ్‌లో ఒకటి జరిగింది.ఓ హీరోయిన్ కన్యత్వం గురించి బోల్డ్ కామెంట్స్ చేసింది. కన్యత్వం అనేది ఒక రాత్రిలో ఖర్చు అయిపోతుందని షాకింగ్ కామెంట్స్ చేసింది. ఈ కామెంట్స్ చేసింది మరెవ్వరో కాదు.. ప్రియాంక చోప్రా. బాలీవుడ్ హీరోయిన్ ప్రియాంక చోప్రా క్రేజ్ గురించి ప్రత్యేకం చెప్పాల్సిన పనిలేదు.నువ్వు ఈ లక్షణం మార్చుకో: మహేష్‌బాబుకు రాజమౌళి సీరియస్ వార్నింగ్చిన్నప్పటి నుంచి నటనపై ఆసక్తి చూపించిన ప్రియాంక చోప్రా చదువు పూర్తి కాగానే మోడల్ రంగంవైపు అడుగులు వేసింది. 2000 సంవత్సరంలో మిస్ వరల్డ్ కిరీటాన్ని గెలుచుకోవడంతో ప్రియాంక చోప్రా ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందింది. మిస్ వరల్డ్‌గా గెలవడంతో ఆమెకు బాలీవుడ్‌లో అవకాశాలు వెల్లువలా వచ్చాయి.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656